ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

12-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 71, పేజీలు : 10+4 వెల : 6.50


వచ్చే ఎన్నికల్లో 300పైగా స్థానాలు బిజెపికే: అమిత్‌షా 5లో

రైతు కొడుకును పెళ్లాడితే వధువుకు రూ.2లక్షలు

## బిడ్డింగ్‌పై బిఆర్‌ఎస్‌కు అవగాహన ఉందా?



### విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు మా ప్రభుత్వం వ్యతిరేకం

### విశాఖ ఉక్కు ఎప్పటికీ ఆంధ్రుల హక్కు: మంత్రి అమర్నాథ్

**విజయవాడ,ఏప్రిల్11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. ఈ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు.ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు.మంగళవారం విశాఖస్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీనేతలు ఏమి మాట్లాడుతున్నారో,వారికైనా అవగాహన ఉందా?అన్నారు.ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో,వ్యతిరేకమోస్పష్టం చేయాలన్నారు.ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలా పాల్గొంటారన్నారు. విశాఖస్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతిక్రమించి ≫2

# సంపూర్ణ సాక్షరతే లక్ష్యం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాష్ట్రంలో అందరికి విద్య,సంక్షేమం,సమాన హక్కులు,మహిళా సాధికారత కల్పించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అసమానతలు లేని వ్యవస్థకోసం,స్త్రీలతో సహ సమస్త జనం అక్షరాశ్యులు కావాలని పరితపించిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమన్నారు. మంగళవారం తన కార్యాలయ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి జగన్ నివాళు లర్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం,అందరికి చదువులు, మహిళా సాధికారత వంటి అనేక అంశాలపై ఆయన ఉద్యమించిన తీరు మొత్తం వ్యవస్థలో మార్పుకు నాంది పలికిందన్నారు.ఆ మహా నీయుని ఆశయాలే స్ఫూర్తిగా ప్రభుత్వం అడుగులు ముందుకు వెళ్తుం దన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి,స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయులు మహాత్మాజ్యోతి రావు పూలేని సీఎం జగన్ అన్నారు. పేద విద్యార్థులు ముఖ్యంగా బాలిక చదువును ప్రోత్సహించేందుకు ప్రాథమిక విద్యనుంచి ఇంటర్ విద్యవరకు తల్లులకు అమ్మఒడి కింద రూ.15వేలు ఇస్తున్నామన్నారు,ఈ విధంగా చేయడం వలన అమ్మలు బిడ్డలను చదువుకు ప్రోత్సహిస్తారన్నారు.బాలికలు,యువతలు రక్షణ కోసం దిశ చట్టం,యాప్ అందుబాటులోకితెచ్చామన్నారు.బీసీ వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మహిళలు ఆర్థికం నిలద్రొక్కునేందుకు వైఎస్సార్ చేయుత,వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇబీసీ ≫2

### మహిళలందరికి చదువు, సాధికారత అదే పూలేకి సమర్పించే నిజమైన నివాళి: సిఎం జగన్



మంగళవారం జ్యోతిరావు పూలే చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న జగన్

# పర్యాటకానికి కొత్త ఊపు

### టెంపుల్ టూరిజంలో ఎపికి దేశంలోనే మూడవస్థానం: మంత్రి రోజా

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా గుర్తు చేసేలా పర్యాటకశాఖాపరంగా విశేష కృషి చేస్తున్నట్లు ఏపీ క్రీడా సాంస్కృతిక,పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. కళాకారులకు ప్రోత్సహంగా అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు.పర్యాటకశాఖా పరంగా భారీ నిధులతో పలు టూరిజం స్పాట్లను అభివృద్ది చేసామన్నారు.పర్యాటకరంగ పరంగా రాష్ట్రానికి ఆదాయం పెరిగిందన్నారు.టెంపుల్ టూరిజంలో ఏపీ దేశంలోనే మూడవ స్దానంలో ఉందన్నారు.జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో మంచి పర్యాటక ప్రాంతాలున్న రాష్ట్రంగా ఏపీని అభివృద్ది చేస్తున్నామన్నారు.మంత్రిగా ఎంతో నమ్మకంతో సీఎం జగన్ అప్పగించిన బాధ్యతలను కచ్చితంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయన అందిస్తున్న సహకారంతో మంత్రిగా తాను ఏడాది కాలం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.సీఎం జగన్ రాష్ట్రంలోనేకాక, జాతీయస్దాయిలో యూత్ ఐకాన్‌గా ఉన్నారన్నారు.విజయవాడలో బెర్మపార్క్‌లో



పర్యాటక అధికారులతో మంత్రి రోజా తమ శాఖల పరంగా అధికారులతో ఉన్నత స్దాయి సమావేశాన్ని నిర్వహించారు.ఏడాది కాలంలో పర్యాటకశాఖలో జరిగిన అభివృద్దిపై అధికారులతో ఈ సమీక్షలో ఆమె చర్చించారు.మంత్రిగా ఆమె ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు ఆమెను అభినందించారు.ఆమె కేక్‌ను కోయించారు. మంత్రిగా ఈ ఏడాదికాలంలో మిగిలిన మంత్రులతోపోల్చుకుంటే తనకు ప్రశంసలు దక్కాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రక్రీడాకారు ≫2



### విశాఖ ఉక్కుపై సిఎం నోరు విప్పాలి పిసిసి చీఫ్ గిడుగు

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** విశాఖ స్టీల్ ప్రయివేటీకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నోరు విప్పి ప్రజలకు సమాధానం చెప్పాలని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ≫2

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

### గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ వ్యవస్థలు పటిష్టం: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్11ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్దలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతోపాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుబాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజాఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల వద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ≫2





MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

•Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ Variants. •Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass Shade on the mirror is due to lightning effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 30th April 2023.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రీయ సైనిక్‌బోర్డు సమావేశంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# పర్యాటకానికి కొత్త ఊపు

≫ లకు ఎన్నో రకాలుగా ప్రోత్సహం ఇస్తున్నామన్నారు. ఒక కళాకారిణిగా తోటి కళాకారులకు తనవంతు సాయంగా జగనన్న సంబరాలు నిర్వహించామన్నారు. పర్యాటక విభాగంలో విశాఖ జీవీసీలో కుదుర్చుకున్న ఎంవోయులు, గ్రౌండ్ లెవల్‌లో కార్యచరణ దిశగా ఉన్నాయన్నారు. ఒబెరాయ్ హోటల్స్‌కు త్వరలో శంకు స్థాపన చేయనున్నట్లు మంత్రి రోజా తెలిపారు. తిరుపతి టెంపుల్ టూరిజంతో పాటు విశాఖలో నేచరల్ టూరి జం అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. త్వరలో 50 ప్రాంతాల్లో నూతనంగా బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టెంపుల్ టూరిజంలో ఏపీ దేశంలోనే మూడవ స్ధానంలో ఉందన్నారు. టూరిజం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. చంద్రబాబు వల్ల ఎంతో మంది కళాకారులు ఇబ్బంది పడ్డారని ధ్వజమెత్తారు. ఏపీ నుంచి అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ కావాలనే ప్రపోజల్ రాలేదని పీటీ ఉషా ఎలా అన్నారో తెలియదన్నారు. పటీ ఉషా తొలిసారి ఏపీకి వచ్చారు. ఆమె ఈ విధంగా వ్యాఖ్యానించడం బాధగా ఉందన్నారు. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ గురించి తనకు చెబితే తాను డిస్కెస్ చేసేదాన్ని అన్నారు. ఈ ఏడాది కాలంలో ఎన్నో ఫంక్షన్లు, ఈవెంట్స్ జరిగాయన్నారు. ఎన్నో ప్రసిద్ధ దేవాలయాల్లో ప్రసాదం స్కీమును స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆవిష్కరించామన్నారు. క్రీడా, కళారంగాల్లో ఉన్న వాళ్ళని గుర్తించామన్నారు. రాష్ట్రంలోని శిల్పారామాలకు 13లక్షల మంది పర్యాటకులు వచ్చారన్నారు. డ్రగ్స్, ఈవ్ టీజింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలేజీల్లో సదస్సులు పెట్టామన్నారు. గండికోట, పిచ్చుల్లంక, తిరుపతి, విశాఖ వంటి ప్రదేశాల్లో నిర్మాణం జరుగబోతున్నాయన్నారు. కూచిపూడి ఖ్యాతిని మరింత వ్యాప్తి చేసామన్నారు. క్రీడారంగంలో టెన్నిస్ కోసం అకాడమీల ఏర్పాటుకు స్థలాలు ఇచ్చామన్నారు. చంద్రబాబు ఓటుకు రూ.కోట్లు కేసులో ఇరుక్కొని ఉన్న పళంగా ఏపీకి రావడంవల్ల అనేక సదుపాయాలు కోల్పోయామని విమర్శించారు. ఏపీని అన్ని విధాలుగా చంద్రబాబు తన హయంలో నిర్వీర్యం చేసాడన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్తే మా కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేని స్ధితిలో చంద్రబాబు ఉన్నాడన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు జనం లేక ఏమీ మాట్లాడుతున్నాడో కూడా తెలియక మాట్లాడుతున్నాడన్నారు. వైనాట్ 175 మాటకు కట్టుబడే తాము ఎన్నికలకు వెళ్తామన్నారు. ప్రజలు తమని నమ్ముతున్నారని, తాము వారిపై విశ్వాసంతో ఉన్నామన్నారు.

# సంపూర్ణ సాక్షరతే లక్ష్యం

≫ నేస్తం కార్యక్రమంలో అగ్రవర్ణపేదవర్గాలకు చెందిన పేద మహిళలకు ఏడాదికి రూ.15వేలు అందజేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈబీసీల సంక్షేమం కోసం ప్రభుత్వ పూలే స్పూర్తితో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పరిపాలన అనేది ప్రజలకు అందుబాటులో ఉన్ననాడే సంక్షేమం, అభివృద్ధి వారికి నేరుగా అందుతుందని భావించామన్నారు. క్షేత్ర స్థాయి నుంచి పాలనా వ్యవస్థ పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగానే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు తీసుకు వచ్చామన్నారు. దేవుని దయవలన, ప్రజల సహకారంతో రాష్ట్రంలో గ్రామ సచివాలయం, గ్రామ వాలంటీరు వ్యవస్థ చక్కగా, సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. అర్హత ఉండి కుడా లబ్దిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం లభించకపోతే బాధ కలుగుతుందన్నారు. అందుకే ప్రతి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి నుంచి నేరుగా ఇళ్ళకే వెళ్ళి సేవలు అందిస్తున్నామన్నారు.. ఈ ఏడాది పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలుఎన్నికల ముందు 14నెలల పాటు పాదయాత్ర చేశానన్నారు. ఆ పాదయాత్రలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలతో మమేకమయ్యానన్నారు. వైద్య, విద్యా వ్యవస్థలను పటిష్టంచేసేందుకు ఎంత ఖర్చుకైనా ప్రభుత్వం వెనుకంజవేయదన్నారు. అనేక సంక్లిష్ట వ్యాధులకు తగిన వైద్య అందక పేద ప్రజలు మృత్యువాతపడిన ఘటనలెన్నింటినో తాను, విన్నానని, కొన్నింటిని ప్రత్యక్షంగా చూసానన్నారు. వారికి అవసరమైన వైద్యసహాయం అందించే విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగావ్యవహరించిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. వైద్యం కోసం తగిన ఆర్ధిక స్తోమతలేని పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు వర్తించే విధంగా ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు చేసా మన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 11వైద్యకళా శాలు, అనుసంధాన బోధనాస్పత్రులతో సహా 27 మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. తొమ్మిది రకాల సంక్లిష్ట వ్యాధులతో ఇబ్బందులు పడేవారికి వైద్యచికిత్స అనంతరం కుడా పూర్తిస్వస్థత లభించేంతవరకు నెలవారి పెన్షను అందిస్తున్నామన్నారు, బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ ప్రయోజనం కల్పించే దిశలో అనేక కార్యక్రమాలు అమలు చేసామన్నారు. నామి నేటెడ్ పోస్టుల్లో పనుల్లో బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మైనా ర్టీలకు 50శాతం ప్రయోజనం కల్పించా మన్నారు. ఇటీవల నిర్వహించిన స్ధానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతానికిపైగా ప్రజాప్రాతి నిధ్య పదవులను కల్పిం చామన్నారు. మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు), గుడివాడ అమ ర్నాథ్, జోగిరమేష్, విడదల రజనీ, ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





మంగళవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షా అరుణాచల్‌ప్రదేశ్‌లోని వాలాంగ్‌వార్ మెమోరియల్‌ను సందర్శించిన చిత్రం

## మహాత్మా జ్యోతిరావు పూలేకి నివాళులర్పించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. రాజ్‌భవన్‌లో జరిగిన జ్యోతిరావు పూలే వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గవర్నర్ జస్టిస్ నజీర్ నివాళులర్పించారు. స్త్రీ విద్య, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి జ్యోతిరావు పూలే చేపట్టిన కార్యచరణ ప్రశంసనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో ఆధునీక భారత సమాజంలో అనేక అభ్యుదయ కార్యక్రమాలు చోటు చేసుకున్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. ఆమె చదువు ఇంటికి వెలుగవుతుందన్నారు. చదువు సృజనాత్మకత పెరుగుతుందన్నారు. బాలికలను బడికి పంపించే విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలన్నారు. చదువుకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతను గుర్తించాలన్నారు.

## బిడ్డింగ్‌పై బిఆర్ఎస్‌కు అవగాహన ఉందా?

≫ విశాఖ ఉక్కు పరిశ్రమనిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఈవోఐల్లో ఏలా పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ చీప్ ట్రిక్స్ కట్టి పెట్టాలన్నారు. ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్ధితిలో లేమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్ఎస్‌కు అసలు అవగాహన ఉందా? అన్నారు. 07ప. ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్ధిక మంత్రిత్వ శాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుహక్కుల ఇదే తమ ప్రభుత్వయ నినాదమన్నారు. సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు, విశాఖకు మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు. ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు.

## స్టీల్‌ప్లాంట్ తెలుగుప్రజల సెంటిమెంట్: సజ్జల

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలను చేసారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటుగా, ప్రధాని మోడీతో కుడా చాలాసార్లు మాట్లాడారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలనే ఇవాళ కేటీఆర్‌కుడా చెప్పారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తెలంగాణ పాల్గొనబోతుందా? అని ఆయన ప్రశ్నించారు.



తాము స్టీల్ ప్లాంట్ వయబులిటి గురించే ఆలోచిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ టెండర్‌లో చాలా పరిమితులన్నాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు. సంక్షేమ పథకాలను విపక్షాల ఓర్చుకోలేకపోతు న్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేసారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఈవోఐ ను ఆహ్వానించారు. దాని బిడ్డింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. తద్వారా విశాఖ ప్రైవేటీకరణను నియంత్రిస్తామని తెలంగాణ మంత్రి కెటిఆర్ ప్రకటిం చారు. ఇంతవరకు బాగున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న నిబంధనలను అనుసరించి బిడ్డింగ్‌లో పాల్గొనకూడదు. అందుకని సింగరేణి సంస్థలో అత్యధిక వాటాలున్న తెలంగాణ ఆ సంస్థ ద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధపడుతుంది. బిడ్డింగ్ ఈనెల 15లోపల పూర్తిచేయాల్సివుంది. ఈ క్రమంలో వామపక్షాలు, టీడీపీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. వీటన్నిం టిని సజ్జల తన మీడియా సమావేశంలో బలీయంగా తిప్పికొట్టారు.

# విశాఖ ఉక్కుపై సిఎం నోరు విప్పాలి

≫ సవాల్ విసిరారు. మంగళవారం విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షల మందికి జీవనోపాది కల్పి స్తుందని, సుమారు 35వేల ఎకరాల్లో విస్తరించివున్న విశాఖ ఉక్కును రక్షించుకునే బాధ్యత మనందరి మీద ఉందని నొక్కి చెప్పారు. ప్రథమంగా ప్రధాని ఇందిరా గాంధి కల విశాఖ స్టీల్ ప్లాంట్ అని, ఇది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, డా.మన్మోహన్‌సింగ్‌ల హయాంలో విస్తరించి దాదాపు రెండు లక్షల కోట్ల ఉత్పత్తి సామర్ధ్యాన్ని కలిగి ఉందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దాని వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తుందని, త్వరలో రాహుల్ గాంధీ విశాఖలో పర్యటిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఆయన భరోసా ఇస్తారని తెలిపారు. కొన్ని వేల కుటుంఆలు రోడ్డున పడ్డా యని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి విశాఖ ఉక్కుపై తీసుకున్న నిర్ణ యాన్ని వెనక్కి తీసుకోవాలని రుద్రరాజు సలహా ఇచ్చారు.

ఈ విలేఖరుల సమావేశంలో అధ్యక్షులు రుద్రరాజుతో పాటు కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లామ్ తాంతియా కుమారి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజీ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ జెర్రిపోతుల ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 786132
2nd Prize Rs.7000/- 97335
3rd Prize Rs.3500/-
02248 08106 10343 16354 45719
63754 68253 72473 74323 77318
4th Prize Rs.200/-
0362 0605 0733 1558 4600 5629 6144
6714 6695 9844
5th Prize Rs.100/-
1147 1418 2378 2431 2828 3258 3993
6530 6566 8844
6th Prize Rs.50/-
0077 1335 2965 4769 6711 8041 9465
0223 1386 3044 4863 6827 8083 9493
0318 1432 3173 5168 6831 8191 9594
0351 1705 3210 5448 6864 8219 9683
0375 1755 3665 5469 6921 8221 9711
0415 1828 3766 5608 6991 8563 9730
0588 1837 3887 6009 7032 8615 9747
0745 2144 4278 6153 7105 8692 9825
0772 2262 4313 6221 7145 9068 9832
0811 2291 4389 6375 7523 9131 9877
0961 2308 4399 6429 7559 9234
0982 2449 4471 6489 7636 9257
1088 2590 4537 6573 7726 9291
1149 2705 4546 6594 7752 9394
1275 2884 4615 6694 7822 9419

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 227584
2nd Prize Rs.7000/- 04241
3rd Prize Rs.3500/-
09551 11567 14612 19495 40834
44909 54325 67913 72464 75435
4th Prize Rs.200/-
0242 1152 3405 4154 4938 5704 5973
8515 9646 9874
5th Prize Rs.100/-
0396 1851 1942 2563 3693 5243 5978
6391 9329 9442
6th Prize Rs.50/-
0007 1523 3357 5165 6234 7494 9117
0096 1530 3414 5307 6236 7515 9149
0156 1584 3745 5382 6284 7995 9289
0231 1620 3960 5448 6508 8032 9392
0258 2058 3970 5558 6579 8107 9457
0450 2092 3990 5728 6741 8304 9669
0452 2202 4035 5756 6785 8327 9703
0682 2417 4063 5835 6864 8554 9717
0811 2507 4102 5838 6866 8707 9753
0891 2811 4149 5844 6897 8734 9788
0907 2870 4442 5853 6921 8741
0971 2917 4493 5874 6946 9078
1179 2996 4539 6069 6990 9097
1259 3209 4695 6076 7158 9104
1283 3355 4733 6131 7223 9112

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 916647
2nd Prize Rs.7000/- 82886
3rd Prize Rs.3500/-
19801 35238 36096 38417 43530
49670 53069 97916 98113 99835
4th Prize Rs.200/-
0984 1387 2665 3039 5802 5890 6703
6841 8400 9183
5th Prize Rs.100/-
0199 0405 1313 2941 4661 4922 5475
6123 7245 9638
6th Prize Rs.50/-
0017 1276 3009 4206 5940 7194 9260
0063 1300 3028 4342 6010 7447 9406
0119 1500 3094 4447 6154 7690 9463
0160 1509 3098 4680 6350 8058 9592
0208 1531 3216 4743 6352 8093 9598
0241 1656 3431 4759 6457 8200 9658
0292 1659 3461 5222 6503 8204 9714
0320 1797 3510 5241 6545 8252 9826
0402 1986 3578 5272 6631 8497 9892
0645 2068 3622 5334 6837 8934 9971
0717 2253 3659 5404 6851 9002
0992 2347 3762 5778 6957 9119
1020 2649 4033 5798 7072 9121
1055 2658 4166 5840 7146 9158
1060 2829 4204 5918 7186 9163

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 273169
2nd Prize Rs.7000/- 08242
3rd Prize Rs.3500/-
01327 24096 44350 62367 63590
67317 71729 72858 87821 98780
4th Prize Rs.200/-
2743 2771 2930 3440 5561 7116 7262
8943 9570 9897
5th Prize Rs.100/-
1279 1665 2786 3905 6457 7037 8140
8388 8576 9938
6th Prize Rs.50/-
0081 1739 3002 4095 6346 7652 9260
0230 1823 3037 4208 6520 7673 9362
0749 1888 3096 4280 6544 7675 9563
0795 2026 3312 4398 6598 7758 9564
0888 2399 3528 4418 6968 7850 9614
0891 2421 3645 4459 7014 7875 9639
0936 2430 3719 4673 7047 8325 9657
1069 2440 3762 4811 7293 8391 9670
1257 2457 3780 4848 7334 8691 9822
1357 2480 3810 5170 7366 8861 9999
1399 2601 3821 5255 7368 8875
1475 2610 3839 5466 7440 8890
1501 2736 3840 5514 7578 8911
1588 2748 3862 5672 7628 8961
1596 2862 4004 6325 7644 9161

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 489838
2nd Prize Rs.7000/- 29766
3rd Prize Rs.3500/-
12850 27670 50297 67971 81507
81970 89223 90304 90694 95889
4th Prize Rs.200/-
0090 0361 1547 1729 2734 3807 4273
4934 7503 8313
5th Prize Rs.100/-
1166 2079 4752 5368 6064 6122 6732
6741 7927 9509
6th Prize Rs.50/-
0164 1284 3365 4807 5917 7102 9289
0175 1571 3425 4833 6004 7108 9389
0200 1736 3469 4925 6081 7179 9423
0309 1814 3540 4948 6176 7196 9518
0425 1919 3729 4996 6296 7298 9525
0549 1991 3862 5013 6394 7484 9615
0692 2049 3898 5084 6486 7815 9909
0748 2269 4180 5248 6507 8214 9936
0767 2503 4292 5421 6534 8302 9977
0780 2745 4303 5502 6608 8422 9997
0802 2777 4307 5568 6613 8548
0933 3226 4329 5583 6743 8664
1031 3285 4385 5634 6794 8812
1064 3292 4510 5751 6973 9063
1188 3305 4721 5752 6974 9103

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 558723
2nd Prize Rs.7000/- 83070
3rd Prize Rs.3500/-
19116 28115 34839 35594 36626
83069 85500 87249 87519 89106
4th Prize Rs.200/-
0765 1288 2262 2886 5128 6406 6891
6917 8469 9128
5th Prize Rs.100/-
2040 2192 2936 3472 3998 4210 5107
5219 8857 9421
6th Prize Rs.50/-
0151 1466 2842 4012 5283 7444 9019
0153 1494 2854 4046 5498 7533 9086
0605 1569 2903 4262 5797 7646 9129
0743 1628 2985 4263 6057 7833 9168
0770 1752 2987 4271 6097 8029 9369
0780 1844 3057 4282 6323 8228 9442
0990 1861 3153 4586 6383 8254 9647
1018 1896 3204 4587 6418 8269 9661
1198 1903 3312 4735 6448 8411 9868
1262 1912 3344 4763 6566 8435 9929
1316 2287 3536 4827 6606 8685
1357 2394 3662 4935 6661 8791
1410 2428 3920 4980 6851 8849
1439 2439 3931 5083 7018 8921
1450 2566 3932 5266 7149 8930

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 326346
2nd Prize Rs.7000/- 73473
3rd Prize Rs.3500/-
03072 24799 39273 42739 55811
59685 61030 69534 94207 96533
4th Prize Rs.200/-
1629 2650 2806 3389 6320 7060 7836
8376 8670 8703
5th Prize Rs.100/-
0055 0602 2055 2994 3887 4249 4720
5196 9079 9641
6th Prize Rs.50/-
0015 1378 2619 3811 5992 7759 9216
0039 1620 2621 3980 6073 7787 9241
0195 1653 2748 4061 6130 7802 9435
0383 1739 2832 4070 6142 7953 9628
0488 1839 2974 4341 6257 8057 9689
0492 1859 3176 4383 6389 8075 9696
0541 1888 3192 4727 6586 8322 9764
0611 1990 3276 4902 6730 8356 9830
0748 2002 3299 5053 6828 8620 9858
0782 2219 3368 5164 6829 8676 9960
0844 2337 3402 5226 6885 8679
1058 2470 3433 5428 7013 8741
1150 2500 3508 5501 7103 8962
1252 2600 3593 5895 7377 9040
1359 2614 3665 5901 7419 9142

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 781599
2nd Prize Rs.7000/- 50861
3rd Prize Rs.3500/-
11743 21656 30323 32104 73399
76163 77196 82894 95149 98034
4th Prize Rs.200/-
0849 4093 4840 5558 5865 5950 6456
8348 8451 9786
5th Prize Rs.100/-
1146 1317 2739 4090 5290 5455 8422
8651 9470 9780
6th Prize Rs.50/-
0014 1766 3451 5089 6325 7303 8959
0107 1796 3692 5175 6333 7447 9084
0115 1832 3994 5255 6387 7819 9228
0220 1861 4013 5426 6443 7951 9232
0512 1872 4040 5493 6577 7973 9321
0558 2148 4353 5565 6662 8032 9599
0600 2171 4365 5592 6687 8220 9771
0687 2958 4397 5604 6818 8226 9819
1103 3052 4421 5622 6861 8299 9950
1257 3058 4630 5859 6921 8418 9975
1380 3143 4666 6128 6989 8557
1447 3272 4686 6140 6991 8561
1463 3359 4812 6209 7049 8822
1630 3364 4827 6272 7200 8843
1640 3393 4898 6289 7279 8885

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 452162
2nd Prize Rs.7000/- 43462
3rd Prize Rs.3500/-
08916 21639 23157 43560 46567
58075 59939 62493 73773 75251
4th Prize Rs.200/-
0009 0119 1920 2935 5226 5496 6684
7868 8116 9979
5th Prize Rs.100/-
1792 1884 2533 2581 3286 4542 4589
8377 8654 9272
6th Prize Rs.50/-
0090 1474 3022 4540 6206 7428 9282
0356 1536 3059 4581 6231 7656 9396
0381 1617 3218 4669 6275 7806 9456
0520 1694 3287 4740 6311 7847 9577
0621 1906 3421 5011 6316 7877 9765
0666 2034 3464 5043 6328 8110 9766
0720 2169 3625 5183 6500 8162 9819
0788 2327 3754 5276 6542 8506 9978
0812 2336 3794 5398 6586 8632 9981
0894 2711 3888 5516 6661 8637 9984
0949 2735 4176 5824 6835 8671
1093 2792 4238 5899 6965 8796
1168 2821 4435 5949 7066 8815
1287 2951 4511 6007 7246 8828
1357 2993 4517 6031 7295 9230

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 642908
2nd Prize Rs.7000/- 34742
3rd Prize Rs.3500/-
12735 20136 28404 45136 53161
56641 58974 86583 88934 95500
4th Prize Rs.200/-
0596 1349 1537 1874 3530 3869 4558
4694 6988 9835
5th Prize Rs.100/-
1919 2240 2669 3189 3482 5739 6687
6772 7327 9853
6th Prize Rs.50/-
0040 1271 2797 4720 6216 7749 9086
0125 1492 2820 4847 6582 7766 9194
0210 1535 2848 4961 6585 7841 9400
0232 1881 3360 5061 6782 7845 9457
0299 1900 3407 5288 6813 8061 9526
0391 2044 3435 5330 6865 8088 9599
0481 2145 3930 5353 6903 8103 9653
0520 2147 4065 5354 7090 8111 9715
0590 2283 4071 5423 7094 8201 9722
0634 2316 4204 5428 7135 8235 9971
0690 2433 4276 5475 7371 8315
0805 2596 4354 5572 7407 8618
0969 2656 4460 5784 7493 8625
0978 2668 4499 5884 7510 8661
1210 2792 4500 5945 7631 8971

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 351237
2nd Prize Rs.7000/- 84524
3rd Prize Rs.3500/-
16126 16649 27241 27785 38407
49441 51731 62505 73846 95428
4th Prize Rs.200/-
0959 1316 1362 1756 2357 4741 6911
7438 8598 8852
5th Prize Rs.100/-
3607 3891 4652 6813 6952 7459 8067
8168 8476 9845
6th Prize Rs.50/-
0107 1660 3161 4170 5411 7360 9143
0240 1732 3297 4227 5503 7474 9147
0270 2072 3351 4237 5677 7510 9160
0325 2137 3356 4376 5703 7714 9344
0366 2199 3402 4486 6065 7960 9402
0391 2255 3430 4492 6386 7974 9447
0703 2327 3480 4637 6415 8220 9545
0751 2503 3565 4715 6551 8288 9761
0999 2509 3596 4747 6581 8332 9843
1144 2589 3726 4752 6750 8604 9996
1158 2625 3930 4866 6808 8627
1221 2737 4016 5018 6998 8636
1250 2852 4089 5055 7003 8809
1397 2918 4109 5146 7037 8871
1603 3153 4152 5214 7078 8907

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 237994
2nd Prize Rs.7000/- 61499
3rd Prize Rs.3500/-
15217 26303 37512 48457 48574
59648 61912 72986 83435 94111
4th Prize Rs.200/-
0469 1165 1703 2169 2390 4581 4994
7323 9611 9932
5th Prize Rs.100/-
1768 2146 3181 3911 5093 5500 6023
6270 8089 9786
6th Prize Rs.50/-
0032 2009 3794 5355 6560 7794 9349
0295 2243 3899 5463 6678 8042 9551
0375 2261 3987 5567 6795 8064 9565
0470 2591 4143 5576 6906 8109 9582
0481 2663 4297 5683 6920 8150 9584
0567 2699 4310 5799 6955 8364 9680
0644 2885 4402 5844 7148 8586 9716
0784 2898 4553 5923 7179 8597 9937
0806 3008 4559 5924 7396 8601 9997
0946 3327 4772 6123 7438 8721 9998
0958 3356 4783 6227 7471 8797
1129 3505 4975 6415 7484 8931
1368 3514 5078 6494 7566 8956
1407 3612 5101 6495 7583 8995
1963 3627 5326 6525 7715 9026

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

≫ ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు, ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. పరిపాలన వ్యవస్ధలో రా ష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను ప్రణాళికబద్ధంగా అమలు చేయడంలో అంకితభావంతో వాలంటీరుల నుంచి సచివాలయ సిబ్బంది. జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. గ్రామీణ వ్యవస్ధలో ఆర్ధికంగాను, సాంకేతికతలో మంచి మార్పులుండాలని సీఎం జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలలో 90శాతానికి పైగా గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. గ్రామీణ వ్యవస్ధలో మౌలిక దిశలో మార్పులు అమలుకు స ంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్షా ్యలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు . ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు.

మండల స్థాయిలో ఉన్న ఉదో ్యగి దీన్ని పర్యవేక్షించాల్సివుం టుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సివుం దన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో చేస్తున్న ఇ- క్రాపింగ్ వంటి డేటాను కుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచి ్చతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పనితీరు సమర్ధవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్. యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సివుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సివుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామసచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తు న్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు.

# వివేకా హత్యకేసు

## అవినాష్, భాస్కర్, పిటిషన్లపై విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తెలంగాణ హైకోర్టులో కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, వివే కానంద రెడ్డి వద్ద గతంలో పిఎగా పనిచేసిన కృష్ణా రెడ్డిలు వేరు వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణ అ ప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలం మేరకు సాగుతోందని, ఇది ఎంతమాత్రం సరికాదని వారు తమ పిటిషన్లో కోరడం తెలిసిందే. ఇదే సమయంలో దస్తగిరి బెయి ల్‌ను రద్దు చేయాలని, అతను బయట వుండడం వల్ల అనేక సమస్యలు తలెత్తే వీలుందని భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఇక వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సా క్షిగా వున్న రంగన్న వాంగ్మూలాన్ని సిబిఐ పరిగణలోకి తీసుకోలేదని, ఇది కూడా సరికాదని వారు తమ పిటిషన్లలో కోరగా దీనిపైనా విచారణ జరిగింది.

మరోవైపు ఈ కేసులో సునీల్ యాదవ్ తల్లిని వివేకానంద రెడ్డి లైంగికంగా వేధించారని, అందుకే సునీల్ యాదవ్ వివేకాను హత్య చేశాడని భాస్కర్ రెడ్డి తన పిటిషన్‌లో తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**12-4-2023 బుధవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
సప్తమి రా.02-36; మూల ఉ.11-08
వర్జ్యం ఉ.09-36 ల 11-08
తిరిగి వర్జ్యం రా.08-09 ల 09-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** చర్చలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మిథునం:** ఉద్యోగంలో ప్రతికూలతలు ఉంటాయి. సహనంతో ఉండండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభం.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆత్మీయులను కలుసుకుంటారు.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. రుణాలు లభిస్తాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** సంతోషంగా గడుస్తుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మీనం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు తదితరులు

## విమానాశ్రయానికి మళ్లీ శంకుస్థాపనా?

### మళ్లీమళ్లీ శంకుస్థాపనలే వైఎస్సార్సీపీ విధానమా?

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు విమర్శ

**నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి సీఎం జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా మే3న శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రకటించడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్ల కిందటే విమానాశ్రయానికి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 2019 ఫిబ్రవరి 14న శంకుస్థాపన జరిగిందని ఆయన గుర్తు చేశారు. శంకుస్థాపన జరిగిన తర్వాత అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల కాలం పూర్తయినా అంగుళం అభివృద్ధి పనులు జరగలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోనికి వచ్చిన తర్వాత రంగులు వేయడం, శంకుస్థాపనలు జరిగిన చోట మళ్లీ శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికీ 420 ఎకరాలకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం జరగులేదని ఆయన వివరించారు. కేవలం 60 ఎకరాలకు సంబంధించిన వైసిపి బినామీ రైతులకు చెల్లింపులు క్లియర్‌చేశారని అన్నారు. సుమారు 150 ఎకరాలకు సంబంధించి కోర్టులో కేసులు వేయడం జరిగిందని ఆయన వివరించారు. గత నాలుగేళ్లలో కనీస అభివృద్ధి పనులు జరగలేదని ఆయన విమర్శించారు. మళ్లీ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయడం హాస్యాస్పదంగా ఉందని బంగార్రాజు విమర్శించారు. మళ్లీ శంకుస్థాపన చేస్తే అయిన పెళ్లికి భాజాలు వాయించినట్లే ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. మా నమ్మకం జగనన్నే అనే నినాదంతో గ్రామాల్లో ఇళ్ల స్టిక్కర్లు అతికిస్తున్నారని, విమానాశ్రయ నిరాశ్రయులకు జగనన్న నమ్మకం ఏది ? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష ం మూలంగా అన్నమో రామచంద్రా అంటూ భోగాపురం లింగాలవలస మెట్టపైన బిక్కు బిక్కు మంటూ బ్రతుకీడుస్తున్నారని ఆయన వివరించారు. మళ్లీ శంకుస్థాపన చేయడం అభివృద్ధి కిందకు రాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి, పూసపాటిరేగ, డెంకాడ మండల కమిటిల అధ్యక్షులు మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్, పసుపులేటి గోపి, వెంపడాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర ప్రధానార్చకులుగా కరుణాకర్ గురుకుల్



### దశల వారీగా ఎదిగిన గురుకుల్

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రధానార్చకులుగా కరుణాకర్ గురుకుల్ పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు ఉత్తర్వులు జారి చేసారు. ప్రస్తుతం ప్రధానా ర్చకులుగా సంబంధంగురుకుల్ ఉన్నారు. ఉప ప్రదానార్చకులుగా ఉన్న కరుణాకర్ గురుకుల్‌కు పదోన్నతి లభించటంతో ఆలయానికి ఇద్దరు ప్రధా నార్చకులు ఉన్నారు. పదోన్నతి పొందిన కరుణాకర్ గురుకుల్‌ను పలువురు అభినందించారు. దశల వారిగా ఎదుగుతూ వచ్చిన కరుణాకర్ గురుకుల్‌కు మరో ఏడాది మాత్రమే ఉద్యోగవకాశం ఉన్నట్లుతెలిసింది.

**స్థానం కుటుంబం ఆశీర్వాదంతో దశల వారీగా :** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పూజా విధానంలో విశిష్టత ఉంది. ఈ ఆలయాన్ని స్థానం కుటుంబం వంశపారంపర్యంగా పర్యవేక్షించారు. తమిళనాడులో శైవాగమం' చదువుతున్న రోజుల్లో కరుణాకర్ గురుకుల్ శ్రీకాళహస్తి వచ్చారు. 1961 అక్టోబర్ 1వ తేదిన జన్మించిన కరుణాకర్ గురుకుల్ స్వంత గ్రామం తమిళనాడు తిరువళ్ళూరు జిల్లాలోని కువ్వం గ్రామం. 1978లో శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని వంశపారంపర్యంగా పరిపాలిస్తున్న స్థానం పరశురాం గురుకుల్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరగురుకుల్ హయాంలో వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారి సేవలో గడుపుతున్న కరుణాకర్‌కు ముఖ్యఅర్చకగా ప్రవేశం కల్పించారు. ఆయన ఇక్కడే ఉంటూ స్థానం వారి కుటుంబసేవలు చేసుకుంటూ ఆలయంలో విధులు నిర్వహించే వారు. 1983లో ఆయనకు ఆలయంలో అభిషేక గురుకుల్‌గా ఉన్న కన్నికేశుల్ గురుకుల్ కుమార్తె విజయలక్ష్మీతో వివాహం చేసుకొని స్థిరపడ్డారు. ఆయనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు. 2019లో ఆయనకు ఆలయ ఉపప్రధానార్చకులుగా పదోన్నతి లభించింది. వివాదాలు, విమర్శలకు అతీతుడగా ఆలయంలో పని చేస్తున్న కరుణాకర్ గురుకుల్‌కు ఆలయ ప్రధానార్చకులుగా పదోన్నతి లభించింది.

## ఆర్సీబితో హిమాలయ రోజ్‌ఫేస్ వాష్‌వుమెన్ ఐపిఎల్ వేడుక

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** అగ్రశ్రేణి వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తమ తాజా ప్రోడక్ట్ విడుదలని ప్రకటించింది. హిమాలయ నేచురల్ గ్లో రోజ్ ఫేస్ వాష్ వుమెన్ ప్రీమియమ్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు బృందం సహకారంతో నడిపిన నాట్ ఫెయిర్ క్యాంపేన్ ద్వారా ఈ విడుదల మద్దతు ఇవ్వబడింది. మ్యాచ్‌లోని మొదటి రెండు రోజులు ఆర్సీబిఆటగాళ్లు నాట్‌ఫెయిర్ అనివారిహెడ్‌గేర్‌పై ఉండేటట్టుగా కనిపించారు.



## దేశ ప్రజలు సంతోషంగా ఉండాలి కేంద్రమంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు కేంద్రపెట్రోలియంశాఖ మంత్రి హారదీప్‌సింగ్‌పూరి తెలిపారు. మంగళవారం వేకువజామున కుటుంబసభ్యులతో కలసి కేంద్రమంత్రి పూరి ఆలయం వద్దకు విచ్చేశారు. శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోనికి చేరుకున్న పూరి కుటుంబసభ్యులు ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బిసి కులగణనకు అధ్యయన కమిటీ

### పూలేకు ఘన నివాళిని అర్పించిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు

**విజయవాడ,ఏప్రిల్11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీసీ కులగణనకు ప్రత్యేక కార్యాచరణ అధ్యయన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఏపీ బీసీ సంక్షేమ, సమాచారశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) వెల్లడించారు. సీఎం జగన్ జనగణనతో పాటు రాష్ట్రంలో కులగణన జరగాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా విజయవాడలోని ఆయన కాంస్య విగ్రహానికి మంత్రి వేణుగోపాలకృష్ణ, గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఫైనాన్స్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణువర్దన్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమరెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఎం. శివరామకృష్ణ, బిసివేల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి.జయలక్ష్మి, .ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీ అమలుకాని వాగ్దానాలతో మోసం చేసాయన్నారు. సీఎం జగన్ ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా బీసీ సంక్షేమానికి పలు చర్యలు తీసుకున్నారన్నారు, బీసీలకు మంత్రి వర్గంలో 70శాతం వరకు ప్రాధాన్యతను ఇస్తే స్ధానిక సంస్థల్లో 50శాతానికిపైగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు, బీసీ కులాల అభ్యర్ధన మేరకు బీసీల కులగణనను సీఎం జగన్ చేయించే దిశలో చర్యలు చేపట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి, మోపీదేవి మహాత్మా జ్యోతిరావుపూలే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



జ్యోతిరావు పూలే జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి చెల్లుబోయిన, వేదికపై మంత్రి జోగి ఇన్‌సెట్ పూలే విగ్రహానికి నివాళి

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిబా ఫూలే

### తెలంగాణ సాహిత్యఅకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్



**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని తెలంగాణా సాహిత్య అకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్ అభివర్ణించారు. మంగళవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలను తిరుపతి మహతి కళాక్షేత్రంలో టిటిడి ఘనంగా జరుపుకుంది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన తెలంగాణా సాహిత్యఅకాడమీ అధ్యక్షుడు గౌరీశంకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన పూలే వర్ణ వ్యవస్థతతో కునారిల్లుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు. అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని ,బాల్యవివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహానికి నాంది పలికారని అన్నారు. కాకినాడకు చెందిన జర్నలిజం అధ్యాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటు, కులతత్వం తదితర అనేక కారణాల వల్ల భారతీయ సమాజం ఇతర సమాజాల కంటే సంక్లిష్టమైందన్నారు. గౌతమ బుద్దుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడని, తరువాత మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక విప్లవకారుడుగా బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఇంకా బహుజనసమాఖ్య సంఘటన అధ్యక్షురాలు, విఆర్ఎస్ తీసుకున్న ఐఆర్ఎస్ అధికారిణి ప్రీతహరిత్, టిటిడి డిప్యూటీ ఇఒలు స్నేహలత, లోకనాథమ్, ఆనందరాజు, జగదీశ్వరి, అశ్వనీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమకుమారి, ఇఇ మనోహరం, ఎస్సి ఎస్టీ, బిసి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 'అంజనాద్రి' మరింత అభివృద్ధి

### మే 14నుండి హనుమత్ జయంతి ఉత్సవాలు

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని కలియుగ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై మరోదివ్యక్షేత్రం అంజనాద్రిని మరింత అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇప్పటికే అంజనాద్రి పర్వతంపై అంజనాదేవి ఆంజనేయ స్వామికి జన్మనిచ్చిందని పురాణాల, శాస్త్రాల ఆధారంగా టిటిడి పండితులు పేర్కొన్నారు. గతరెండు సంవత్సరాలుగా అంజనాద్రిలోహనుమత్ జయంతిని వేడుకగా నిర్వహిస్తున్నారు. రానున్న మేనెలలో 14వతేదీ నుండి 18వరకు ఐదు రోజుల పాటు వేడుకగా అంగరంగవైభవంగా హనుమత్‌జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం హనుమత్‌జయంతి ఏర్పాట్లు, నిర్వహణపై టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ సదాభార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్వి వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి కృష్ణమూర్తి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ విభీషణశర్మ తదితరులతో సమీక్షించారు. తిరుమలలో ఆకాశగంగ వద్ద ఐదురోజులపాటు హనుమంతుని జన్మవిశేషాలు, ఆధ్యాత్మిక పరంగానే కాకుండా వైజ్ఞానికి కోణంలో కూడా పండితులతో ప్రసంగాలు ఏర్పాటుచేయాలన్నారు. తిరుమల వేదవిజ్ఞానపీఠంలో అఖండ పారాయణంతోబాటు యాగం నిర్వహించేలా చూడాలన్నారు. ఆహ్వానితులకు రవాణా, వసతి, దర్శనం తదితర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అఖండపారాయణం మే 16వతేదీ ఉదయం 6గంటల నుండి రాత్రి 11వరకు దాదాపు 18గంటల పాటు నిరంతరాయంగా కొనసాగు తుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872శ్లోకాలను పండితులు సామూహంగా పఠిస్తారని తెలిపారు.



## తిరుమల పవిత్రతను కాపాడుదాం!

### పాదరక్షలకు కౌంటర్లు ఏర్పాటు



**తిరుమల,ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు తమ పాదరక్షలను ఇకపై నిర్దేశిత ప్రాంతాల్లో స్టాండుల్లో భక్తులు భద్రపరచుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. కొండపై భక్తులు పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ ఇబ్బడిముబ్బడిగా వదిలే యకుండా 11చోట్ల ఏర్పాటుచేసిన స్టాండ్లలోనే ఉంచాలన్నారు. ఇందుకు అక్కడ విధుల్లో ఉండే శ్రీవారిసేవకులు భక్తుల పాదరక్షలకు నంబరు కార్డులు అందిస్తారన్నారు. ఉచితంగా ఈ స్టాండుల్లో భద్రపరచుకుని తిరుగు ప్రయాణంలో వీటిని అందుకోవచ్చున్నారు. తిరుమలపుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను మరింత పెంపొందించాలని కోరారు. ఉచితంగా పాదరక్షలు భద్రపరిచే కౌంటర్లు ఏర్పాటు కావడం భక్తులు వినియో గించుకోవాలన్నారు.

## సోషల్‌మీడియాలో పనికిరాని వారిని పోషిస్తున్నారు



### చంద్రబాబు పాపాలు పండిపోయాయి

### ప్రతిపక్షాలపై లక్ష్మీపార్వతి ఘాటు వ్యాఖ్యలు

**తిరుపతి, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ వైఫల్యాలను చెప్పలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు బూతులు తిట్టడమే పనిగా పెట్టుకు న్నారని టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణలపై తెలుగుసంస్కృత అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఘాటుగా విమర్శించారు. అమరావతిలో ఇన్‌సైడర్ పేరుతో మోసాలు చేశాడని, పోలవరం పేరుతో మోసాలు చేశారని చంద్రబాబుపై ఆరోపించారు. సోషల్‌మీడియాలో పనికి మాలినవారిని పోషిస్తున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, పోస్టులు పెట్టడం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సైకోఅని, ఆయన పాపాలు పండిపోయాయని అన్నారు. దుబాయ్ ,స్విట్జర్లాండ్‌లలో ఆయన ఐదు లక్షల కోట్లుదాచి పెట్టారని ఆరోపించారు. ప్రధాని మోడీ నల్లధనం బయటకు తెప్పించి స్వదేశానికి తెస్తానని అన్నారన్నారు. ప్రతి పక్షపార్టీ రోజు రోజుకూ దిగజారి పోతుందని, బాలకృష్ణ ఏం వ్యాఖ్యలు చేస్తారో ఆరు నెలలు అయినా అర్థంకాదన్నారు. హిందూపురం నియోజ కవర్గ ప్రజలకు కూడా ముఖ్యమంత్రి జగన్ అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో ప్రతి పక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు.

# కోవిడ్ క్లిష్టపరిస్థితులను అధిగమించడంలో ప్రపంచానికే భారత్ ఆదర్శం

### పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం సేవలు అమోఘం

### కేంద్రగృహనిర్మాణ,పెట్రోలియంశాఖ మంత్రి పూరి

**తిరుమల, ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్రమోదీ సమర్థనాయకత్వంలో భారతదేశం కోవిడ్ క్లిష్టపరిస్థితులను అధిగమించి, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని కేంద్ర గృహనిర్మాణ, పెట్రోలియంశాఖల మంత్రి హార్దీప్‌సింగ్‌పూరి తెలిపారు. 224కోట్ల వ్యాక్సినేషన్‌లను మన దేశం ప్రస్తుతం తయారుచేస్తోందని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి సేవలు అందిస్తున్న వైద్యుల పనితీరు అమోఘమన్నారు. ప్రజల అభివృద్ధిలో ఆరోగ్యం, విద్య రెండు కీలకమైనవని అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి పూరి అనంతరం మంగళవారం ఉదయం తిరుపతికి చేరుకుని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్ ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి దేశానికే ఆదర్శమని ఉద్ఘాటించారు. నిరుపేదలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేసి బాలింతలకు, చిన్నారులకు టిటిడి అందిస్తున్న సేవలపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు అందుతున్న వైద్యసేవలపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బర్డ్ ఆస్పత్రిని సందర్శించి నిరుపేదలకు ఉచితంగా మోకాలికీళ్ళ మార్పిడి ,ఇతర ఎముకల సంబంధిత వ్యాధులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. కేంద్రమంత్రి వెంట టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ గణపతి, బర్డ్‌వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, ఇఇ కృష్ణారెడ్డి, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌ఒ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మార్కాపురానికి సీఎం జగన్

### ఇబిసి రెండవ విడత నిధుల విడుదల

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 12న ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించనున్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సతమవుతున్న వారు ఎవరైనా వారిని ఆదుకోవడం కోసం ధర్మంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపులతో పాటు అగ్ర వర్ణాల్లోని పేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం ఈబీసీ నేస్తం కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. ఈ కార్యక్రమం రెండవ విడతగా ఈ నెల12న మార్కాపురంలో ప్రజల సమక్షంలో బటన్ నొక్కి సీఎం జగన్ ప్రారంభిస్తారు. ఇందుకోసం బుధవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 9.55 గంటలకు మార్కాపురం చేరుకుంటారు. ఉదయం 10.15 మధ్యాహ్నం 12.05గంటలకు ఎస్‌వీకేపీ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభా వేదిక వద్ద వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అనంతరం ఈబీసీ నేస్తం లబ్దిదారులకు నగదు జమచేయనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.40 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.35గంటలకు తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## టిడిపి కార్యాలయానికి సిఐడి, పార్టీ ప్రధాన కార్యదర్శి పేరిట నోటీసులు

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఐడీ అధికారులు వెళ్లారు. ఆ కార్యాలయంలో టీడీపీ జనరల్ సెక్రెటరీ పేరిట సీఐడీ మంగళవారం నోటీసులు అందించారు. టీడీపీ అనుబంధ పత్రిక చైతన్యరథంలో వస్తున్న వార్తాకథనాలపై సీఐడీ వివరాలు సేకరించినట్లు సమాచారం. ఆ పత్రికఎడిటర్, నిర్వహణ ఎవరంటూ సీఐడీ ప్రశ్నించినట్లు సమాచారం. అక్కడి లాయర్ చేతికి నోటీసులు అందించారు. సీఐడీ అధికారులు, ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసుకున్నట్లు సమాచారం. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై చైతన్యరథం పత్రిక తప్పుడుకథనాలు ప్రచురించిందని ఆయన సీఐడీకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికలు కమిషన్‌కి బుగ్గన సమర్పించిన అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులపైనా వాస్తవాలను చైతన్యరథం పత్రికలో వక్రీకరించినట్లు బుగ్గన తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ఫిర్యాదుపైన సీఐడీ విచారణ చేపట్టింది. కేసువిచారణకు సంబంధించి టీడీపీ కేంద్రకార్యాలయంలోను, చైతన్యరథం నిర్వహణబాధ్యులు ఎవ్వరోతెలపాలని సీఐడీ నోటీసుల్లో కోరినట్లు సమాచారం. అంతేకాకుండా పత్రిక ఎడిటర్, ఇతరంశాలు వెల్లడించాలని నోటీసుల్లో పేర్కొంది.

## బిల్లుల చెల్లింపు కోసం కాంట్రాక్టర్ల ఆందోళన

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఆర్అండ్‌బి భవనం వద్ద ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లు తమ రావాల్సిన బకాయి బిల్లులను చెల్లించాలని కోరుతూ మంగళవారం ఆందోళన చేపట్టారు. తాము చేసిన అనేక కాంట్రాక్టు పనులకు సుదీర్ఘకాలం నుంచి బిల్లులు మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సకాలంలో బకాయిలు ఇవ్వనందున తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇదే వైఖరితో ఉంటే తమకు ఆత్మహత్యే శరణ్యమనే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సీనరేజ్, ఇసుక పాలసీలు క్రమబద్ధీరించండని వారు నినాదాలు చేసారు. కాంట్రాక్టర్లు ప్లకార్డులు పట్టుకుని లోపభూయిష్టమైన సీఎఫ్ఎంఎస్ ఫేస్2 మాడుల్ తక్షణం సరిచేయాలని కోరారు. కాంట్రాక్టర్లకుచెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలంటూ వారు డిమాండ్ చేసారు. కాంట్రాక్టర్లు ప్లకార్డులు ధరించి నిరసనలు తెలుపుతున్నారు. వారికి సర్ది చేపేందుకు అధికారులు ప్రయత్నం సాగించినా, తమకు బిల్లులు చెల్లించేదాకా ఆందోళనకొనసాగుతుందని కాంట్రాక్టర్లు స్పష్టంచేసారు. అయితేఅనుమతి లేకుండా ఆందోళన చేస్తే తగినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



### విజయవాడలో పిచ్వాయి,తంజోర్, గోండు చిత్రలేఖనంపై

## 17 నుంచి 23వరకు వర్క్‌షాప్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన చిత్రలేఖనం, రంగుల అద్దకం పనులపై విజయవాడ నగరంలో ఈ నెల 17వ తేదీ నుండి 23 వరకు ప్రత్యేక శిక్షణ కార్యశాల(వర్క్‌షాప్)ను నిర్వహిస్తున్నారు. వందల ఏళ్ళ చారిత్ర విశిష్టత ఉన్న చిత్ర, రంగుల అద్దకం పనుల్లో నేటికి విస్తృతమైన గుర్తింపు కలిగిన పిచ్వాయి, తంజోర్ పద్ధతుల్లో ఈ వర్క్‌షాప్‌లో శిక్షణను ఇస్తారు. ఏపీ ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా వున్న వారి సతీమణుల ఆధ్వర్యంలో ఏర్పడిన క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్ మీనా, నేహాజైన్‌లు ఈ శిక్షణ గురించి వివరిస్తూ తమ సంస్ధ గతంలో దసరా నవరాత్రలో దాండియా నృత్య రీతుల్లో శిక్షణ అందించిందన్నారు. యువతులు, ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు. గోండు చిత్రలేఖ నంపై ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు, తంజోర్‌పై మధ్యాహ్నం మూడునుండి ఐదు గంటల వరకు, పిచ్వాయి చిత్రలేఖనంపై సాయంత్రం ఆరునుండి ఎనిమిది గంటల వరకు అభ్యాసం ఉంటుందన్నారు. శిక్షణకు అవసరం అయిన పూర్తి సామాగ్రిని క్రియేటివ్ సోల్ సమకూర్చుతుందని తెలిపారు. కేవలం నామమాత్రపు రుసుము చెల్లింపుపై శిక్షణను ఇస్తామన్నారు. చిత్రలేఖనంపట్లఆసక్తిగలకళాకారులు7893911717, 8008268885 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సుమన్‌మీనా, నేహాజైన్‌లు తెలిపారు.

## రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చలో విజయవాడ

### పలువురు నేతల అరెస్ట్, ఇది దుర్మార్గమని సిపిఐ రామకృష్ణ వ్యాఖ్య

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ,మైనార్టీ వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మంగళవారం వామపక్షపార్టీలు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాలు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి తరలివస్తూ వామపక్షపార్టీలు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాలు నాయకులను పోలీసులు ఎక్కడిక్కడ అదుపులోకి తీసుకున్నారు. పలువురిని అరెస్ట్ చేసి జైళ్ళకు పంపారు. కొందరిని గృహనిర్భందం చేసారు. ఈ క్రమంలో వామపక్షపార్టీ లు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాలు నేతలు విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్దనున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి చేరుకుని ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు ప్రదర్శనకు సమాయత్తం అవుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి జైళ్ళకు తరలించారు. ఈ ఆందోళన నియంత్రించేందుకు ప్రభుత్వ పర్యవేక్షణలో పోలీసులు అనుసరించిన తీరును సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఇది దుర్మార్గమైన చర్యని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం జగన్ సొంత జిల్లాలో రాష్ట్ర స్ధాయి దళిత అధికారిని హత్య చేస్తే సీఎం ఎందుకు మౌనం వహించారన్నారు. దళిత డ్రైవరును చంపిన ఎంఎల్‌సీ అనంతబాబుకు పాలాభిషేకాలు చేస్తుంటే సీఎం ఎందుకు స్పందించరన్నారు. సాంకేతిక కారణాల వలనే తమ పార్టీకి జాతీయ హోదారద్దయిందని, త్వరలోనేసాధిస్తామన్నారు. విశాఖ బిడ్డింగ్‌కు తెలంగాణ రావడమంటే సీఎం జగన్ తలదించుకోవాల్సి అంశమన్నారు. దళితులపై దాడులకు నిరసనగా తాము తలపెట్టిన చలో విజయవాడ విజయవం తమైందని వామపక్షపార్టీలు, దళిత, మైనార్టీ సంక్షేమ సంఘాల నాయకులు వెల్లడించారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.Rc.EE-III/102727/2023, Dt: 11-04-2023
GGMP Grant - CC Roads, Drains, Steps and Landings, and Building (20 Works) - Est. Amount 252.72 Lakhs.
Download/Receipt of tenders 12.04.2023 to 15.04.2023
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Sd/- For COMMISSIONER

వార్త


మీ పిల్లలను నిజాయితీపరులుగా చేయగలగడం నిజమైన విద్యకు ప్రారంభం అవుతుంది.

-జాన్ రస్కిన్

# కొండెక్కిన ధరలు!

రాతు మెత్తనైతే గుర్రం మూడుకాళ్లతో నడుస్తుందంటారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా ధరల నియంత్రణలో మెతక వైఖరి అవలంభిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి వచ్చేసరికి స్వరం మార్చేస్తున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి గల కారణాలు ఏమిటో, కారకులు ఎవరో, ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కు తోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదేమీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. రైతుల వద్ద పంటలునప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారివద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరిపోగానే వారు ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టాను సారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఇదేదో ఇప్పుడు కొత్తగా మొదలైందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. కాకపోతే రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు వ్యాపారస్తులు కీలకపాత్ర వహిస్తు న్నారనే విషయం కూడా జగమెరిగిన సత్యం. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్న విషయం కూడా ప్రజలకు తెలియందికాదు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు కూడా సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించవలసిన మార్కెట్ కమిటీలు అటు రైతుల, ఇటు వినియోగదారుల భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్నిచోట్ల వారితోనే కుమ్మకైపోతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు ప్రధాన కారణం 'ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం' అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలు మార్కెట్ కమిటీల విషయంలో మాత్రం ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారోకానీ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుప్రతి నిధులకు బదులు ఆశ్రితులను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. ఈ మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయా దాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు.అవి దళారుల సంక్షేమమేధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి మార్కెట్లో గుప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఉల్లి ధర పతనాంచుకు చేరింది. రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇక ప్రస్తుతం వరి రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఒకపక్క వర్షాలు, మరొకపక్క కళ్లాల్లో పోసిన వరిపంటను కొనేవారు లేక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇంకొకపక్క బియ్యం రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ సమయంలో రైతుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికపై కొనాలనే నిర్ణయం ఆదివారం ప్రకటించడం ఆహ్వానించ దగిన పరిణామం. కానీ ఈ ధరల నియంత్రణ విషయంలో పాలకులు ఎందుకోఏమోకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. అధికారగణం ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమవుతున్నారు. వ్యాపారులు లాభాల కోసం వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్‌ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేక పోవచ్చేమో కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, గ్యాస్‌లపై పెంచిన ధరలు కూడా సామాన్యులపై తీవ్ర భారం పడుతున్నది. 2014లో దేశీయ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర 414 రూపాయలుంటే ఇప్పుడది 1155కు చేరుకున్నది. పెరిగిన ధరల కారణంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా గ్యాస్ వినియోగానికి దూరమై మళ్లీ కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అవి పెరగడం వల్ల అన్ని రంగాలతోపాటు వ్యవసాయరంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. పెట్టుబడులు పెరిగిపోయాయి. అదుపులేకుండా పెరుగుతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పేద బడుగు వర్గాలే కాదు. మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితి లేని ఆదాయంగల వారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని పేదలు నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఏదిఏమైనా అన్ని వర్గాలకు సంబంధించి ఈ ధరల పెరుగుదల సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించకతప్పదు.

మనిషి తన తప్పులను సమర్థించుకోవడానికే ఆలోచనలను ఉపయోగిస్తాడు. తన ఆలోచనలను దాచిపెట్టుకోవడానికే ప్రసంగాలు చేస్తాడు.



వాల్టేర్

మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.



అంబేద్కర్

# కన్నడ కస్తూరి వరించేది ఎవరిని?

**కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నిక లలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్‌కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు.**



డాక్టర్ తిరునహరి శేషు

దక్షిణాది రాష్ట్రాల్లో సంక్లిష్టమైన రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలకి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. అయితే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లకి, ప్రాంతీయ పార్టీలైన బిఆర్‌ఎస్ జనతాదళ్ సెక్యూలర్ పార్టీలకి కీలకం కాబోతున్నాయి. ఒకనాడు కాంగ్రెస్ పార్టీకి బలమైన కోటలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నేడు ఏ ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయస్థితి నుండి పూర్వవైభవం పొందడానికి, కాంగ్రెస్ కర్ణాటకలో అధికారం నిలబెట్టుకుంటూ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీని విస్తరించి ఉత్తరాది పార్టీ అనే ముద్రను చెరిపివేసుకోవడానికి, భారతీయ జనతాపార్టీ మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకొని దేశవ్యాప్తంగా విస్తరించాలని, భారత రాష్ట్ర సమితి ఎలాగైనా మరొకసారి కర్ణాటకలో అధికారంలోకి రావాలని, జనతా సెక్యూలర్ పార్టీ కర్ణాటక తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలనుపయోగించుకోవాలనే రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మే 10న జరగబోయే కర్ణాటక శాసన సభ ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీల భవితవ్యాన్ని తేల్చబోతున్నాయి. దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకనే. మరో చిన్న రాష్ట్రమైన పాండిచ్చేరిలో అధికారంలో ఉన్న రంగస్వామి నేతృత్వంలోని ఎన్‌ఆర్ కాంగ్రెస్‌కి భాగస్వామ్యపక్షంగా ఉంది. అయితే భారతీయ జనతాపార్టీ దక్షిణాదిలోని మిగతా రాష్ట్రాలకు విస్తరించాలంటే కర్ణాటకలో తన అధికారాన్ని నిలబెట్టుకోవాలి. 2004 శాసనసభ ఎన్నికల్లో 79శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి 2008 నాటికి సొంత బలంతో కర్ణాటకలో యడ్యూరప్ప నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది. కానీ 2013లో ఓడిపోయినా తిరిగి 2018 శాసనసభ ఎన్నికలలో 104 శాసనసభ స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించినాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయింది. కాంగ్రెస్ జెడిఎస్‌లు కలిసి కుమారస్వామి నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. కానీ పార్టీ ఫిరాయింపులతో 2019లో ఎడ్యూరప్ప నేతృత్వంలో కర్ణాటకలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఈ నాలుగు సంవత్సరాల బిజెపి పాలనలో అవినీతి ఆరోపణలు 40 శాతం కమిషన్లు ముఖ్యమంత్రి మార్పు ముస్లింలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ల తొలగింపు, హిజాబ్ లాంటి ఘటనలు బిజెపి గెలుపుపై ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదు. కానీ మోడీ ఇమేజ్ డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం ప్రధాన సామాజిక వర్గాలైన లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాల మద్దతులో సంఘపరివార్ సంస్థ గత బలంతో విజయతీరాలకు చేరగలమని బిజెపి భావిస్తుంది. 2013లో యడ్యూరప్ప లేకుండా అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్న బిజెపి దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి 2021లో యడ్యూరప్పను అవమానకరంగా బలవంతంగా ముఖ్యమంత్రి పీఠం నుండి తప్పించినా బలమైన లింగాయత్ సామాజిక వర్గం మద్దతు కోసం మళ్లీ యడ్యూరప్పను ముందుపెట్టి బిజెపి ఎన్నికలను ఎదుర్కోబోతుంది. రిజర్వేషన్ల విధానంలో మార్పులు తెచ్చి బలమైన లింగాయత్ ఒక్కలిగ సామాజికవర్గాలకు రిజర్వేషన్లు పెంపు ద్వారా వాళ్ల మద్దతును పొంది గెలుపుసాధించాలని బిజెపి వ్యూహాలురచిస్తుంది. ఒకనాడు దక్షిణాదిలో అత్యంత బలమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కరాష్ట్రంలో కూడా అధికారంలో లేని దయనీయ స్థితిలో ఉంది. కాంగ్రెస్ బలంగా ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి. ఓబిసిలు దళితులు మైనార్టీలతో అహిందా సోషల్ ఇంజినీరింగ్‌తో 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సిద్ధరామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ భారతీయ జనతాపార్టీ కంటే రెండు శాతం ఓట్లు అధికంగా సాధించినా 80 శాసనసభ స్థానాలు మాత్రమే గెలవడం వలన అధికారానికి దూరంకాక తప్పలేదు. అన్ని రాష్ట్రాలలో ఉన్నట్లుగానే కర్ణాటకలో కూడా సిద్ధరామయ్య డికె శివకుమార్‌ల



గ్రూప్ రాజకీయాల వలన కాంగ్రెస్ పెద్దగా బలం పుంజుకోలేదు. 2018లో ఓడిపోయినా కర్ణాటకలో కాంగ్రెస్ తీరు మారలేదు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయంటే అది బిజెపి ప్రభుత్వ తప్పిందం వల్లనే. కానీ కాంగ్రెస్ పార్టీ గొప్పతనం ఏమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా బలమైన నాయకత్వం ఉండడం ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ప్రభుత్వ అవినీతి ఓబిసిలు, దళితులు, మైనార్టీల మద్దతు, రాహుల్ భారత్ జోడోయాత్రకు వచ్చిన స్పందన, మల్లికార్జున ఖర్గే ద్వారా దళిత ఓటు బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ ఇస్తున్న ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి, మహిళలకు ఆర్థికసహాయం లాంటి హామీలు విజయం సాధించి పెడతాయని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది. కానీ ఎన్నికలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే లింగాయత్ ఒక్కలిగ సామాజిక వర్గాలలో తన ఓటు బ్యాంకుని పెంచుకోలేకపోవడం గత ఐదు సంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం శివకుమార్ సిద్ధరామయ్య వర్గాల గ్రూపు రాజకీయాలు కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. జనతాదళ్ నుండి విడిపోయి 1999లో జనతాదళ్ సెక్యులర్ ఏర్పడిన తర్వాత 2006లో భారతీయ జనతాపార్టీ మద్దతుతో 2018లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కర్ణాటకలో జెడిఎస్ అధికారపగ్గాలు చేపట్టినా పూర్తి కాలం ఆ ప్రభుత్వాలు కొనసాగలేదు.జెడిఎస్ నుండి దేవగౌడ కుమారస్వామి ముఖ్యమంత్రి అయినా, దేవగౌడ దేశ ప్రధానమంత్రి అయినా జెడిఎస్ పార్టీ మైసూర్ రీజియన్‌లో నాలుగు జిల్లాలకే పరిమితమైన పార్టీగా మిగిలిపోయింది. ఒక్కలిగా సామాజిక వర్గం బలమైన మద్దతు ఉన్న జెడిఎస్ 2004 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలిచిన 58స్థానాలే ఇప్పటివరకు ఆ పార్టీ గెలిచిన అత్యధిక స్థానాలు 2004, 2018 కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రాని సందర్భంలో ప్రభుత్వ ఏర్పాటులో జెడిఎస్ కీలకంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో మరొకసారి జెడిఎస్ కీలకంగా మారే అవకాశాలున్నాయి. జెడిఎస్‌కి ఉన్న బలం ప్రకారంగా 20 నుండి 40 స్థానాలలో గెలుపు అవకాశం ఉంటుంది. కాబట్టి ఏపార్టీకి మెజార్టీ రాని పక్షంలో జెడిఎస్ కింగ్ లేదా కింగ్ మేకర్ పాత్రను పోషించే అవకాశం ఉంది. గత ఐదుసంవత్సరాలుగా సంస్థాగతంగా బలహీనపడడం ఒక్కలిగా సామాజిక వర్గం మినహా మిగతా సామాజిక వర్గాల మద్దతు కూడగట్టుకోలేకపోవడం జెడిఎస్ బలహీనతగా కనిపిస్తుంది. ఒక్కలిగా సామాజికవర్గం మద్దతు రైతు అనుకూల విధానాలు కన్నడ ఆత్మగౌరవ నినాదాలతో ఎన్నికలలో బలం పెంచుకోవాలని జెడిఎస్ ప్రయత్నాలు చేస్తుంది. ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో జనతాదళ్ సెక్యులర్ పార్టీతోపాటు గాలి జనార్ధన్ రెడ్డి పార్టీ కళ్యాణ రాజ్యప్రగతి పక్ష, కర్ణాటక ప్రజ్ఞావంత జనతా పార్టీ స్వతంత్రులు కూడా కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారబోతున్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికలు మూడు పార్టీలకు కీలకంగా మారబోతున్నాయి.కాబట్టిగెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడుతున్నాయి. శాసనసభ ఎన్నికలలో గెలిచి రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి బలం నిలుపుకోవాలని బిజెపి,తన బలంపెంచుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందు కెళుతున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో గెలుపు ఓటములు 2024 డిసెంబర్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై కూడా పడే అవకాశం లేకపోలేదు. కర్ణాటకలో గెలిచిన పార్టీకి తెలంగాణలో సానుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. భారత రాష్ట్రసమితి కర్ణాటక ఎన్నికలలో పాల్గొనాలని తొలుత భావించినా పోటీ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంటుందని ఎన్నికలలో పాల్గొంటే ప్రతికూల ఫలితాలు వస్తే ఆ ప్రభావం తెలంగాణ ఎన్నికలపై కూడా పడుతుందని భావించిన భారత రాష్ట్రసమితి ఎన్నికలలో పోటీపై వెనుకడుగు వేసింది. జెడిఎస్‌కి మద్దతు ఇచ్చే విషయంపై కూడా ఎటూ తేల్చలేదు. బహుశా భారతరాష్ట్ర సమితి జెడిఎస్‌కి అంతర్గతంగా సహాయసహకారాలు అందించే అవకాశాలున్నాయని వార్తలు వస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నాయని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు ప్రకటిస్తున్నాయి. కానీ పొలిటికల్ సోషల్ ఇంజినీరింగ్‌లో పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్ట అయిన బిజెపిని ఎదుర్కొని గెలవడం కాంగ్రెస్‌కి అంతతేలికైన విషయం కాదు.కాంగ్రెస్‌కి గెలుపు అవకాశాలున్నాయి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉండి 26 లోక్‌సభస్థానాల మద్దతు ఉన్న కర్ణాటకలో ఓటమిని అంత సులభంగా భారతీయ జనతాపార్టీ స్వీకరించదు.కర్ణాటక శాసనసభ ఎన్నికలలో బిజెపికి ఓటమి ఎదురైతే దక్షిణాదిలో విస్తరించాలంటే తన ఎత్తుగడకి అవరోధమే కాదు. లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలం కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాంగ్రెస్ గెలిస్తే తన ఖాతాలోకి మరొక రాష్ట్రం చేరటమేకాదు. తెలంగాణ మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ఎన్నికలను ఎదుర్కోవడానికి నైతిక బలంతో పాటు పార్టీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కాబట్టి కర్ణాటక శాసన సభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.●

# తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి?

సభావట్ కళ్యాణ్

నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు మొదట్నుంచి మోసమే జరుగుతున్నది. ఉద్యోగాల భర్తీపై నాటి ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ చెప్పిన ఒక్కమాటా అమలైతలేదు. రాష్ట్రం వస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని ఆశించి లక్షలమంది యువత ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక అప్పులు చేసి కోచింగులు తీసుకుని, తినీ తినక ప్రిపేరవుతూ హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. ఉద్యోగాలకోసం టిఎస్పిఎస్సీ వెబ్‌సైట్‌లో సుమారు 30లక్షల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 2014లో అధికారం చేపట్టిన కెసిఆర్ 2018 నాటికి కనీసం 40వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదు. దీంతో తల్లిదండ్రులకు ఇంకా భారం కాలేక చాలామంది ప్రిపరేషన్ బంద్ పెట్టి చిన్నాచితకాప్రైవేట్ ఉద్యోగాల్లో చేరారు. నిరుద్యోగుల అసంతృప్తిని పసిగట్టిన సిఎం నిరుద్యోగులకు నెలకు రూ.3,016 చొప్పున భృతిఇస్తామని 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రతి ఉద్యోగాన్నీ భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. కానీ తర్వాత కూడా నిరుద్యోగులను నిరాశకే గురిచేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు 2019నాటి ఓట్ ఆన్‌అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినా ఇప్పటిదాకా ఏ ఒక్కరికీ సాయం చేయలేదు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇటీవల పేపర్ లీకేజీ వ్యవహారం వ్యవస్థ నిర్వాకమే. కమిషన్ రోజువారీ వ్యవహారాల బాధ్యత కార్యదర్శిదే. ఫుల్‌ప్రూఫ్ మెకానిజం ఏర్పాటులో పర్యవేక్షణా లోపం జరిగింది. 2014లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కార్యదర్శి, ఛైర్మన్, సభ్యుల బాధ్యతలపై స్పష్టత ఉన్నది. నిర్ణయాలు తీసుకునేది కమిషన్ ఛైర్మన్. అయినా వాటి అమలు బాధ్యత మాత్రం కార్యదర్శిదే. కీలకమైన విషయాలు కార్యదర్శి, ఛైర్మన్‌కు మాత్రమే తెలుస్తాయి.కంప్యూటర్ పాస్‌వర్డ్, షేరింగ్, తదితరాలన్నీ వీరిద్దరి పర్యవేక్షణలోనే ఉంటాయి. థర్డ్ పర్సన్‌కు తెలియదు. కానీ ఇద్దరు ఉద్యోగుల దగ్గరకి ఈ వివరాలు వెళ్లడం వ్యవస్థ వైఫల్యం. ఐటి చట్టం ప్రకారం సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటుకావాలి. ఒకవైపు కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్, ఆన్‌లైన్ సర్వీసులు పెరుగుతున్నప్పుడు వాటిని పటిష్టంగా నిర్వహించడానికి సైబర్‌సెక్యూరిటీవ్యవస్థ అనివార్యం. కానీ చాలారాష్ట్రాలు దీన్ని పాటించడం లేదు. కమిషన్‌లోని సిబ్బంది చేతికిపాస్‌వర్డ్, ప్రశ్నపత్రాలు వెళ్లాయంటే సెక్రటరీ, ఛైర్మన్, పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో తెలుస్తున్నది. దీనికి ఆ ఇద్దరూ బాధ్యత వహించాలి. వీరిపైనప్రభుత్వానిదీ బాధ్యతఉన్నది.గత కమిషన్ పనిచేసిన ఆరేళ్లకాలంలో 120 పరీక్షలను నిర్వహించింది.ఒక్కటికూడా లీక్‌కాకుండా పకడ్బందీగా జరిగాయి.ఈ ఆరేళ్లకాలంలో కమిషన్‌పై ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడింది.కానీ ఇప్పటి కమిషన్‌తో అది సన్నగిల్లింది.దాదాపు15 పరీక్షలు రద్దుపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. ప్రతినోటిఫికేషన్ ఏదోరకంగా కోర్టు మెట్లుఎక్కడం వాయిదాలు పడడం, తర్వాత సవరించుకోవడం జరుగుతూనే ఉంది. దీనివల్ల ఎన్నో వ్యయప్రయాసలుపడి సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఆర్థికంగాకూడా ఇబ్బందులుపడుతున్నారు.దీనినివారణకు పటిష్టవ్యవస్థఅవసరం. అవసరమైతే కొత్త సంస్కరణలు తీసుకురావాలి.నిరుద్యోగ సమాజంలో నెలకొన్న అపోహలు తొలగించాలి. అప్పుడే ప్రభుత్వం మీద,కమిషన్ మీద అనుమానపు తెరలు తొలగిపోతాయి. ●

# ప్రజావాక్కు



### ప్రజల ఆరోగ్యానికి తూట్లు

**కాయలను** ఒక్కరోజులోనే పండ్లుగా భ్రమింపచేయడానికి అక్రమ వ్యాపారులు విషపూరిత రసాయనాలను వాడి ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. పక్వానికి రానిపచ్చి కాయలను తెంపి రంగుతెచ్చేందుకు కాల్షియం కార్బైండ్‌ను వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఒక్క రోజులోనే పండు రంగు వచ్చి,పచ్చికాయలు నిగనిగలాడుతూ ఆకర్షణీయంగా కనిపించడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.పక్వానికి రాకముందేమార్కెట్‌కు తీసుకొచ్చి రసాయనాలతో మగ్గబెట్టి అమ్ముతున్నారు. సహజంగా పండిన పండ్లు ఎంతోమధురంగాఉంటాయి.మందులతో మగ్గినపండ్లు పుల్లగా, పచ్చిగా ఉంటాయి.ఇలా కృత్రిమపద్ధతుల్లో మగ్గించిన పండ్లను తింటే రోగాలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది. డబ్బులు పెట్టిజబ్బులను కొంటున్నామన్నది పచ్చినిజం. ప్రకృతి సిద్ధంగా పండిన పండ్లు నేడు మార్కెట్లో కనపడడం లేదంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. అందుకే పండ్లను కొనేముందు బాగా పరిశీలించి కొనండి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విశాఖ ఉక్కుపై సిఎం నిర్ణయం

**తెలుగువారందరూ** ఎంతో శ్రమించి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులను విక్రయించాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేయడాన్ని తొలి నుండి కార్మికులు, ప్రజలు, తెలంగాణ ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తూనే ఉన్నారు.అయినా కేంద్రప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా దానిని అమ్మివేయడానికే సిద్ధపడడంఅమానుషం. తెలంగాణ ముఖ్యమంత్రి అనూహ్యమైనఆనందదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఉక్కు పరిశ్రమ బిడ్డింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం పాల్గొని దానికి అవసరమయ్యే మూలధనాన్ని, ముడిసరుకులను, నిధులను సమకూర్చేందుకు సిద్ధపడినట్లు ఆదేశాలు జారీ చేయడం ఎంతో సంతోషకరం.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వీధి కుక్కలపై నియంత్రణ చర్యలేవి?

**ఇటు** పట్టణాల్లో అటు పల్లెల్లో ఇటీవలి కాలంలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. అభం,శుభం తెలియని చిన్నారులపై లేగదూడలపై మూకుమ్మడిగా దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంజరుగుతుంది. పిల్లలుస్కూళ్లకు వెళ్లడానికి భయపడుతున్నారు. కుక్కకాటు బాధితులసంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వీధి కుక్కలు నియంత్రణకు తగిన చర్యలు తీసుకొని చిన్నారుల లేగదూడల ప్రాణాలను కాపాడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరంజిల్లా

### ఎంసెట్ పకడ్బందీగా నిర్వహించాలి

**తాజాగా** ఎంసెట్ పరీక్షకి దరఖాస్తుల గడువు ముగియడంతో విద్యార్థులు ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టారు. గత కొన్ని రోజులుగా వివిధ పరీక్ష పేపర్లు లీక్ కావడం, ఆ తర్వాత రద్దు కావడంతో ఎంసెట్ విద్యార్థుల తల్లిదండ్రుల్లో కూడాఆందోళన మొదలైంది. వచ్చే నెల 10 నుంచి మొదలయ్యే ఎంసెట్‌కి దాదాపు మూడు లక్షల మంది టీనేజ్ విద్యార్థులు హాజరు కానున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంసెట్ పేపర్ కూడా లీకైన సందర్భాలు అనేకం ఉన్నాయి.ప్రస్తుతం ఎంసెట్ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున ఇప్పట్నుంచే ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### మినరల్ వాటర్ దందా

**ప్రజావసరాలే** ఆసరాగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి వాటర్‌ప్లాంట్లు.ప్రమాణాలు పాటించక,నిర్వహణలేక పర్యవేక్షణ కొరవడి, నిఘాలోపించి అవిప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్నాయి.మినరల్ వాటర్‌ప్లాంట్లనునమ్ముకొని తెచ్చుకుంటున్న డబ్బా నీళ్లతో అనారోగ్యం పాలవుతున్నారు. స్థానిక సంస్థలు, సంబంధిత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది.మినరల్‌వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు అన్నిజిల్లాల్లో అక్రమదందాను కొనసాగిస్తున్నారు. గుక్కెడు నీళ్ల గరళంగామారుతున్నాయి.ఒక్కోకుటుంబం నెలకు రూ.వందల్లో వెచ్చించాల్సి వస్తోంది.విచ్చలవిడిగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లపై అధికారుల నిఘాకరవైంది. బిఎస్ఐ స్టాండర్డ్ గుర్తింపు లేకుండానేప్లాంట్ల నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారు.అపరిశుభ్ర మైన నీళ్లలో కెమికల్స్ కలిపిజనాల గొంతులో విషంపోస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజకీయ పార్టీలు ఆలోచించాలి

**పార్లమెంట్** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. రాజకీయపార్టీల్లో సందడిమొదలైంది. అయితే రాజకీయపార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త వహించాలి. నేటి రాజకీయం తెరచి ఉంచిన పెట్టె. ఎవరుపడితే వారు చేరుతున్నారు. హంత కులు బ్రోకర్లు, అవినీతిపరులు, సారా కాంట్రాక్టర్లు, బ్లాక్‌మార్కెట్ దార్లు ఇట్లాంటి వారికి రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వరాదు. వీరుగెలిస్తే ప్రజాసేవ చేస్తారా? అందువలన రాజకీయ పార్టీలు సాధ్యమైనంతవరకూ మంచిఅభ్యర్థులను ఎన్నికలలో నిలపాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.

-సిరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చేనేత వృత్తి మనుగడ ప్రశ్నార్థకం!

బొల్లిముంత సాంబశివరావు

చేనేత రంగం ఎడల గత పాలకులు, నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, చేనేత వృత్తిదారులను, వృత్తిని తీవ్ర సంక్షోభానికి గురిచేసి,ఆ వృత్తి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నది. ఒకప్పుడు దేశీయ చేనేత హస్తకళాకారుల నైపుణ్యం ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచింది.మనదేశ చేనేత వస్త్రాలు అనేకదేశాల్లో పెద్దఎత్తున మార్కెట్లో కొనుగోళ్లు జరిగాయి. ఆయా దేశాల్లో ముఖ్యంగా ఇంగ్లాండ్‌లోని బట్టల మిల్లులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదాన్ని గ్రహించిన బ్రిటిష్ వలసపాలకులుమన దేశ చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టేందుకు అనేకఆంక్షలు, నిర్బంధాలు విధించారు. వలస పాలకుల నుంచి అధికారాన్ని చేతులు మార్చుకున్న దేశీయ పాలకులు చేనేత రంగంలో వలసపాలకుల విధానాలనే అనుసరించారు.1980లో జాతీయ జౌళివిధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది జౌళి రంగంలో అనేక మార్పులుతెచ్చింది. సంస్కరణలు మొదలయ్యాయి. ఈరంగంలో పవర్‌లూం రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. పైకిమాత్రం చేనేత రంగాన్ని ఆదుకుంటున్నట్లు నాటక మాడింది. అందులో భాగమే నూలుమిల్లులు 50 శాతం చిలవల నూలును ఉత్పత్తి చేయాలని, 22రకాలను కేవలం చేనేతరంగం లోనే ఉత్పత్తిచేయాలని 1985లోనే చట్టం చేయడం జరిగిందని పాలకులు చెప్పారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ మిల్లు యజమానులు కోర్టుకు వెళ్లగా 1993లో రిజర్వేషన్లకు కోర్టు ఆమోదం తెలిపింది.అయినా చేనేతరకాల రిజర్వేషన్లు, నూలు ఉత్పత్తి శాతం అమలు కాలేదు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోకుండా మిల్లు,పవర్‌లూం, లాబీల ఒత్తిడికి లొంగిన పాలకులు చేనేత వస్త్రాల కేటాయింపులపై తిరిగి 1996లో మీరాసేథీ కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన 22 రకాలను 11కు తగ్గించింది.దీనికి వ్యతిరేకంగా చేనేత వృత్తిదారులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. చేనేతకు కేటాయించిన రకాలను కూడా పవర్‌లూం యజమానులు ఉత్పత్తి చేసి చేనేత ముద్రవేసి విక్రయించడం, సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు పెట్టడం, చేనేతకు ప్రభుత్వ సహాయం అందకపోవడంతో వృత్తిరక్షణ కోసం చేనేతలు పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించారు. ఈ ఆందోళనల నేపథ్యంలోనే పవర్‌లూం యజమానుల ప్రయోజనాలు కాపాడేందుకు 2000సంవత్సరంలో ఎన్డీయే ప్రభుత్వం సత్యం కమిటీని నియమించింది. ఈ కమిటీ చేనేతకు కేటాయించిన రిజర్వేషన్లు రద్దు చేయాలని, మిల్లులకు కేటాయించిన చిలవల నూలుకోటాను రద్దు చేయాలని, చేనేత బడ్జెట్ యేటా తగ్గించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. చేనేత రంగాన్ని నిర్వీర్యంచేసే సత్యం కమిటీ సిఫార్సులకు అనుగుణంగా నూతన జౌళి విధానాన్ని 2000 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. అపెరల్, టెక్స్‌టైల్ పార్కులను, పవర్‌లూంరంగం



అభివృద్ధికి పెద్దపీటవేసింది.చేనేత ఉనికికే ఎసరుపెట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2004 ఆనాటి ఆర్థికమంత్రి రోశయ్య అధ్యక్ష తన కమిటీవేసింది.ఈ కమిటీ పవర్‌లూం పోటీకి చేనేతరంగం తట్టుకోలేదు.కాబట్టి చేనేత రంగంలో ఉన్నవారిని ఇతర రంగాలకు మళ్లించాలని చెప్పింది. 2006 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేనేత జాతీయ ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా రూపకల్పన కోసం వేసిన కమిటీలో సభ్యులుగా అధికారులు, డిజైనరులు, పెద్ద ఉత్పత్తిదారులే తప్పచేనేత కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు ప్రాతినిధ్యంలేదంటే ఎవరి ప్రయోజనాలకోసమన్నది అర్థమవుతుంది. ముసాయిదాలో సత్యం కమిటీ సిఫార్సులను ప్రస్తావించడం జరిగింది. చేనేత వస్త్రాల ఉత్పత్తికి రంగులు, రసాయనాలు, నూలు తప్పనిసరి. 2002లో ఎన్డీయే ప్రభుత్వం నూలుపై 9.2శాతం ఎక్సైజ్ సుంకాన్ని విధించింది. ఇది చేనేత వృత్తిదారులకు హానికరమైంది. చేనేత వృత్తిని సంక్షోభంలోకి నెట్టే ఎక్సైజ్ డ్యూటీని రద్దుచేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాల్లో సైకిల్ ర్యాలీలు చేశారు. 50రోజుల పాటు నిరాహారదీక్షలు చేశారు. ఆందోళన ఫలితంగా ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం రద్దు చేసింది. అంతవరకు వసూలు చేసిన 400 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించింది. వివిధ రూపాల్లో చేనేతవృత్తిని సంక్షోభంలోకి నెట్టే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతూనే ఉన్నాయి. అందులో భాగమే రంగులు,రసాయనాలు, నూలు ధరల నియంత్రణ నుంచి కేంద్రప్రభుత్వం తప్పుకుంది. ఫలితంగా వాటి ధరలు విపరీతంగా పెరిగాయి. గత సంవత్సరం వీటి ధరలు30 నుంచి 40 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల వలన చేనేత వస్త్రాల ధరలు పెరిగి ప్రజల కొనుగోళ్లు తగ్గినిల్వలు పేరుకుపోయాయి. యూపిఏ ప్రభుత్వాన్ని మించి ఎన్డీయే ప్రభుత్వం చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నది. నామమాత్రంగా ఉన్న బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధిస్తున్నది.2014-15 బడ్జెట్‌లో 621.57 కోట్లు కేటాయించగా 2020-21 బడ్జెట్‌లో 344.87 కోట్లకు తగ్గింది. 2023-24 వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో కూడా చేనేత రంగానికి మొండిచేయి చూపింది. అధికార మార్పిడి జరిగిన ప్రారంభ సంవత్సరాల్లో ఐదు కోట్ల కుటుంబాలు చేనేత వృత్తిపై జీవించగా నేడు 30.44 లక్షలకు తగ్గాయి.కుటుంబ ఆదాయం ఐదువేల రూపాయల కన్నా తక్కు వగా ఉంది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా జులై 2021లోఅఖిలభారత చేనేత బోర్డును మోడీ ప్రభుత్వంరద్దు చేసింది. 2017 జిఎస్టీ 12 శాతం నూలుపై విధించింది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఐదు శాతం తగ్గించింది. ఇప్పుడు మరలా 12 శాతం విధించి 2022 నుంచి అమలు చేస్తానని చెప్పి తీవ్ర వ్యతిరేకత రావడంతో అమలును వాయిదా వేసినా త్వరలోనే అమలు జరుపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. జిఎస్టీ పెంచడం వలన నూలుధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల క్రితం మూడు నుంచి నాలుగు వేల మధ్య ఉన్న కిలో పట్టుధర నేడు ఆరువేల రూపాయలకు చేరింది.ఆ మేరకు చీరెల, పంచెల ధరల పెరుగుదల ఉంటుంది. ఫలితంగా ప్రజలచే వాటి కొనుగోలు తగ్గటంతో మాస్టర్ వీవర్స్ ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. వృత్తిదారుల ఉపాధి తగ్గి ఆదాయం కోల్పోయి కుటుంబ పోషణ మరింత భారంగామారుతుంది. జిఎస్టీ పెంపును పూర్తిగా ఉపసంహరించాలని, చేనేత వృత్తిదారులు కోరుకుంటున్నారు. ●

# మోడీ సర్కార్ అధికార దుర్వినియోగం చేస్తోంది

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఓ జాతీయ మీడియాకు రాసిన వ్యాసంలో ఆమె మోడీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు.



ప్రధాని తన అధికారాలను దుర్వినియోగపరుస్తున్నారని ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల అండతో దేశంలో పెరుగుతున్న ద్వేషం, హింసను ప్రధాని విస్మరిస్తున్నారని విమర్శించారు. మోడీ హయాంలో మతపరమైన పండుగలు బెదిరింపులకు ఆనవాళ్లుగా మారాయి. ప్రజలు ఆనందానికి బదులుగా మతం, ఆహారం, కులం, లింగం, భాష పేరుతో వివక్షకు గురవుతున్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన శాసన, కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థలను నిర్వీర్యం చేస్తోంది. ప్రతిపక్షాలపై ప్రధాని నేరుగా తన అధికారాన్ని ప్రదర్శించకపోయినా ప్రభుత్వం తీసుకునే చర్యలు విపక్షాలపై పాల్పడుతున్న దౌర్జన్యాలను ప్రతిబింబిస్తున్నాయి. పార్లమెంటులో ప్రసంగాలను బహిష్కరించి, చర్చలను అడ్డుకుని, చివరకు మెరుపు వేగంతో ఒక కాంగ్రెస్ ఎంపిని అనర్హుడిగా ప్రకటించారు. ఎలాంటి చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించారు అని సోనియా గాంధీ విమర్శించారు. మోడీ సర్కార్ విపక్ష నేతలపై సిబిఐ, ఇడిలను పురిగొల్పుతోందని సోనియాగాంధీ విమర్శించారు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా 95 శాతం కేసులు నమోదయ్యాయి. కానీ బిజెపిలో చేరే వారిపై ఉన్న కేసులు మాత్రం ఆవిరై పోతున్నాయి. ప్రభుత్వం నిబంధనలను సవరించి తమకు నచ్చని వార్తలపై చర్యలు తీసుకునేలా చట్టపరమైన అధికారాలను సొంతం చేసుకుంది. ప్రభుత్వంపై విమర్శలు చేయడం శిక్షార్హమైన చర్య కాదని భారత సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల స్పష్టం చేసింది. కానీ ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. చైనా చొరబాటు యత్నాలపై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకుంది. ఈ విషయంలో విదేశాంగ మంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సోనియా ఆరోపించారు. రాబోయే నెలలు భారత ప్రజాస్వామ్యానికి చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమ ప్రతి సందేశాన్ని ప్రజలకు నేరుగా చేరవేస్తుంది. భారత్ జోడో యాత్రలో కూడా అదే చేసింది. రాజ్యాంగ పరిరక్షణ కోసం భావసారూప్యత కలిగిన పార్టీలతో కాంగ్రెస్ ముందుకు సాగుతుంది అని సోనియాగాంధీ స్పష్టం చేశారు.

# పైలట్ వర్సెస్ గెహ్లాట్




## రాజస్థాన్‌లో సచిన్ పైలట్

## నిరసన దీక్ష

**జైపూర్, ఏప్రిల్ 11:** అవినీతిపై పోరాటంచేస్తానని, గత ప్రభుత్వ హయాంలోజరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించడంలో ముఖ్యమంత్రిఅశోక్‌గెహ్లోత్ తాత్సారంచేస్తున్నారని ఆరోపించిన కాంగ్రెస్ రెబెల్‌నేత సచిన్‌పైలట్ జైపూర్‌లో మంగళవారం ఒకరోజు నిరసన దీక్షను నిర్వహించారు. పార్టీ శ్రేణులు మాత్రం ఆయన చర్యను పార్టీ వ్యతిరేక కార్యక్రమంగా పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీపేరు, గుర్తును వినియోగించకుండా సచిన్‌పైలట్ షహీద్ స్మారక్‌స్థల్‌వద్ద ఆయన మద్దతుదారులతో కలిసి నిరసనదీక్ష నిర్వహించారు. పార్టీలో ఆయనకు ప్రత్యర్ధి ప్రస్తుతముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలపై స్పందించడంలేదని ఆయన పేర్కొన్నారు. ఆయననిర్వహిస్తున్న దీక్షపై కాంగ్రెస్ బ్రాండింగ్ పడకుండా తన ఉద్యమాన్ని పెంచాలనిచూస్తున్నారు. ఈ వివాదాలతోపార్టీ ఆయన్ను బయటికి పంపిస్తుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. నిరసనదీక్షకు జవాబుగా ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఒక విడియోను పోస్టుచేసారు. ఆయన ప్రభుత్వంచేపట్టిన సంక్షేమపథకాలు వివరించారు. పైలట్ ఆరోపిస్తున్న అవినీతి నినాదానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమప్రభుత్వమని, ముఖ్యమంత్రి సామాన్యమానవుని ముఖ్యమంత్రి అని పేర్కొంటూ విడియో విడుదలచేసారు. 2029నాటికి రాజస్థాన్ నంబర్‌వన్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు. ధరల పెరుగుదలను ఎన్నికల్లో ప్రత్యేక అంశంగా తెరపైకి తెస్తామన్నారు. ఇద్దరునేతలమధ్య కొట్లాట చివరకు హైకమాండ్‌కు తలనొప్పిగా మారుతోంది. కాంగ్రెస్ పాలిత రెండో రాష్ట్రం అయిన రాజస్థాన్ త్వరలోనే ఎన్నికలకు వస్తోంది. పార్టీ ఇప్పటివరకూ పైలట్ ఉల్లంఘన ధోరణిపై స్పందించలేదు. గత రాత్రి మాత్రం పైలట్‌కు నిరసనదీక్షపై తీవ్రస్థాయి హెచ్చరికలుచేసింది. పార్టీ విధానాలు విరుద్ధంగా పైలట్ దీక్షను నిర్వహించి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేసారు. కాంగ్రెస్ రాజస్థాన్ ఇన్‌ఛార్జి సుఖ్జీందర్‌సింగ్ రణదావా మాట్లాడుతూ పైలట్, గెహ్లోత్‌లమధ్య వివాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈతరుణంలో నిరసనదీక్ష పార్టీ వ్యతిరేకచర్య అని విమర్శించారు. గడచిన ఐదు నెలలుగా రాష్ట్రానికి ఎఐసిసి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నానని, ఈ అంశాన్ని పైలట్ తనతో ఎప్పుడూ చర్చించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అత్యంత కీలకమైన నేత అని ఇప్పటికైనాఈ వివాదాన్ని సర్దుబాటుచేసేందుకు యత్నిస్తున్నామని, దీక్షను చేపట్టవద్దంటూ వారించారు. అయితే పైలట్ తన దీక్షతో హైకమాండ్‌పై ఒత్తిడిపెంచుతున్నారు.

రెండున్నరేళ్లకు ఒకరు సిఎం అన్న ఆదేశాలుపోయినందున ఇపుడు రాజస్థాన్‌లో పార్టీకి కీలక వ్యక్తి ఎవరన్నది తేల్చాలని పట్టుబడుతున్నారు. గతప్రభుత్వ అవినీతిపై గెహ్లోత్‌ప్రభుత్వం ఇప్పటివరకూ చర్యలుచేపట్టలేదని, 45వేల కోట్ల గనుల కుంభకోణంపై దర్యాప్తుజరిపిస్తామని హామీ ఇచ్చామని ఇప్పటివరకూ జరగలేదన్నారు. గెహ్లోత్‌కు రెండుసార్లు లేఖలు రాసానని స్పందన లేదని, అందువల్లనే తాను నిరసన దీక్ష నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పైలట్ తెలిపారు.

## ఫ్యాక్ట్‌చెక్ పేరుతో మీడియా స్వేచ్ఛను అణచివేయొద్దు

### కేంద్రాన్ని తప్పు పట్టిన ఎన్‌బిడిఎ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** నకిలీ వార్తల కట్టడి కోసమంటూ కేంద్రం తీసుకొస్తున్న ఫ్యాక్ట్‌చెక్ విధానంపై న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్(ఎన్‌బిడిఎ) అభ్యంతరం వ్యక్తం చేసింది. అందుకోసం సమాచార సాంకేతికత(ఐటి) చట్టంలోని నిబంధనలను సవరించడాన్ని తప్పుపట్టింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలను, చర్యలను విమర్శించే గొంతులను నొక్కడం కోసమే ఈ నిబంధనలు తీసుకొచ్చారని విమర్శించింది. ఐటి నిబంధనలను మార్చడం రాజ్యాంగంలోని అధికరణం 19(1)(ఎ) కింద మీడియాకుండే భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడం కిందకే వస్తుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. సవరించిన నిబంధనల వల్ల డిజిటల్ వేదికలపై ఏదైనా వార్త లేదా సమాచారం విశ్వసనీయతను నిగ్గుతేల్చే అధికారం కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే నిజనిర్ధారణ విభాగానికి దఖలు పడనున్నది. దాంతో, ఆ విభాగం సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఏదైనా వార్తను తప్పుడు, నకిలీ సమాచారం పేరుతో తొలగిస్తే..దాని ప్రభావం న్యూస్ మీడియాపై పడుతుందని ఎన్‌బిడిఎ పేర్కొంది. అది ప్రభుత్వాన్ని విమర్శించే వైఖరిని అణచివేయడం కిందకే వస్తుందని అభిప్రాయపడింది. భావ ప్రకటనా స్వేచ్ఛను నియంత్రించేందుకు ఈ సవరణ తీసుకొచ్చినట్లు అర్థమవుతోందని పేర్కొంది. ఇప్పటికే పలు మీడియా సంస్థలు సవరించిన నిబంధనలను వ్యతిరేకించాయని గుర్తు చేసింది.

## వచ్చే ఎన్నికల్లో 300కిపైగా స్థానాలు బిజెపికే!

### అస్సోం దిబ్రూఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**దిబ్రూఘర్, ఏప్రిల్ 11:** వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 300కుపైగ ఆలోక్‌సభ స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. మళ్లీ అధికారంలోకి మేమే వస్తామని ప్రకటించారు. ప్రధానిగా మళ్లీ నరేంద్రమోడీయే బాధ్యతలుచేఉపడతారని ఆయన జోస్యం చెప్పారు.



దిబ్రూఘర్‌లోజరిగిన ర్యాలీలో షా మాట్లాడుతూ తమ పార్టీ ఈశాన్యంలో 14 స్థానాల్లో 12 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసారు. మూడోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలుచేపడతారని ఈసారి 300 సీట్లకుపైగా తాము సాధిస్తామంటూ చెప్పుకొచ్చింది. రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టిపూర్తిచేసినా మూడు రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీఎన్నికల్లో ఘోరంగా విఫలం అయిందని ఆయన చెప్పారు. మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్లలో ఇటీవలే ఎన్నికలు జరిగాయని, బిజెపి త్రిపురలో ప్రభుత్వం ఏర్పాటుచేసిందని, మిగిలిన రెండురాష్ట్రాల్లోను పొత్తులతో సంకీర్ణ ప్రభుత్వాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. బ్రిటన్‌లో రాహుల్ తనపర్యటనలో చేసిన వ్యాఖ్యలపై షా స్పందించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను పర్యటించిన షా అస్సాంలోని గౌహతికి వచ్చి అక్కడ చర్చలుజరిపారు. విదేశీ గడ్డపై భారత సార్వభౌమత్వంపైప్రశ్నలు గుప్పించి భారత్‌ను కించపరిచారని ఆరోపించారు. దేశం మొత్తంగా కాంగ్రెస్ తుడిచిపెట్టుకునిపోవడం ఖాయమని ఇప్పటికే ఈశాన్యరాష్ట్రాల్లో బయటకు వెళ్లాలని ప్రజలు తలుపులు చూపించారన్నారు. నరేంద్ర మోడీపై వారు ఎన్నివిమర్శలుచేస్తే అది బిజెపి మరింత వృద్ధికి దోహదంచేస్తాయన్నారు. అంతకుముందు అస్సాం అంటేనే ఆందోళనల రాష్ట్రం అని ఉగ్రవాదులున్న రాష్ట్రంగాపేరు పొందిందని, ఇపుడు ఈరాష్ట్రంలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారన్నారు. బిహు సంగీతానికి నృత్యాలుచేస్తున్నారని షా పేర్కొన్నారు. గువాహతిలో ఈనెల 14న 11 వేలమందితో కలిపి నృత్యాలుచేసే ప్రదర్శనను ఏర్పాటుచేసారని, ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే ఈ నృత్యాలు జరుగుతాయని షా పేర్కొన్నారు.

## 13న ప్రధాని మోడీ 71వేల మందికి నియామకపత్రాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 13వ తేదీ సుమారు 71 వేలమందికి ఉద్యోగ నియామకపత్రాలు అందచేయనున్నారు. విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రోజ్‌గార్‌మేళా జాతాలోభాగంగానే పదిలక్షలమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఇప్పటికే విడతల వారీగా ఉద్యోగనియామకపత్రాలను అందిస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనఅనేది ప్రధానిమోడీ అత్యంత కీలకప్రాధాన్యతల్లో ఒకటని వివరించింది. వీటిలో ఎక్కువగా ట్రైన్‌మేనేజర్, స్టేషన్ మాస్టర్,సీనియర్ కమర్షియల్‌కమ్ టికెట్‌క్లర్క్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్, స్టెనోగ్రాఫర్, జూనియర్‌అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్, ఆదాయపు పన్ను ఇన్‌స్పెక్టర్, టాక్స్ అసిస్టెంట్, సీనియర్‌డ్రాఫ్ట్‌మాన్, జూనియర్ ఇంజనీర్, అసిస్టెంట్‌ప్రొఫెసర్, టీచర్, లైబ్రేరియన్, నర్సు, ప్రొబేషనరీ అధికారులు, పిఎ, ఎంటిఎస్ వంటి ఉద్యోగాల్లో వీరికి నియామకపత్రాలు అందచేయనున్నారు. కర్మయోగిప్రారంభ్ ద్వారా వీరందరికీ తొలుత శిక్షణ ఇచ్చి పోస్టుల్లో చేరుస్తారని వివరించింది. కర్మయోగి ప్రారంభ కార్యక్రమంలో కొత్త ఉద్యోగుల్లోనైపుణ్యం మెరుగుపరిచేందుకు దోహదంచేస్తుందన్నారు. రోజ్‌గార్‌మేళ అనే వ్యవస్థనుప్రధానిమోడీ ప్రారంభించారు. ఈ స్కీంను గత ఏడాది అక్టోబరు 22న ప్రారంభించారు. వివిధ ప్రభుత్వశాఖల్లో పదిలక్షల ఉద్యోగాలను భర్తీచేసే లక్ష్యంతో ఈ వ్యవస్థను కొనసాగిస్తున్నారని పిఎంఒ వెల్లడించింది.

## 68.50 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

### 68.38 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.38 లక్షలమంది చనిపోయారు. మరో 39,652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.78కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6401 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికిపైగా కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6945 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 15.42 మరణాలు సంభవించాయి. మరో 15,15 కేసులు ఆందోళనకరంగా ఉన్నాయి. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి. ఇక దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికిపైగ ఆకరోనా సోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగామరో 6.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,703 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా 1,50,408 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు నివేదికలు ప్రకటించాయి.

## రైతు కొడుకును పెళ్లి చేసుకుంటే వధువుకు రూ.2 లక్షలు!

### కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వింత హామీ

**బెంగళూరు, ఏప్రిల్ 11:** రైతు కొడుకులను వివాహం చేసుకునే మహిళలకు రూ.2లక్షలు ఇస్తానని జెడి నేత హెచ్‌డి కుమారస్వామి హామీ ఇచ్చారు. కోలార్‌లో జరిగిన పంచరత్న ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ఈ మేరకు వింత ప్రకటన చేశారు. ఈ యేడాది జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల 2023ల నేపథ్యంలో అక్కడ రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఓటర్లను ఆకర్షించేందుకు తమదైన శైలిలో ఆయా పార్టీల నేతలు హామీలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా కోలారోలో జరిగిన ర్యాలీలో కుమారస్వామి మాట్లాడుతూ రైతు బిడ్డలను వివాహం చేసుకునేందుకు ఆడపిల్లలు సిద్ధంగా లేని పేర్కొంటూ నాకు వినతి పత్రం అందింది. రైతు బిడ్డల పెళ్లిళ్లను ప్రోత్సహించేందుకు యువతులకు రెండు లక్షల రూపాయలు నజరానా ఇస్తాం. మన అబ్బాయిల ఆత్మగౌరవం కాపాడేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నాం అని అన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటకలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల రెండో జాబితాను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే 93 మంది అభ్యర్థులను ప్రకటించిన జెడిఎస్ టికెట్ల పంపిణీపై అంతర్గతంగా నెలకొన్ని కలహాలకు ముగింపు పలకాలని భావిస్తోంది. మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ కోడలు భవానీ రేవణ్ణకు హాసన్ నుంచి పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వడంపై వివాదం నెలకొంది. అయితే ఆమెకు టిక్కెట్లు ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సుముఖంగా లేరు. దేవెగౌడ కుటుంబసభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా, సమావేశం ప్రారంభమైన 15 నిమిషాలకే భవాని రేవణ్ణ వాకౌట్ చేశారు. హాసన్ టిక్కెట్‌పై ఇరువర్గాలు పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. మరోవైపు బిజెపి ఇప్పటి వరకు జాబితా విడుదల చేయనేలేదు. కాంగ్రెస్ ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేసింది. కర్ణాటకలో ఎన్నికల కమిషన్ నిర్దేశించి షెడ్యూల్ ప్రకారం మే 10వ తేదీన ఒకేవిడతలో కర్ణాటక రాష్ట్రం మొత్తం పోలింగ్ జరగనుంది. ఫలితాలను మే 13న ప్రకటించనున్నారు.

## డ్రోన్లద్వారా అక్రమాయుధాలు సరఫరా ప్రపంచ శాంతికి ముప్ప

### భద్రతా మండలి సమావేశంలో శాశ్వతప్రతినిధి రుచిరా కాంబోజ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** భారత్‌కు పొరుగుదేశాలనుంచి డ్రోన్లసాయంతో అక్రమ ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, ఇవి ఉగ్రవాదులకు చేరవేస్తున్నాయని ఐక్యరాజ్యసమితిలోని శాశ్వతప్రతినిధి రుచిరాకాంబోజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతలకు ఈ చర్యలు విఘాతం కలిగిస్తాయని అన్నారు. కొన్ని దేశాలు అక్రమ స్వార్థపూరిత ప్రయోజనాలకోసం ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నాయని, ఉగ్రవాదులతో కుమ్మక్కయి సరిహద్దుదేశాలకు డ్రోన్లసాయంతో ఆయుధాలను చేరవేస్తున్నాయని, ఈచర్యలు ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వాల మద్దతులేకుండా ఇలా అక్రమరవాణాకు వీలుండదని ఆమె చెప్పారు. పాకిస్థాన్‌ను పరోక్షంగా ఆమెప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితిభద్రతా మండలికి ఇపుడు రష్యా అధ్యక్షస్థానంలో ఉంది. భద్రతామండలి సమావేశంలోనే కాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. అంతేకాకుండా ఆయుధాల ఎగుమతులు,మిలిటరీ సామగ్రి ఎగుమతులపై ఆయా దేశాల్లోజరిగిన అంతర్జాతీయ ఒప్పందాలనుసైతం ఉల్లంగిస్తున్నాయని ఆమె ధ్వజమెత్తారు. ఈ చర్యలకు ఆదేశాలు, అవికుమ్మక్కవుతున్న ఉగ్రవాద సంస్థలే మూల్యం చెల్లించుకుంటాయన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే ఈచర్యలని వీటిల్ల భౌగోళిక ఉద్రిక్తతలు మరింతగాపెరుగుతాయని వీటినిఅలక్ష్యంచేయకూడదని అన్నారు. ఇలాంటి హెచ్చరికలుఅనేకసార్లు ఎదురయినా సరే భారత్ ధీటుగా ఎదుర్కొన్నదన్నారు. ఉగ్రవాదసంస్థలు చిన్నమొత్తంలోకొనుగోలుచేస్తున్న ఆయుధాలే ఇందుకు ఉదాహరణ అని అయితే వీటికిప్రభుత్వ మద్దతులేకుండా ఎలా అందుతాయన్నారు. ప్రస్తుతం భారత్‌కు సరిహద్దులనుంచి అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయని, డ్రోన్లను వినియోగించి వీటిని చేరవేస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం మద్దతులేకుండా ఇలాంటివి ఎప్పటికీ జరగవని ఆమె స్పష్టంచేసారు. భారత సరిహద్దుల్లో పాకిస్తాన్‌వైపునుంచి వస్తున్న డ్రోన్లను సరిహద్దుభద్రతాదళం సిబ్బంది ఇటీవల కూల్చివేసి ఆయుధాలు, మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలాంటి చర్యలను అంతర్జాతీయ వేదికలు నిస్సందేహంగా ఖండించాల్సిందేనని రష్యా ప్రతినిది వాస్సిలీ నెబెన్‌జియా భద్రతా మండలిలో చెప్పారు. ఇలాంటి ఆయుధాలు ఇపుడుయుద్ధభూమిలో రష్యా స్వాధీనంచేసుకున్నవేనని రష్యా లేదా రష్యాసానుకూల సంస్థలనుంచే సరఫరా అవుతున్నట్లు అమెరికా రాయబారి రాబర్ట్ వుడ్ ప్రత్యారోపణలుచేసారు. రష్యా తాము స్వాధీనంచేసుకున్న ఆయుధాలను వేర్పాటువాదులకు తూర్పు ఉక్రెయిన్‌లో సరఫరాచేస్తోందని ఇలాంటివి ఎంతోప్రమాదకరమని పేర్కొన్నారు. ఇరాన్‌కూడా రష్యాకు మానవరహిత వాహనాలుసరఫరాచేసిందని, ఉత్తరకొరియానుంచి కూడా రష్యాకు ఇదే తరహాలో ఆయుధాలు అందుతున్నాయని ఉక్రెయిన్‌పై ఈ అక్రమ ఆయుధాలతోనే రష్యా దాడులుచేస్తోందన్నారు.

## క్షీణిస్తోన్న పుతిన్ ఆరోగ్యం

**మాస్కో, ఏప్రిల్ 11:** ఉక్రెయిన్‌పై గత ఏడాది యుద్ధంప్రారంభించినప్పటినుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోగ్యంపై రకరకాల ప్రచారం వ్యాప్తిలోకి వచ్చింది. పుతిన్ ఆరోగ్య సమస్యలపై ఇపుడు ప్రపంచదేశాలుసైతం చర్చించుకునే స్థాయికి ఆయన ఆరోగ్యం చేరింది.



రష్యా అధ్యక్షుడికి విపరీతమైన తలనొప్పి వస్తుంటుందని, చూపు మందగించిందని, నాలుగ కూడా మందకొడితనంతో ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు మెట్రో వార్తాసంస్థప్రకటించింది. రష్యా అద్యక్షుడు ఆరోగ్యం క్షీణిస్తోందన్న వార్తలపై ఇపుడు తాజా అప్‌డేట్ వెలువడంతో ఈ చర్చలకు తెరపడింది. పుతిన్‌కు రంగురుచి వాసన కూడా తెలియడంలేదని, ఆయన కుడి మోచేయి, కాళ్లకు స్పర్శ తెలియడంలేదని అందువల్ల ఆయనకు అత్యవసరంగా వైద్యచికిత్సలు అవసరమని తెలిపారు. అంతేకాకుండా ఆయనకు స్పర్శజ్ఞానం పాక్షికంగానే ఉందని ఆయన కుడిమోచేయి, కుడికాలువద్ద ఈ పరిస్థితి కనిపిస్తోందని వెంటనే చికిత్స అవసరం అవుతుందని వైద్యుల బృందం ఇప్పటికే ప్రాథమిక చికిత్సచేసారని, వెంటనే మరింత చికిత్సలకోసం సుదీర్ఘకాలం విశ్రాంతికూడా అవసరమని వైద్యులు చెప్పినట్లు సమాచారం. అయితే పుతిన్ విశ్రాంతి తీసుకోడానికి నిరాకరించారని, ఉక్రెయిన్‌పై దండయాత్ర పూర్తి అయ్యేంత వరకూ తనకు విశ్రాంతి ఉండదని చెపుతున్నట్లు తెలుస్తోంది. పుతిన్ ఆరోగ్యంపై ఆయన బంధువులు మరింత ఆందోళన చెందుతున్నారు. గత ఫిబ్రవరిలోనే పుతిన్ అసహజంగానే కాళ్లను కదిలిస్తుండటం కనిపించింది. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోను కలిసిన సమయంలో పుతిన్ కాళ్లు తరచూ కదుపుతుండటాన్ని వైద్యులు గుర్తించారు. స్పానిస్ న్యూస్ ఏజెన్సీ అయితే పుతిన్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారని, కేన్సర్ కూడా ఆయనకు సోకిందని వెల్లడించింది. క్రెమ్లిన్‌నుంచే రహస్య సమాచారం తమకు అందిందని కూడా ఉటంకించింది. పార్కిన్‌సన్ వ్యాధి ఆరంభదశలో ఉందని, క్రమేపీ పెరుగుతూ పోతోందని కూడా పత్రిక కథనం ప్రచురించింది. అయితే రష్యా పుతిన్ విదేయులు మాత్రం పుతిన్ ఆరోగ్యపరంగా పటిష్టంగా ఉన్నారంటూ చెపుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5670, మృతులు 15

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,68,172

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5670కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,68,172కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,00,079మంది కోలుకోగా 37,093మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,000కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,50,257కి చేరగా,79,97,130మంది వరకు కోలుకున్నారు. 1,48,460మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,52,134కి చేరింది.అందులో 67,66,734మంది కోలుకున్నారు.71,655మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,79,967కి చేరింది. అందులో 40,37,962 మంది కోలుకున్నారు.40,332మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,99,404కి చేరింది.అందులో 35,59,254 మంది కోలుకున్నారు. 38,051 మంది మరణించారు.


## యుద్ధానికి మేం సిద్ధం : చైనా - తైవాన్‌పై దూకుడు పెంచిన డ్రాగన్



**బీజింగ్,ఏప్రిల్ 11:** తైవాన్ విషయంలో చైనా దూకుడు పెంచింది. చైనా ఇటీవల చేపట్టిన యుద్ధ విన్యాసాలతో ఆ ప్రాంతం మరోసారి ఉద్రిక్తంగా మారింది.' ఆపరేషన్ జాయింట్ స్వర్డ్ పేరుతో తైవాన్ చుట్టూ మూడు రోజులపాటు భారీస్థాయిలో చేపట్టిన సైనిక విన్యాసాలను సోమవారంతో ముగించిన చైనా..తాము యుద్ధానికి సిద్ధమని ప్రకటించింది.' యుద్ధం ఏ క్షణంలో మొదలైనా పోరాడేందుకు మా బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం కోసం జరిగే ప్రయత్నాలతోపాటు, అందుకు మద్దతు ఇచ్చే విదేశాల జోక్యాన్ని తుత్తునియలు చేస్తాం అని చైనా సైన్యం ఓ ప్రకటనలో హెచ్చరించింది. తాజా సైనిక విన్యాసాల్లో చైనా ప్రధానంగా గగనతల పోరాట సామర్థ్యాలపై దృష్టి సారించింది. తొలిసారి జె 15 యుద్ధ విమానాలు అందులో పాల్గొన్నాయి. అవి చైనా నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌకల నుంచి ఎగిరి తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. తైవాన్‌ను చుట్టుముట్టి దాడి చేసే సన్నాహాల్లో భాగంగానే వాటిని విన్యాసాల్లో చైనా వినియోగించిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 24 గంటల వ్యవధిలో ఏకంగా 35 యుద్ధ విమానాలు తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌ను దాటినట్లు తెలుస్తోంది. వాటిలో జె 16, జె 1, సు 30 తదితర లోహ విహంగాలు ఉన్నట్లు సమాచారం. తాజా విన్యాసాల్లో షాండాంగ్ విమాన వాహకనౌకను కూడా పసిఫిక్ మహాసముద్రంలో చైనా ఉపయోగించింది. యుద్ధం జరిగితే తైవాన్‌కు సాయం చేయడానికి విదేశీ సైన్యాలేవీ రాకుండా అడ్డుకునే ప్రణాళికల్లో భాగంగానే షాండాంగ్ సన్నద్ధతను చైనా పరీక్షించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. తాజా పరిణామాలపై తైవాన్ రక్షణశాఖ స్పందించింది. వివాదాలు తలెత్తకుండా, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకే తాము ఓర్పుతో వ్యవహరించినట్లు పేర్కొంది.

## స్టాలిన్‌కు షాక్..ఆర్ఎస్ఎస్ ర్యాలీకి సుప్రీం లైన్ క్లియర్

**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఆస్) ర్యాలీలపై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ స్టాలిన్ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో తమిళనాట ఆర్ఎస్ఎస్ ర్యాలీలను నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది.



స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ గతేడాది అక్టోబరులో భావించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోరగా, భద్రతా కారణాల రీత్యా స్టాలిన్ ప్రభుత్వం అందుకు నిరాకరించింది. దీంతో ఆర్ఎస్ఎస్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతేడాది నవంబరులో విచారణ చేపట్టిన హైకోర్టు, ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతినిచ్చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. 60 ప్రతిపాదిత ప్రాంతాల్లో నుంచి 44 చోట్ల మాత్రమే ర్యాలీలు నిర్వహించుకోవాలని, అది కూడా ఇండోర్ స్టేడియాలు, హాళ్లలోనే సభలు ఏర్పాటు చేసుకోవాలని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. అయితే దీనిపై ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లగా, నవంబరు నాటి ఉత్తర్వులను కోర్టు పక్కనబెట్టింది. ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించేందుకునేందుకు అనుమతినిస్తూ ఈ యేడాది ఫిబ్రవరి 10న డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మద్రాసు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్ఎస్ఎస్ ర్యాలీలను తాము పూర్తిగా వ్యతిరేకించట్లేదని, అయితే నిఘా వర్గాల హెచ్చరికల దృష్ట్యా ప్రతి వీధిలో ర్యాలీలు నిర్వహజంచుకునేందుకు తాము అనుమతినివ్వలేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, స్టాలిన్ సర్కారు పిటిషన్‌ను కొట్టేసింది. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి ఇలాంటి ర్యాలీలు, ఆందోళనలు ముఖ్యమని పేర్కొంటూ మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థించింది. తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చని తెలిపింది.

## ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో

## ఇడి ముందు హాజరైన తేజస్వియాదవ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్ కుమారుడు, బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట మంగళవారం హాజరయ్యారు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన్ని ఇడి అధికారులు ప్రశ్నించారు. ఉదయం 10..45 సమయంలో తేజస్వీ ఢిల్లీలోని ఇడి కార్యాలయానికి వెళ్లారు. ఈ కేసుకు సంబంధించి సిబిఐ కూడా గత నెలలోనే తేజస్వీని ప్రశ్నించింది. తనను అరెస్ట్ చేయబోమని సిబిఐ ఢిల్లీ కోర్టుకు చెప్పిన తర్వాత తేజస్వీ విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు ఇడి అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. మార్చి 25న తేజస్వీ సోదరి, ఎంపి మీసాభారతిని కూడా ఇడి ప్రశ్నించింది. లాలూప్రసాద్ యాదవ్ రైల్వేమంత్రిగా ఉన్నపుడు కొందరు అభ్యర్థుల వద్ద భూములు తీసుకొని రైల్వే ఉద్యోగాలు ఇప్పించారనే ఆరోపణలొచ్చాయి. దీనినే ల్యాండ్ ఫర్ జాబ్స్‌స్కాంగా పిలుస్తున్నారు. ఈ స్కాం ద్వారా పొందిన ఆస్తుల విలువ రూ.600 కోట్లుగా ఇడి అంచనా వేసింది.

# అసమానతలు రూపుమాపిన గొప్ప సాంఘిక సంస్కర్త పూలే : జెసి లావణ్య



ప్రభాతవార్త–ఏలూరు :సమాజంలో అసమానతలు రూపుమాపి, సమానత్వాన్ని పెంపొందించిన గొప్ప సాంఘిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతిని స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి జ్యోతిని వెలిగించి ప్రారంభించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్ష రూపుమాపి, మహిళల విద్య కోసం పోరాటం చేసిన గొప్ప సామజిక విప్లవవాది మహాట్ల జ్యోతిబా పూలే అని అన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి అని నమ్మి, మహిళల విద్యాభివృద్ధికి పూలే కృషిచేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేందుకు, మహిళల సామాజికాభివృద్ధికి పూలే అలుపెరుగని కృషి చేసారని, వారు అందించిన స్ఫూర్తితో మంచి సమాజ స్థాపనకు నేటి తరం కృషిచేయాలని లావణ్యావేణి పిలుపునిచ్చారు. శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి మాట్లాడుతూ స్త్రీ స్వేచ్ఛ , సమానత్వం గురించి మహాత్మా జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా సాంఘిక వెనుకబాటుతనం, మూడాచారాలు, అగ్రకులాల ఆధిపత్యం ఇంకా కొనసాగడంపై మనం ఆత్మ విమర్శా చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి అవకాశాలతో అందరికీ సమాన అవకాశాలు అందేలా చూడాలని, ప్రపంచంలో అత్యధిక మానవ వనరులు కలిగిన దేశంగా మన భారతదేశం నిలుస్తోందని, అభివృద్ధిలో భారత దేశంలో ప్రపంచ దేశాలతో పోటీపడేలా వ్యవస్థలో మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వెనుకబాటుతనాన్ని పారద్రోలేందుకు పూలే అందించిన స్ఫూర్తితో ప్రతీ మహిళా తప్పనిసరిగా డిగ్రీ వరకైనా విద్యను అభ్యసించాలన్నారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ అణగారిన ప్రజల అభివృద్ధిని మహాత్మా జ్యోతిబా పూలే కాంక్షించారన్నారు. మహిళల అక్షరాస్యత, విద్యాభివృద్ధికి మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే కృషి చేశారన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు నేతల అజేయ్ బాబు, వివిధ సంఘాల నాయకులూ మెండెం సంతోష్ కుమార్, వీరన్న, దేవరకొండ వెంకటేశ్వర్లు, చిలకపల్లి కట్లయ్య, ప్రభృతులు ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఏవిఎస్ఎస్.మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపిఓ జివికె మల్లిఖార్జునరావు, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్వి.నాగరాణి, మెప్మా పిడి ఇమ్మానియేల్, బిసి కార్పోరేషన్ ఇడి పుష్పలత, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధనరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎఎంసి చైర్మన్ జె. జానకి రెడ్డి, బిసి ఎంప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్వీఆర్.విఠల్ కుమార్, జనరల్ సెక్రటరీ పి.ఏసురాజు, సభ్యులు ఎంవి సుబ్బారావు, వి.రామసూరి, ఎస్ కె. కసీమ్, జి.అనీల్ కుమార్, ఎస్. వెంకటేశ్వరరావు, ఎల్.గోపి, డి.రాంబాబు, నేతల రమేష్ బాబు, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతి సందర్భంగా కేక్ ను కట్ చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# దుర్గగుడి నిర్మాణానికి 50 వేలు విరాళం



చాట్రాయి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చీపురుగూడెం శివారు మంగపేటలో నిర్మాణం చేస్తున్న దుర్గగుడి కి తపన ఫౌండేషన్ ద్వారా 50 వేలు విరాళంగా అందజేశారు. మంగళవారం తపన ఫౌండేషన్ అధినేత గారపాటి తపన చౌదరి గుడి నిర్మాణం చేస్తున్న వారికి అందజేశారు. గుడి నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాతను గ్రామస్తులు మందలపు జగదీష్, చీకటి చెన్నారావు అభినందనలు తెలియజేశారు

# ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థుల ప్రతిభ



భీమవరం ఏప్రిల్ 11 ప్రభాతవార్త : జాతీయస్థాయిలో ఐఐటి ముంబై నిర్వహించిన ఈ యంత్ర ఇన్నోవేషన్ ఛాలెంజ్ లో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థుల బృందం జాతీయస్థాయిలో ఎంపిక చేసిన పది టీముల్లో ఒకటిగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఐఐటి విద్యార్థులతో పోటీపడి జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థి బృందం కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న ఈసీఈ బ్రాంచ్ కి చెందిన ప్రగడ శ్రావణ్ కుమార్, మట్టుర్తి సాయి బ్రహ్మేంద్ర, మట్టపర్తి దేవి హారిక లు ట్రిబుల్ ఈ ఈ విభాగానికి చెందిన ఎలమర్తి మాధవి రత్న ఉన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు విద్యార్థి బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాల్ కృష్ణమూర్తి, ఇన్నోవేషన్ బృందానికి మెంటర్గా వ్యవహరించిన ట్రిబుల్ ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కురెళ్ళ పవన్ కుమార్ లు మాట్లాడుతూ తమ విద్యార్థుల బృందం ముడి పత్తి నుండి చిన్న మోటారు సహాయంతో గింజను వేరుచేసి అనంతరం దాని నుండి చిన్న మోటార్ సహాయంతో నూలును తయారుచేసి నేరుగా నూలునే అమ్ముకునే చిన్న చిన్న రైతాంగం నులుగా విక్రయించి లాభాలు పొందవచ్చునని తమ విద్యార్థులు పరిశోధనలో నిరూపించారని పేర్కొన్నారు. కళాశాల ఏఐసిటిఈ, ఐడియా ల్యాబ్ సహకారంతో ఈ ప్రాజెక్టు రూపొందించారని పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు నెలలో ఐఐటీ ముంబై ఈ– యంత్ర ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించగా దేశవ్యాప్తంగా పదివేల మంది విద్యార్థులతో 490 బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. గత ఏడు నెలలగా ఐదు దఫాలు గా వివిధ ప్రాంతాలలో నిర్వహించిన స్క్రీనింగ్ టెస్టుల్లో సెమీఫైనల్స్ కు రాగా, ఈనెల 5, 6 తేదీలలో ముంబై ఐఐటీలో నిర్వహించిన ఫైనల్ స్క్రీనింగ్ లో దేశవ్యాప్తంగా ఉత్తమమైన పది బృందాలను ఎంపిక చేయగా అందులో ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు బృందం ఒకటిగా విజయం సాధించారు. ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు ఈ విజయంతో దేశవ్యాప్తంగా అనేక అవకాశాలు పొందటంతో పాటు ఐఐటీలో ఇంటెన్షిప్ కూడా లభించే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ట్రిబుల్ ఈ ఈ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ, ఈసీఈ సీనియర్ ప్రొఫెసర్ గన్నబత్తుల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## జెసి లావణ్యకు అభినందనలు తెలిపిన ఏపీఆర్ఎస్ఏ నాయకులు



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లా సంయుక్త కలెక్టర్ గా బి. లావణ్య వేణి భాద్యతలు తీసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రమేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.ప్రమోద్ కుమార్, శ్రీనివాస్, ఏలూరు రెవిన్యూ డివిజన్ కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కళ్యాణి అరెస్టు దారుణం డా. రాజ్యలక్ష్మి

నరసాపురం ప్రభాతవార్త : ఈ ఏడాది ఫిబ్రవరి 20 న గన్నవరం టి.డి. పి. కార్యాలయాన్ని వైసిపి శ్రేణులు ఎమ్మెల్యే వల్ల భనేని వంశీ అనుచరులు ధ్వంసం చేసిన విషయం లో దీనికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన వారి పై కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్యాణి పై కూడా కక్షపూరితంగా కేసులు నమోదు చేసి పోలీసులు వేధింపులు మొదలు పెట్టేటప్పటికి ఆ వేధింపులు తట్టుకోలేక కళ్యాణి అజ్ఞాతంలోకి వెళ్ళి ఆదివారం ఇంటికి వచ్చారు. ఆ విషయం తెలుసు కున్న పోలీసులు ఆమెను తన నివాసం లోనే అత్యంత అనాగరికంగా, దారుణంగా అదుపులోకి తీసుకోవడం మహిళా జాతికే అవమానం. కళ్యాణి పట్ల మహిళా పోలీసులు దురుసుగా ప్రవర్తించి బట్టలు మార్చుకోవాలని కోరినా ససేమిరా అనడం ఈ ప్రభుత్వం యొక్క దాష్టికానికి, నియంతృత్వానికి నిదర్శనం. కళ్యాణి అరెస్టు జగన్ పైశాచికత్వానికి, సైకో పాలనకి పరాకాష్ట. ఆమెను తక్షణమే విడుదల చేయాలి లేకపోతే జగన్ ప్రభుత్వం మహిళా జాతి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ రాజలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు

# పూలే ఆశయాల సాధణకు ప్రజలు ముందుకు రావాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : మహాత్మాజ్యోతిబాపూలే ఆశయాలను సాధించడానికి ప్రజలంతా ముందుకు రావాలని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్.ఎలీజా పిలుపునిచ్చారు. మహాత్మాజ్యోతిబాపూలే 197వ జయంతిని మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు అధ్యక్షతన జరిగింది. తొలుత క్యాంపు కార్యాలయం, ఏలూరు రోడ్డులోని పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే ఎలీజా పూలమాలలు వేసి నివాళులర్పించారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను, దురాచాలను, ఉద్యమాల ద్వారా పోరాడి సాధించిన ఘనత పూలేకే దక్కుతుందన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్చైర్మన్ ముప్పిడి అంజి, వైసీపీ సీనియర్ నాయకులు మండవల్లి విజయసారధి (సోంబాబు), స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్పర్సన్ వందనపు సాయిబాలపద్మ, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు ఉగ్గం ప్రసాద్, నేకూరి కిషోర్, చిటికెల అచ్యుతరామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, గురజాల పార్థసారధి, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, పెసరగంటి త్రిమూర్తులు, ఇర్ల శ్రీనివాసరెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కవి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు ప్రజలు రైతులు సమస్యల పరిష్కరించండి : ఎమ్మెల్సీ వెంకటరమణ



**ప్రభాతవార్త–ఏలూరు :** కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మంగళవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రైతులతో కలిసి జయమంగళ వెంకట రమణ వినతిపత్రాన్ని సమర్పించారు. కొల్లేరు సరస్సు ఏరియాలో ప్రభుత్వం స్వాధీన పరచుకున్న జిరాయితీ భూములకు మరియు షరతు పట్టా భూములకు నష్టపరిహారం చెల్లించాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మించాలని, 5.10.1999 నోటిఫికేషన్ విడుదల అయ్యే నాటికి ఉన్న రహదారులకు తగినన్ని మార్గములు ఏర్పాటుచేసి, అన్ని ప్రధాన జనావాసాలను కలుపుతూ ఉన్న రోడ్ల నిర్వహణ మరియు కాలువలు, డ్రైన్ల నిర్వహణపై సంబంధించి ఆయా శాఖల అధికారులకు సూచనలు జరీ చేయాలనీ కోరారు. 5.10.1999 నోటిఫికేషన్ లో కైకలూరు, మండవల్లి మండలాల్లో కొల్లేరు అభయారణ్యం విస్తీర్ణంలో అధికంగా మార్కింగ్ చేసిన భూమిలో రైతుల భూములను రైతులకు అప్పగించాలని, మిగిలిన భూమిని భూమిలేని నిరుపేదలకు అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# రూ.21 కోట్లకు చేరిన అర్బన్ సొసైటీ బిజినెస్

## రూ.1.17 కోట్లు నికర ఆదాయం



నరసాపురం – ప్రభాతవార్త : నష్టాల ఊబిలో చిక్కుకుని ఉన్న డిపాజిట్లకు కాళ్లు రాగా మళ్లీ అర్బన్బ్యాంక్ తాళాలు తెరుస్తారాలేదానే మీమాంసలో ఉండగా 2006లో అప్పటి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చర్యలతో ద్వారా సాయినాథ్ ప్రసాద్ సారధ్యంలో తిరిగి అర్బన్బ్యాంక్ కొత్త చిగుళ్లను పోసుకుంది. ఆ తరువాత అర్బన్ సొసైటీగా మారి పటిష్టమైన యంత్రాంగంతో నిఖారుసైన లెక్కలతో ముందుకు వెళ్లడంతో ఇప్పుడు రూ.21 కోట్ల వ్యాపారానికి ఎదిగింది. పైగా ఆల్టైమ్ రికార్డుగా అర్బన్ బ్యాంక్ చరిత్రలో గతంలో ఎన్నడులేని విధంగా రూ.1.17 కోట్ల నికర ఆదాయాన్ని సంపాదించిందని ఇందుకు బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది రాష్ట్రప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు అందించిన చేయూత కారణమని అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు ద్వారా ద్వారా హేమ కుమార్ తెలిపారు. మంగళవారం బ్యాంకులో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్బన్ సొసైటీకి అధ్యక్షులుగా పనిచేసిన ద్వారా సాయినాథ్ ప్రసాద్, ఆత్మూరి వెంకట నర్సయ్య హయాంలో జరిగిన అభివృద్ధిని అందిపుచ్చుకుని గత మూడేళ్లుగా పాలకవర్గం తీసుకున్న నిర్ణయాల వల్ల 9 శాతం డివిడెంట్ ఇచ్చే స్థాయికి ఎదిగామన్నారు. బంగారంపై 73 పైసలకు అత్యధికంగా 4400 గ్రాముకు రుణాన్ని అందిస్తున్నామన్నారు. షేరు ధనం రూ.8.83 లక్షలుండగా డిపాజిట్లు రూ.3.85 కోట్ల వరకు సేకరించామని అప్పులను రూ.4.24 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి సొసైటీలో డిపాజిట్ల నిల్వ రూ.20.36 కోట్లు ఉందన్నారు. గృహ నిర్మాణం రిపేర్లు నిమిత్తం రూ.15 లక్షలు, స్థలంపై రూ.6 లక్షలు రుణాలుగా ఇస్తున్నామన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో రూ.55 కోట్లు వ్యాపారం టర్నోవర్ జరిగిందన్నారు. బ్యాంక్ ముందడుగు సాధించిందని బ్యాంక్ కార్యదర్శి పెద్దింటి కేశవాచార్యులు అన్నారు. బ్యాంక్ డైరెక్టర్లు మాదాసు గోపాలకృష్ణ, బళ్ళ సత్యనారాయణ, కట్టా సత్యనారాయణమూర్తి, పెదపట్నపు వెంకట శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్, దంపనబోయిన మస్తాన్, కొప్పాడ వెంకటేశ్వరరావు, పులపర్తి రంగారావు, మైలాబత్తుల కృష్ణంరాజు, పాలకోటి తులసీతాతారావు, మత్తే సువర్ణరాజు తదితరులు సంయుక్తంగా కృషిచేసారని ప్రధానంగా బ్యాంక్ బాగా నడవడానికి ప్రసాదరాజు అందించిన చేయూత ఆదరణ కారణమని సెక్రటరీ అన్నారు. కరూర్ వైశ్యబ్యాంక్, సెంట్రల్బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రూ.6 కోట్లు బ్యాంకుల్లో నికర డిపాజిట్లున్నాయన్నారు. బంగారంపై రూ.50 లక్షల వరకు రుణాలిచ్చామన్నారు. ఇళ్లపై రూ.19.33 కోట్లు రుణాలివ్వడం జరిగిందని తెలిపారు.

# కలెక్టరేట్ లో జ్యోతిరావు పూలే జయంతి



భీమవరం.ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిభాపూలే 197 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కృషిచేసిన జ్యోతిభా పూలే గొప్ప మహనీయుడని ఆమె కొనియాడారు. బాలికా విద్యకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, బాలికలకోసం, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారని ఆమె చెప్పారు. దీనికోసం తన భార్య సావిత్రిబాయిని చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జ్యోతి రావు పూలే ప్రవేశపెట్టిన స్త్రీ విద్య ప్రోత్సహించేందుకు పాఠశాలను ప్రారంభించడం,కులాంతర వివాహాలు ప్రోత్సహించడం ,సత్య సాధక సంస్థను స్థాపించి చదువు విలువ తెలియ చేశాయని ఆమె అన్నారు.ఆయన ఆలోచనలు అప్పటికీ ఇప్పటికీ కూడా చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని ఆయన ఆలోచనలు ఇప్పటికీ పాటిస్తున్నామంటే ఆ రోజులలో వాటి యొక్క విలువ ఎంత ఉంటుందోనని ఆమె అన్నారు. ఆధునిక యుగ నిర్మాతగా, దార్శనికునిగా జ్యోతిబా పూలే వ్యక్తిత్వం సమాజాన్ని ప్రభావితం చేశాయన్నారు. భవిష్యత్ మార్గాన్ని నిర్దేశించి సమాజంలో వేళ్ళూను కున్న ఛాందస విధానాలను ప్రశ్నిస్తూ వంచన విధానాలను ఎత్తి చూపటంలో అయన సఫలీకృతు డయ్యారని ఆమె అన్నారు.విప్లవాత్మక ఆలోచనలను,యదార్థ జీవన చిత్రాలను సామాన్య ప్రజలకు పరిచయం చేశారన్నారు. సమాజంలో అందరూ సమానంగా ఉండాలని ఇలాంటి వ్యక్తి మననం చేసుకోవడం ద్వారా మన తోటి వారికి ఎంతో కొంత సహాయం చేయడం ద్వారా ఆయనను స్ఫూర్తిని మనం కొనసాగించినట్లు అవుతుందని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. ఇన్చార్జి జిల్లా జాయింటు కలెక్టరు నరసాపురం సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ మాట్లాడుతూ అప్పటి సామాజిక రాజకీయ పరిస్థితుల్లో తన భార్యను విద్యను అభ్యసించి దేశంలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తిని ఆయన అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించే ఆలోచన రావడం , ఆచరించి చూపడం ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యను అభ్యసించి దేశానికి ,రాష్ట్రానికి , పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలని ఇన్చార్జి జిల్లా జాయింటు కలెక్టరు యం. సూర్య తేజ సూచించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్ డి ఓ దాసి రాజు , జిల్లా బిసి సంక్షేమాధికారి గణపతి రావు , జిల్లా వివిధ శాఖల అధికారులు, వివిధ బిసి సంఘాల నాయ కులు ,సభ్యులు ,బిసి సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వంద ఎకరాల్లో 5 వేల ఇళ్ల నిర్మాణం

## ప్రసాదరాజు



నరసాపురం: ప్రభాతవార్త : నిరు పేదలకు అందించే గృహాలు కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలను పాటించి నిర్మాణాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు స్పష్టం చేశారు.మంగళ వారం నరసాపురం మండలం మంగళగుంటపాలెం గ్రామంలో జగన్న కాలనీలో గృహ నిర్మాణం చేస్తున్న అర్బన్ లేఅవుట్ ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సొంత ఇంటి కలను నెరవేర్చుకోలేక ఎక్కువ సొమ్ము చెలించి అద్ధి ఇంటిలో ఉండలేక ఇబ్బందులు పడుతున్నవారికి ప్రభుత్వమే ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తుందన్నారు. మొదటి విడతలో సుమారు 20 ఎకరాలు భూమిని పూడ్చడం జరిగిందని ఈ రెండు నెలల్లో మిగిలిన భూమిని కూడా పూడ్చి విద్యుత్, డ్రైనేజ్, మంచినీరు తదితర అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో సుమారు వేయి మంది లబ్ధిదారులు నిర్మాణాలు చేసుకునేందుకు వీలుగా ఉండగా 200 మంది బేస్మెంట్ వేసి నిర్మాణాలు ప్రారంభించారని అన్నారు. మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి నిర్మాణాలు మొదలు పెట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. స్వయంగా నిర్మాణాలు చేపట్టాలని నిరుపేదలకు ప్రభుత్వమే నిర్మాణాలు జరిపి వారికి అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్షా ఎనభై వేలు కాకుండా అదనంగా డ్వాక్రా మహిళలకు శ్రీనిధి ద్వారా 35 వేలు లోన్ కలిపి 2 లక్షల 15 వేలు రూపాయలుతో నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ రెండు నెలలు నిర్మాణాలకు, మిగిలిన స్థలాలు పూడికలు అనువుగా ఉంటుందని పనులు వేగవంతం చేశామని తెలిపారు. ప్రజలకు అవగాహన కోసం పైలెట్ ప్రాజెక్ట్ గా మోడల్ గృహాలు నిర్మాణం చేస్తున్నామని అన్నారు. అర్బన్ కు సంభందించి ఒకేచోట సుమారు 100 ఎకరాలలో 5 వేల మందికి ఇల్లు నిర్మాణం చేస్తున్నామని, లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా లబ్దిదారులు తమ స్తోమతిని భట్టి ప్రభుత్వం ఇచ్చిన సొమ్ముకు కొంత సొంతంగా సొమ్ము వెచ్చించి రెండు అంతస్తులు బిల్డింగ్, లేదా డుప్లెక్స్ బిల్డింగ్ ఇల్లు నిర్మించుకోవాలని ముందుకు వస్తే కాంట్రాక్టర్లు కూడా వారికి అనుగుణంగా నిర్మాణాలు చేపటేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాద రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాల మత్స్యకారుల అధ్యక్షులు అంద్రాజు. చల్లారావు ,తదితర సంభందిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు

## ఘనంగా పూజ జయంతి



చాట్రాయి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. మండలంలో పర్వతాపురం గ్రామంలో తెలుగుదేశం నాయకులు పర్వతనేని గంగాధర్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల గురించి అనేక పోరాటాలు చేసిన యోధుడు పులే అని కొనియాడారు. మహనీయులని నిత్యం స్మరించుకుంటూ వారి సేవలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మందపాటి బసవ రెడ్డి మరిడి చిట్టిబాబు, బొట్టు రామచంద్రరావు, నాగేశ్వరరావు, కంచర్ల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చాట్రాయి చనుబండ గ్రామాలలో పూజ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గం కో కన్వీనర్ శ్రీనివాసరావు, నాగార్జున, నెక్కలపు వెంకటేశ్వరరావు కొత్త గుండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించగా ఉపాధ్యాయులు రత్తయ్య నీలిమ రాజేశ్వరి సుధా సాయి తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ కార్యాలయం వద్ద 210 వ రోజు అన్నదానం



అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్ 210 వ రోజు ఎల్. ఎన్.పురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బొడ్డేటి అచ్చిబాబు పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్,పాలమరశెట్టి నాగేశ్వరరావు,బొడ్డేటి అచ్చిబాబు, పాలమరశెట్టి ధర్మరాజు,ఎల్లపు శ్రీనివాసరావు,భిసెట్టి దుర్గ,సరగడం శ్రీనివాసరావు ,బుద్దాల జగదీస్ ,వేగి భాస్కరరావు,వేగి రామసూరి,వేగి నారాయణ,సరగడం నారాయణ,చదరం వెంకటరమణ,బలుసు వెంకటేశ్వరరావు,దాసరి నాగరాజు ,గొనగాల సూర్యరాజు, వర్రీ శ్రీను,సలుమూరి సురేష్,కాసా వీరభద్రుడు,మట్టపర్తి శ్రీను, చిట్టాల పార్వతి,బోడపాటి సూర్యచంద్రరావు,చల్లా వెంకటరమణ,మరపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలపై కేంద్రమంత్రి ని కలిసిన మంత్రి కారుమూరి



అత్తిలి - ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి తణుకు నియోజకవర్గ సమస్యలు పరిష్కారంకోసం చర్చించారు. అత్తిలి లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ కోసం గతంలో రెండు సార్లు వినతులు ఇవ్వటం జరిగిందని మంత్రి కారుమూరి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు . అత్తిలి రైల్వే స్టేషన్లో ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్ట్ ను పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ పై సానుకూల నిర్ణయం తీసుకోగలమని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు

## బార్ అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ సంఘం



తణుకు - ప్రభాత వార్త : తణుకు తణుకు బార్ అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ బీసీ (సీ) బార్ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా పొట్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా ఏలూరి చిట్టి మోసే ,సెక్రటరీగా ఉంద్రాజవరపు రాజేంద్ర ప్రసాద్ ,జాయింట్ సెక్రెటరీ జ్యోతి బాబు, ట్రెజరర్ గా బద్ద గణేష్ ను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నేతల సోమేశ్వరరావు, జి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు .ఎన్నికైన సభ్యులకు న్యాయవాదులు అభినందించారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు



మండవల్లి ఏప్రిల్ 11( ప్రభాతవార్త): మండవల్లి మండలం లో విద్యుత్ వినియోగదారులు గృహాలు మరియు వాణిజ్య సముదాయాల మరియు ఆక్వా చెరువులపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ ఈ ఎమ్ ఆల్ఫాన్స్, ఈఈ శ్రీ వెంకటేశ్వర్లు, టి రామ కృష్ణ ల ఆధ్వర్యంలో అధికారులు 45 బృందాలుగా ఏర్పడి 1896 గృహ సర్వీసులు, 83 వాణిజ్య సముదాయాల మరియు 309 ఆక్వా సర్వీసులను తనిఖీ చేసినారు. వాటిలో 156 సర్వీసులకు అదనపులోడు 366 కిలి వాట్ మొత్తం రూ. 7, 35, 000 లు అపరాధ రుసుం విధించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపినారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే సెల్. నెం. 9440812362. 9440812363. 8331014951 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో హనుమాన్ జంక్షన్, గుడివాడ, కైకలూరు సబ్ డివిజన్ కు సంబందించిన డిఈఈ, ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు .

## పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా ఫూలే



పెనుగొండ, ఏప్రిల్ 11 ప్రభాత వార్త: పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా ఫూలే సేవలు మరువలేనివని మాజీమంత్రి తెలుగుదేశం పొలిటికల్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం జ్యోతిబా ఫూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక కంచి కామాక్షమ్మ ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పితాని మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే తాను విద్యావంతుడు అవ్వడమే కాకుండా తన భార్య సావిత్రిబాయికి విద్య నేర్పించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తయారుచేసి బాలికల కొరకు పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. బ్రిటిష్ కాలంలోనే సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడుగా, సంఘ సేవకుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా పూలే పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ,వేంద్ర రాము ,గంధం వెంకట్రావు, నక్క శాస్త్రి ,కటికి రెడ్డి నానాజీ మంద ప్రసాద్, ఎం రామోజీ కిషోర్ మద్ది శెట్టి వెంకటేష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు అండగా నిలుస్తాం



చాట్రాయి, ఏప్రిల్ 11. ప్రభాతవార్త : నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు పర్వతనేని గంగాధర్ అన్నారు. చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని పర్వతాపురం గ్రామానికి చెందిన బొర్రా వెంకటేశ్వరరావు, కందిమల్ల కృష్ణవేణి, చీపు రాములమ్మ, కల్లేపల్లి ప్రకాష్ ఆరోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చీపురుగూడు శివారు మంగపేట గ్రామానికి చెందిన రేగుల వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో వారికి కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, విజయ డైరీ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, తెలుగు యువత నాయకులు మందలపు జగదీష్, చీకటి చెన్నారావు, బొంతు సతీష్, బొర్రా నాగేశ్వరరావు, బొర్రా రామకృష్ణ, కల్లేపల్లి ప్రభాకర్, కంచర్ల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోటలో జనంలోకి -జనసేన



కామవరపుకోట, ఏప్రిల్ -10, ప్రభాతవార్త : జనంలోకి - జనసేన, జనసేనలోకి -జనం కార్యక్రమాన్ని సోమవారం కామవరపుకోటలో జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ మేక ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు లోని ఇంటింటికి తిరిగి జనసేన పార్టీ ఆశయాలను, కరపత్రాలను, స్టిక్కర్లను అంటించడంతో పాటు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మేక ఈశ్వరయ్య మాట్లాడుతూ వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో అభివృద్ధి కుంటుబడింది అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వైకాపా ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించి ఎస్సీ నియోజకవర్గ అభివృద్ధిని తుంగలో తొక్కిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ వలి, బొబ్బిలిరాజేష్, కోట భాస్కరరావు, మేరువ శివ, ఎడ్లపల్లి శ్రీను, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల మహనీయుడు జ్యోతిరావు పూలే బీసీ నేత కడలి



పెనుమంట్ర, ఏప్రిల్-11, ప్రభాతవార్త: అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కడలి సుబ్రహ్మణ్యం అన్నారు. విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే అని అన్నారు. ఆయన మార్గంలోనే మా పయనం అనీ నేతలు తెలిపారు. మంగళవారం మార్టేరు సెంటర్లో శ్రీమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీసీ నాయకులు కడలి వెంకటేశ్వరరావు (ఓఎన్జిసి),పాల నాగవర ప్రసాద్, వేంద్ర సత్యనారాయణ, రొబ్బి భాస్కరరావు, కారిపల్లి భాస్కరరావు, పత్తికాయల శీను, శివాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, దుద్దుపూడి నారాయణ, కడలి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాందువలోజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఉండి. ఏప్రిల్ 11.ప్రభాతవార్త : మండల పరిధిలోని 19 గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలోజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా మంగళవారం జరిగాయి .పూలే చిత్రపటానికివివిధ శాఖల ఉద్యోగులు ,ప్రజాసంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థ నాయకులు ,రాజకీయ ప్రముఖులు , పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .పూలే జయంతిని పురస్కరించుకొని పాందువ ఎంపీయుపి స్కూల్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు ,నిర్వహించారు .ఈ పోటీలలో విజేత లేని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి మాదాసి గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .నేటి యువత పూలే ఆదర్శలను పాటించాలని విజ్ఞప్తి చేశారు .సమాజంలో రుగ్మతలను పాల ద్రోవటానికి పూలే విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు .పూలే హాస్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,వివిధ ప్రజా సంఘాల నాయకులు ,స్వచ్ఛంద సంస్థ నాయకులు ,రాజకీయ నాయకులు, పాల్గొన్నారు .

## శిథిలావస్థకు చేరిన నీటిపారుదల శాఖ కార్యాలయం




తణుకు - ప్రభాత వార్త : తణుకు లోని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం శిథిలావస్థలోకి చేరుకుంది . ఇప్పటికి 3 సార్లు ప్రతిపాదనలు పంపినా పై అధికారులు లోఎక్కడ స్పందన కనిపించడం లేదు. ఏరోజు కూలిపోతుందో తెలియక ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఇక్కడ ఉద్యోగం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని కోరుతున్నారు.

## గోవిందుడు కే శటగోపరం... దర్శన టికెట్లు గోల్మాల్

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రంలో ప్రముఖ ఆలయమైన చిన్న వెంకన్న ఆలయం లో సోమవారం భక్తులు కు ఇచ్చే 200 రూపాయల దర్శనం టికెట్లలో గోల్మాల్ చేస్తున్న చిలుకూరి పవన్ అనే ఉద్యోగిని పట్టుకున్న ఆలయ అధికారులు,సీరియల్ నెంబర్16,34 సీరియల్ సీరియల్ నెంబర్లతో దర్శనం టికెట్లు రావడంపై చెక్ చేసిన అధికారులు,సదరు విషయాన్ని తెలుసుకున్న ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఉద్యోగి దగ్గర వివరాలు సేకరించగా తాను సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగిందని చెప్పడంతో విచారణ కమిటీని ఏర్పాటు చేసి సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయటం జరిగింది అని ఆలయ ఈవో త్రినాధరావు తెలియచేశారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



కామవరపుకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం కామవరపుకోటలో ఘనంగా నిర్వహించారు. పాతూరు లోని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ స్వగృహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ పూలే ఆశ సిద్ధాంతాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కామవరపుకోట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, కొయ్యగూర వెంకటేష్, పాకలపాటి రవి, రెబ్బ పరాత్పరరావు, కటికల నాని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. రవీంద్రబాబు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలకోటిగరువులో ఉచిత కంటి వైద్య శిబిరం

వీరవాసరం, ప్రభాత వార్త, ఏప్రియల్ 11: మండలంలోని చింతలకోటిగర్వు గ్రామంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి మహలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహాలక్ష్మి మాట్లాడుతూ సర్వేంద్రియాలు నయనం ప్రధానమని కంటి చూపు పట్ల అందరూ శ్రద్ధ వహించాలన్నారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కె.వి.డి.ప్రసాద్ ప్రోత్సాహం తో దాతల సహకారంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవార్కి పరీక్షలు నిర్వహించి తక్కువ ధరలో కళ్ళజోడు ఇప్పించుట, ఆపరేషన్ అవసరమైన వార్కి ఉచితంగా ఆపరేషన్లు చేయించుటకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 80మంది ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి మాణిక్యాలు, ఎంపిటీసి కొల్లేపర శ్రీనివాసరావు, పినిశెట్టి వెంకట రామారావు, పినిశెట్టి పోలిరాజు, కాకిలేటి రామలక్ష్మి, లంకలపల్లి నరసింహరావు, దాసరి సత్యనారాయణ, దాసరి శ్రీరంగనాయకులు, కాకిలేటి సీతారాముడు, పసుపులేటి రాంబాబు, కామిశెట్టి శ్రీను, పంజా తాతయ్యానాయుడు, దాసరి మణికంఠ ,కాకిలేటి నాగు ,మండ లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విజన్ కో-ఆర్డినేటర్ అర్జున్ , వైద్య సహాయకులు పి.ప్రవీణ్ కుమార్ , యు.సోని, జోనా వైద్య పరీక్షలు నిర్వహించారు.

## శభాష్ జి.వి.టి .నాయుడు. - అగ్రహారం కార్యదర్శికి ప్రశంసల జల్లు

ఉండి. ఏప్రిల్11. ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎన్ .ఆర్. పి .అగ్రహారం సచివాలయ కార్యదర్శి జివిటి నాయుడుకి గ్రామస్తులు, పలువురు ఉద్యోగులు ,శబాష్ జీ.వి.టి. నాయుడు అంటూ ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు .విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ నీతికి, నిజాయితీకి ,నిలువెత్తు నిదర్శనంగా ముందుకు సాగుతున్నాడని పలువురు కొనియాడారు .గ్రామంలో వెలిసిన అక్రమ లేఔట్లలో ఎటువంటి రాజకీయ ఒత్తుళ్లకు ,పదాధికారుల సిఫారసులకు ,అక్రమ లేఔట్ల ల యజమానుల ప్రలోభాలకు తలవగకుండాలే అవుట్ కు అనుమతులు లేవని అక్రమ లేఔట్ లో బోర్డులు పెట్టి శబాష్ జి . బి. టి. నాయుడు అని అనిపించుకుంటున్నాడు .నాయుడు ఇలా చేయటం వల్ల సైట్లు, ప్లాట్లు, కొనుగోలుదారులు,అక్రమ లేఔట్ ల యజమానుల చేతుల్లో మోసపోకుండా బోర్డులు దర్శనమివ్వడంతో క్రయ,విక్రయాలు ,లోగ్రామస్తులు గాని ,ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ,కొనుగోలుదారులు గాని మోసపోరనేది బోర్డులు వల్ల తెలుస్తుందని ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది.నాయుడు చేసిన పని అందరికీ ఆమోగ్యమే కాకుండా మరి ఎందరో కార్యదర్శులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రసారం జోరుగా సాగుతుంది .నాయుడు ప్రభుత్వ ఉద్యోగిఅయినప్పటికీ ప్రజలకు మేలు చేసే విధంగా ఎటువంటి రాజకీయ ఒత్తుళ్లకు , పదాధికారుల సిఫారసులకు ,అక్రమ లేఔట్ యజమానుల ప్రలోభావాలకు లొంగకుండా తనకు తానే సాటిగా అందరికీ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ,ఇలాంటి కార్యదర్శులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని పలు ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు , అభ్యుదయ వాదులు ,జీ.వి.టి. నాయుడుని కొనియాడుతున్నారు .

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



లింగపాలెం వార్త ఏప్రిల్ 11....హాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా చింతలపూడి బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు సింగం ప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా చింతలపూడి బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు సింగం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన స్త్రీ పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతో కృషి చేసి భారత సామాజిక సంస్కర్తల్లో అగ్రగన్యుడుగా నిలచిన మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట నారాయణరావు స్వచ్ఛభారత్ కో కన్వీనర్ మోహన్ రావు బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి బర్మా శశి కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్ బిజెపి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ రంగనాథరాజును కలిసిన విశ్వవరహ్మాణ సంఘం నేతలు



పెనుమంట్ర ఏప్రిల్-11, ప్రభాతవార్త: తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయం లో పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామం విశ్వబ్రాహ్మణ సంఘం మరియు నాయుడు బ్రాహ్మణ సంఘం వారు మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్స్ నిమిత్తం వినతి పత్రం అందించి ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ అధ్యక్షుడు మరియు మార్టేరు ఉపసర్పంచ్ కర్రీ వేణు బాబు,మార్టేరు సర్పంచ్ మట్ట కుమారి రాము తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



తణుకు - ప్రభాత వార్త: వెనుకబడిన కులాల అభ్యున్నత కోసం కృషిచేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి తణుకు పట్టణంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నరసాపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ మాట్లాడుతూ కుల వర్ణ వివక్షతకు పోరాడినటువంటి మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. కుల వ్యతిరేక పోరాటానికి ఒక సైద్ధాంతిక భూమికను అందించాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి ఆత్మస్థైర్యాన్ని నింపినటువంటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. కుల అసమానతలను అధిగమించాలంటే కులధిపత్యం నిరాకరించిన విద్యను మహిళలకు బడుగు బలహీన వర్గాలకు అందించాలని అదొక్కటే వారి చీకటి బతుకుల నుంచి బయటపడవేయగలదని పూలే దృఢంగా విశ్వసించారని అన్నారు. దేశంలో మొట్టమొదట మహిళా విద్యాసంస్థలను స్థాపించి ముందుగా తన జీవిత భాగస్వామి సావిత్రిబాయిని విద్యావంతురాలు చేశారని అన్నారు. ఈ దేశంలో ఇద్దరు మహాత్ములే ఉన్నారని ఒకరు జాతిపిత మహాత్మా గాంధీజి మరొకరు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే ఆశయాలతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని అన్నారు. స్వర్గీయ నందమూరి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా సమ సమాజ స్థాపన కోసం, సమాజం కోసం ఎల్లప్పుడూ కూడా ముందు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి తణుకు రేవతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరాపు రమణమ్మ, స్టేట్ మైనార్టీ సెల్ సురాసహేబ్, తణుకు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చదలవాడ నాని ,తణుకు టౌన్ సెక్రటరీ ఒమ్మి రాంబాబు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్లా హనుమంతు, తామరపు పల్లపురావు ,భీమనాదం సుబ్బారావు ,వికలాంగుల సెల్ అధ్యక్షులు తేతల సాయి ,మల్లిన రాధాకృష్ణ మట్ట వెంకట్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేపీ పాలెం గ్రామంలో రాధాకృష్ణ కుటుంబానికి కొవ్వలి ఫౌండేషన్ వారు నిత్యవసర సరుకులు సహాయం



మొగల్తూరు ఏప్రిల్ 11 ప్రభాత వార్త : మొగల్తూరు మండలం కే.పి పాలెం (కుమ్మరపురుగు పాలెం) గ్రామానికి చెందిన ఈవన రాధాకృష్ణ ఐదు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుం విరిగి లేవలేని పరిస్థితులో ఉన్నాడు. ఆ గ్రామానికి చెందిన పలువురు రాధాకృష్ణ ఆరోగ్య పరిస్థితిని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు గారికి తెలియజేసారు. ఆయన వెంటనే స్పందించి రామ్మోహన్ నాయుడు కేపి పాలెంలో రాధాకృష్ణ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, వైద్యంకు అవసరమైన మందులను కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ జయలక్ష్మి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో, నిరుపేదలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తనవంతు సేవలను అందిస్తున్నామన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బి. ఏడుకొండలు, చినమిల్లి రాధ, కుమ్మరపురుగు బోసు, గన్నాబత్తుల నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, యాళ్ల కృష్ణ, తోట సత్యనారాయణ, సంకు%అ% భాస్కర నాయుడు, చామకూరి శ్రీనివాసరావు, రాంబాబు, నంద్యాల బాబు , నిమ్మకాయల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మహాత్మాజ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద నున్న పూలే విగ్రహానికి రావూరి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ మానవతా వాది పూలే సమాజానికి చేసినసేవలను వివరించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, పెనుమర్తి రామ్‌కుమార్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, ఆకుమర్తి రామారావు, రాజాన సత్యనారాయణ, తానిగడప సుమలత, గుళ్ళపూడి శ్రీదేవి, చిట్రోజు తాతాజీ, చేను ప్రసాద్, చెరుకూరి శ్రీధర్, కొండ్రెడ్డి కిషోర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో:**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో స్థానిక బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ తాతాజీ, నాయకులు చింతల నాని, బాదరాల నరేష్, కోనేటి నాగార్జున, గుబ్బల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తల్లాడి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి భువనేశ్వరి, సహాయ కార్యదర్శి తామా రఘురామ్, కోశాధికారి మానికల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది టీఎస్ఎన్.మూర్తిని సత్కరించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి కట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే

పెనుగొండ, ఏప్రిల్ 11 ప్రభాత వార్త: పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే సేవలు మరువలేనివని మాజీమంత్రి తెలుగుదేశం పొలిటికల్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక కంచి కామాక్షమ్మ ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పితాని మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే తాను విద్యావంతుడు అవ్వడమే కాకుండా తన భార్య సావిత్రిబాయికి విద్య నేర్పించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తయారుచేసి బాలికల కొరకు పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. బ్రిటిష్ కాలంలోనే సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడుగా, సంఘ సేవకుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా పూలే పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ,వేంద్ర రాము ,గంధం వెంకట్రావు, నక్క శాస్త్రి ,కటికి రెడ్డి నానాజీ మండ ప్రసాద్, ఎం రామోజీ కిషోర్ మద్ది శెట్టి వెంకటేష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### జగనన్న నువ్వే మా నమ్మకం నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం..



పెనుగొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: పెనుగొండ మండలం వెంకట్రాంపురం గ్రామ మంగళవారం జగనన్న నువ్వే మన మా నమ్మకం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామములోని గడపగడపకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని అలాగే జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ ఉపసర్పంచ్, వాలంటరీలు పాల్గొన్నారు.

### వేంద్ర వారి వీధిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు..

పెనుగొండ ఏప్రిల్ 11 ప్రభాత వార్త: పెనుగొండ పట్టణంలోని వేంద్ర వారి వీధిలో వినాయక గుడి వద్ద మంగళవారం ఉదయం పిల్లి కుమార్ ఆధ్వర్యంలో శెట్టిబలి యూత్ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఎండాకాలం ప్రజలకు దాహార్తి తీర్చడమే తమ లక్ష్యమని. ఇందుకోసం ప్రతి సంవత్సరం వినాయకుని గుడి వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని యూత్ నాయకుడు పిల్లి కుమార్ అన్నారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పలువురు శెట్టిబలిజ యూత్ని అభినందిస్తున్నారు.

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త

ఆగిరిపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త. స్థానిక బిజెపి కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి కార్యక్రమాలు జరుపుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి మహిళా సాధికారత సాధించేందుకు, సామాజిక అసమానతలు రూపుమాపటానికి పోరాడిన గొప్ప సంస్కర్త అని పలువురు వ్యక్తులు కొనియాడారు. మండల అధ్యక్షులు కొవ్వలి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూజివీడు మండల బిజెపి అధ్యక్షుడు గోగినేని శ్రీనివాస్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దొడ్డ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు ఇప్పించండి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల వారు ఫిబ్రవరి, మార్చి రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మంగళవారం సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఆర్పీలు, పీటీఐ కార్యాలయ సిబ్బంది ఐఆర్టీలు పాల్గొన్నారు.

## మే డే ను జయప్రదం చేయాలి




కుక్కునూరు, ఏప్రిల్-11, ప్రభాతవార్త: కార్మికులంతా ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మేడే జయప్రదం కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ పెట్టుబడిదారి ప్రపంచానికి పుట్టినిల్లు అయిన అమెరికాలో దాదాపు 130 ఏళ్ల క్రితమే శ్రమ దోపిడీకి కార్మికులు ఉద్యమించినారని 1886 మే 1వ తేదీన 20 గంటలు పని విధానం రద్దు చేసి 8 గంటలు పని విధానం సాధించుకున్న సందర్భంగా ప్రపంచంలోని కార్మికులంతా మే 1 వ తేదీన ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను జరుపుకుంటున్నారు అని అన్నారు. మేడే సందర్భంగా మహిళా కార్మికులందరికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నాము అని మే 1వ తేదీన కుక్కునూరు లో 400 మంది కార్మికులతో గొప్ప కార్మిక ప్రదర్శన జరగబోతుంది అని ఈ ప్రదర్శనలో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కుంజ నాగలక్ష్మి, కోశాధికారి బాడీసా సుజాత కార్మికులు తిరోజుల సురేష్, వర్స మంగ, బురం శ్రావణి, ఎన్. రమణ తదితరులు పాల్గొన్నారు.

### 150 యూనిట్లు ఉచితంగా ఇవ్వండి



చాట్రాయి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : నాయి బ్రాహ్మణులు నిర్వహించే బార్బర్ షాపులకు 150 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని చాట్రాయ్ ట్రాన్స్ కో ఏ. ఇ సంజయ్ కు విశ్వబ్రాహ్మణ సంఘం వినతిపత్రం అందజేశారు. కొన్ని ప్రాంతాల్లో బార్బర్ షాపులకు కరెంటు ఉచితంగా ఇస్తున్నారని ఇక్కడ కూడా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలములోని పలువురు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు రాయవరపు పుల్లారావు, రాయవరపు సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## నాడు పుష్కరాల్లో నిధులిచ్చినా పనులు చేయలేకపోయారు



నరసాపురం – ప్రభాతవార్త : గత పుష్కరాలకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా అనేక పనులు నిలిచిపోయాయని నాటి పాలకులు పుష్కరాల నిధులను ఖర్చుపెట్టలేని పరిస్థితివుందని అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పట్టణంలో అభివృద్ధి పనులు చేయాలని ధృఢసంకల్పంతో ముందుకు వెళుతున్నామని రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలో పార్కులు రోడ్లు డ్రయిన్‌లు ఓపెన్ ఎయిర్ థియేటర్ శ్మశానవాటిక అభివృద్ధి తదితర పనులపై మంగళవారం ఆయన తన చాంబర్‌లో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేందుకు సిబ్బందిని అవసరమైన మేరకు నియమించుకోవాలన్నారు. ఎవరైనా సరే విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఇందులో ఎలాంటి మొహమాటాలకు తావుండకూడదన్నారు. తరచుగా ప్రతి సచివాలయాన్ని తాను తనిఖీచేస్తానన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్

కాళ్ల ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)గత ప్రభుత్వంలో సామాన్యులకు సంక్షేమపథకాలు రావాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సులతో లంచాలు ఇస్తేనే వచ్చేవని, నేడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వారి ఖాతాల్లో నేరుగా సంక్షేమ పథకాలు జమవుతున్నాయని, ప్రజలకే కాకుండా వాళ్ళ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అమ్మఒడి వంటి కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే కాళ్ల పి. ఏ.సీ.ఎస్.అద్యక్షుడు సుంకర వెంకట సత్య శ్రీ భోగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కాళ్లలో మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ కూడా నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి ఉన్న తేడాను గుర్తించాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా మద్దతు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం పథకాలు వివరించి వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో వడ్డి కాసులు, మాదాసు వెంకటేశ్వరరావు, తది తరులుపాల్గొన్నారు.

## మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసగించి గర్భవతిని చేసిన యువకుడు



కాళ్ళ ఏప్రిల్,11 (ప్రభాతవార్త) : 9వ తరగతి చదువుతున్న బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని వదిలివేసిన సంఘటన మండలంలోని బొండాడలో జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బండ గ్రామానికి చెందిన కుందేటి దుర్గా ప్రశాంత్ అనే యువకుడు మరదలు వరుసకు చెందిన 9 వ తరగతి చదువుచున్న మైనర్ బాలికను సంవత్సరం కాలం నుండి వెంటబడి ప్రేమి స్తున్నాను పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీర కంగా అనుభవించి గర్భవతిని చేశాడన్నారు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పగా వారు ప్రశాంతును అడగ్గా మంచి రోజులు వచ్చాక పెళ్లి చేసుకుంటానని చెప్పి తేరా మంచి రోజులు వచ్చాయి పెళ్లి చేసుకోమని బాలిక తల్లిదండ్రులు ప్రశాంత్ ను అడిగారన్నారు. ప్రశాంత్ పెళ్లి చేసుకోనని ఎదురు తిరగడంతో మైనర్ బాలిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాళ్ల ఎస్సై ఏ. జి ఎస్. మూర్తి కేసు నమోదు చేశారు. డి.ఎస్.పి సంఘటన స్థలానికి వెళ్లి మైనర్ బాలిక, బాలిక తల్లిదండ్రుల వద్దనుండి వివరాలు సేకరించారు.

# బీసీల ప్రగతికి పూలే విశేష కృషి

నరసాపురం ప్రభాతవార్త : పట్టణం లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 196 వ జయంతి ని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ గణేష్ భవాని హాజరు అయ్యారు . ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ గణేష్ భవాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనను ఖండిస్తూ చట్ట సభలలో 50% రాజకీయ రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ జనగనన లో కులగణన చెయ్యాలని, కేంద్రం లో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా యువజన అధ్యక్షులు ఆముదలపల్లి వెంకటాచార్యులు,యువజన అధ్యక్షులు కొల్లాటి సంభామూర్తి రాజు, నియోజకవర్గం యువత ప్రధాన కార్యదర్శి కొప్పాడా సత్యనారాయణ, నియోజకవర్గం సహాయ కార్యదర్శి తాడి భువన్, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కోరాడ పాపారావు, పట్టణ యువజన ఉపాధ్యక్షులు మోకా శంకర్, యువజన ప్రధాన కార్యదర్శి రాజులపూడి సుదీర్, పట్టణ కార్యదర్శి అద్దంకి సురేష్,పట్టణ ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్,నియోజకవర్గం కార్మికవిభాగం అధ్యక్షులు కట్టుంగ నరేష్, జిల్లా యువజన ప్రధానకార్యదర్శి గుత్తుల వాసు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గుత్తుల వెంకట్, నరసాపురం మండలం యువజన అధ్యక్షులు కడలి ఆదినారాయణ,నరసాపురం పట్టణ యువజన గౌరవ అధ్యక్షులు కొమ్మోజు సుబ్రహ్మణ్యం,సోషల్ మీడియా జిల్లా కొ కన్వీనర్ చెల్లుబోయిన వాసుబాబు, నరసాపురం మండలం ఉ పాధ్యక్షులు తమ్ము శేఖర్,నర్సాపురం మండలం కార్యదర్శి కామాడి గంగాద్రి, జిల్లా యువజన ఉపాధ్యక్షులు గాడి పాండు, నరసాపురం పట్టణ సేవాదళ్ అధ్యక్షులు కోలా కనకరాజు, మీసాల రాము, మీసాల సూరిబాబు, బలగం ఈశ్వరరావు, సురేష్,ఇంకా జాతీయ బిసి సంఘం నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు

## సమాజంలో అసమానతల తొలగింపుకై నిర్విరామ కృషిచేసిన పూలే ఆదర్శనీయులు : ఎమ్మార్పీఎస్



ప్రభాతవార్త -ఏలూరు : కుల వ్యవస్థ, సాంఘిక దురాచాలను, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే నిర్విరామంగా కృషి చేశారని ఉభయగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ బయ్యారపు రాజేశ్వరావు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే నూట 197వ జయంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏలూరు నగరంలోని జడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కాశీ కృష్ణ అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పీ రాజేశ్వరావు మాట్లాడుతూ చెప్పారు. విద్య ద్వారానే సమాజం ప్రగతి సాధిస్తుందని నమ్మిన జ్యోతిరావు పూలే సహ ధర్మచారిని సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పి దేశంలోనే మొట్టమొదటి టీచరుగా తీర్చిదిద్దారన్నారు. వెనుకబడిన జాతుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన జీవితాంతా శ్రమించారని నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, ఆయన చూపిన బాటలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కాశీ కృష్ణ మాట్లాడుతూ ఈరోజున బడుగు, బలహీన వర్గాలు మనుగడ సాధిస్తున్నాయంటే మహాత్మ జ్యోతిరావు పూలే కృషే కారణమని చెప్పారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని అనగారిన వర్గాల జీవితాల సంక్షేమ కోసం నిర్విరామంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘం జిల్లా కన్వీనర్ తేజ ప్రవీణ్, ఏలూరు నగర కన్వీనర్ లావేటి మనోజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పరిసిపోగు బాలరాజు, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు సింగరపు రాజశేఖర్ తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయ్యాలి



గోపాలపురం ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) : గ్రామ స్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతం చెయ్యడానికి అందరు కృషి చెయ్యాలని రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్జీ కోరారు. గోపాలపురం మండలంలో మండల బీజేపీ అధ్యక్షులు గెల్లా శ్రీను బాబు అధ్యక్షతన మధుకర్జీ పర్యటించారు. శక్తి కేంద్రాలు, భూత్ ఇన్చార్జులతో సమావేశమై పార్టీ బలోపేతం గూర్చి చర్చించారు. అవసరమైన మార్గదర్శకాలను వారికి తెలియజేసారు. అనంతరం ఎస్బిఐ ఎదురుగా ఉన్న జ్యోతిబా పూలే విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చారు. పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన త్యాగలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, కాలేపు సాయిరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి పిక్కి నాకేంద్ర, మైలు శ్రీనివాసరావు, నిడమర్తి సత్యకుమార్, కాట్రగడ్డ రవీంద్ర, ఇల్లూరి పెంటలరాజు, కొండేపాటి రత్నాజీ చౌదరీ, బొడ్డు వీరరాఘవులు, ఉండవల్లి మార్కెండయ చౌదరి, అడపా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చార్జీల పెంచిన ప్రభుత్వానికి మనుగడ కష్టం



గోపాలపురం ఎప్రిల్ 11, (ప్రభాతవార్త) : విద్యుత్ చార్జీలు పెంచి యే ప్రభుత్వమైన మనుగడ సాధించలేదని గోపాలపురం నియోజకవర్గ జ్యేష్ఠ సతీష్ బాబు విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు విద్యుత్ చార్జీలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రావు ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ.. వైఖపా ప్రజలపై భారం మోపిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విమర్శించారు. పెంచిన మట్టపర్తి రామ్మోహన్ అనంతరం వినతిపత్రం అధికారంలో కి వచ్చినప్పటి నుంచి దపదపాలుగా విద్యుత్ చార్జీలు పెంచుతూ సామాన్యులపై మొయ్యలేని భారం మోపిందని ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి వారి జీవన వ్యవస్థపై పన్నుల భారం మోపడం ఆ ప్రభుత్వానికే చేటన్నారు. అనంతరం మహత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరి ంచులుని ఎస్బిఐ ఎదురుగా ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నిన రామారాయుడు, పిట్టా రామారావు, సూరిబోయిన సోమరాజు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి భీమా యోజన వినియోగించుకోండి



భీమవరం.ఏప్రిల్ 11 ప్రభాతవార్త : వివిధ బ్యాంకులలో అకౌంట్లు కలిగిన వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలవారు ఇన్సూరెన్స్ సంవత్సరానికి 436 రూపాయలు చెల్లించినచో సాధారణ మరణం సంభవించిన 2 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ నామినికి చెల్లించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి కె .కృష్ణవేణి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాల నమోదును ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30 వ తేదీ వరకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలలో నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం లో ఇన్సూరెన్స్ రుసుము 18 నుండి 50 సంవత్సరాల వారు సంవత్సరానికి రూ.436 చెల్లించినట్లయితే ఒక సంవత్సర కాలంలో పాలసీదారుడు సాధారణ మరణం సంభవించిన 2 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ నామినీకి చెల్లించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం కింద 18 నుండి 70 సంవరాల వారు భీమా రుసుము సంవత్సరానికి రూ. 20.00 చెల్లించినట్లయితే యాక్సిడెంట్ మరణం సంభవించినట్లయితే 2 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమం జిల్లా అంతటా ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకొని అందరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన లో ఇన్సూరెన్స్ పొంది కుటుంబ భద్రత పొందాలని డి ఆర్ వో కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా , మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ కూడా బ్యాంకు అధికారులతో సహకరించాలని డిఆర్ఓ శ్రీమతి కె. కృష్ణవేణి కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం వెంకటరమణ , పిడి డిఆర్డిఏ వేణుగోపాల్ , డిపిఓ ఎం నాగ లత , డి ఎల్ డి వో కే సి హెచ్ అప్పారావు, ఇతర జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## నవతరానికి వైతాళికుడు జ్యోతిబా పూలే

### -ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



ప్రభాతవార్త-ఏలూరు : సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహాత్మా పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, వారి ఆశయాలను సాధించడమే వారికి నిజమైన ఘన నివాళిగా పేర్కొన్నారు. విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి, బాలికా విద్యా వ్యాప్తికి వారు చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజం విద్యాపరంగా ఎదిగినపుడే అభివృద్ధి చెందుతుందని కాంక్షించిన దూరదృష్టి కలిగిన సామాజికవేత్త అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపిఓ జివికె మల్లిఖార్జునరావు, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి.నాగరాణి, మెప్మా పిడి ఇమ్మానియేల్, మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, బిసి కార్పోరేషన్ ఇడి పుష్పలత, పలువురు బిసి సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్టాపర్లు ఏర్పాటు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరగడంతో ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సీఐ బాలసురేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ స్టాపర్లను ఏర్పాటు చేశారు. జంగారెడ్డిగూడెం హైవేపై రహదారి ప్రమాదాల నివారణకు ఇప్పటికే అనేక రకాల చర్యలు తీసుకున్నా రాత్రిపూట వాహనదారులకు రోడ్డు పరిస్థితులను తెలియజేసే విధంగా స్టాపర్లను, పెయింటింగ్ వేయించి ఏర్పాటు చేశామని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. రాత్రిపూట వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## బోయ, వాల్మీకి తీర్మానాన్ని ఉపసంహరించాలి



జీలుగుమిల్లి, ఏప్రిల్-11, ప్రభాతవార్త: : అసెంబ్లీలో తీర్మానించిన బోయ వాల్మీకి తీర్మానాన్ని తక్షణం ఉపసంహరించాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం మండలంలోని దర్భ గూడెం, జీలుగుమిల్లి సచివాలయంలో వినతి పత్రం అందజేసినట్లు ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు మొడియం శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్ని ఏజెన్సీ మరియు ఆదివాసి గ్రామపంచాయతీలో అసెంబ్లీలో బోయ, వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ వినతి పత్రాలు అందజేసి, నిరసనలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఎస్టి ఎమ్మెల్యేలు తమ పదవులకు పార్టీలకు రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేసినట్లు మొడియం తెలిపారు. ఇప్పటికే ఆదివాసీ చట్టాలు అమలు కాక, వలస వాదులతో షెడ్యూల్ ఏరియా ఆదివాసి యేతర దోపిడీకి గురవుతుంటే కొత్తగా మరి కొంతమందికి లైసెన్స్ లు ఇచ్చి, ఏజెన్సీని దోచుకునే అవకాశం కల్పించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బోయ వాల్మీకీలు అభివృద్ధి చెందిన కులాలని, వీరిని అమాయకులైన ఆదివాసీలలో కలపడం మేకల మందల్లోకి, పులులు, సింహాలను వదలడనమేనని తెలిపారు. ఆదివాసీలు స్వాతంత్ర్య పోరాటాలు చేస్తారని, స్వాతంత్ర్య భారతదేశంలో నిరంతరం పోరాటాలు చేస్తూ, అశాంతితో జీవిస్తూ నిత్యం దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కులాలను షెడ్యూల్ తెగలను కలపడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని ఆయనకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు పందు జగదీష్, కారం వెంకటేశ్వరరావు, పందు భాస్కరరావు, నారం శంకరరావు, కొమరం వెంకటేశ్వరరావు, మడక ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



గణపవరం ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే అప్పట్లో మహిళ విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తిని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు వాసుబాబు అన్నారు. మంగళవారం పులే 197 వ జయంతి సందర్భంగా గణపవరం మండలం పిప్పర గ్రామ సచివాలయం వద్ద మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, సమాజ శ్రేయస్సుకోసం, స్త్రీ విద్య అభివృద్ధి కోసం అహర్నిశలు తపించిన గొప్ప వ్యక్తి మహత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. జ్యోతిబా పూలే 200 వందల సంవత్సరాల క్రితమే బాలికల విద్య కోసం పాఠశాలలు ప్రారంభించడం వల్లనే నేడు విద్యలో బాలికలు ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర బేబీ, ఎంపీపీ దండు వెంకటరామరాజు, వైయస్సార్ మండల కన్వీనర్ దండు రాము, కాకర శ్యామ్ సుందర్, బుద్ధవరపు పుల్లయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడదవోలులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి

నిడదవోలు ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సంఘసంస్కర్త బలహీన వర్గాల హక్కులు మహిళల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిడదవోలు పట్టణంలో వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహం వద్ద పలువురు ఘనంగా నివాళులు అర్పించారు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జి శ్రీనివాస నాయుడు పూలే విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు టిడిపి ఆధ్వర్యంలో టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తిరుపతి సత్యనారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఇవ్వాల రాంబాబు పూలే విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రముఖులు స్వర్గీయ రొంగల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం వారి సతీమణి రొంగల సరోజినీ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 150 డిక్షనరీలను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ కే గోపి గద్దం రవీంద్రబాబు రవి మోహన్ దొంకా రమేష్ ప్రసన్న కృష్ణ నాని షాహి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణుల నీటి కష్టాలను తీరుస్తూ..



గుక్కెడు నీళ్ల కోసం.. మైళ్ల దూరం ప్రయాణించే పల్లెలెన్నో. తడారిన గొంతులు తడుపుకోవడానికి పడే తిప్పలెన్నో. ఈ బాధల్ని కళ్లారా చూసిన విభ.. గ్రామీణుల జల ఆర్తిని తీర్చాలనుకున్నారు. వాటర్ ఏటిఎంలతో దేశవ్యాప్తంగా వందల గ్రామాల దాహాన్ని తీరుస్తున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

ఆలోచనల్లో స్పష్టత. చేసే పనిమీద నమ్మకం ఉంటే చాలు. ఆకాశానికి నిచ్చెనలు వేయొచ్చు. సముద్రాల లోతూ కొలవచ్చు అంటారు. విభా త్రిపాఠి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హార్దోయ్ అనే చిన్నపల్లెలో పుట్టి పెరిగారు. ఐఐటి కాన్పూర్‌లో చదివారు. అక్కడే ప్రొఫెసర్‌గా కెరియర్ ప్రారంభించాడు. ఎంతో ఇష్టంగా చేరిన ఉద్యోగమే అయినా.. ఫ్లెక్సిబుల్ ఆర్గానిక్ సోలార్ సెల్స్ అనే అంశంపై కలిగిన ఇష్టం ఆవిడ గమ్యాన్ని మార్చేసింది. ఉద్యోగానికి రాజీనామా చేసి సౌర్య ఎనర్‌టెక్ స్థాపించారు. ఈ సంస్థ ద్వారా అప్పటికి కొత్త విషయమైన సౌరశక్తి వినియోగంపై వర్క్‌షాపులూ, శిక్షణ, సెమినార్‌లు నిర్వహించేవారు. ఈ క్రమంలో ఎక్కడికెళ్లినా.. నీళ్లకోసం మైళ్లదూరం నడిచే మహిళలు కనిపించేవారు. సాంకేతికత, సౌరశక్తితో.. వాళ్ల నీటి కష్టాలను తీర్చాలనుకున్నారు. ప్రపంచ జనాభాలో 18 శాతం మనదేశంలో ఉన్నారు. మంచినీటి వనరులేమో నాలుగు శాతం మాత్రమే మనకి అందుబాటులో ఉన్నాయని అర్థం చేసుకున్నాకే ముందడుగు వేశా అంటారు విభ.

**మురికి వాడల్లో...** అది 2011. యూఎన్‌డిపి దేశవ్యాప్తంగా సౌరశక్తి ఆధారిత నీటి శుద్ధి వ్యవస్థల్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఇందుకోసం దరఖాస్తు చేసుకున్న విభ ప్రతిపాదనలు ఆ సంస్థకు నచ్చి ఎంపిక చేయడమే కాదు. ప్రాజెక్ట్ కోసం నిధుల్నీ అందించింది. రెండేళ్లకు ఈ లక్ష్యం పూర్తయినా విభ మాత్రం సాంకేతికతతో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనుకున్నారు. రెన్యువబుల్ ఎనర్జీస్ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ భాగస్వామ్యంతో రూ.కోటి గ్రాంట్ అందుకున్నారు. ఆ మొత్తంతో ఐఒటీ, ఏఐ సాంకేతికతో ఆరు నెలల్లో వాటర్ ఎటిఎంలను తయారు చేసి 'స్వజల్' పేరిట గుడ్‌గావ్‌లోని ఐదు మురికివాడల్లో అమర్చారు. వాళ్లబ్బాయి అద్వైత్ కూడా విభకు తోడయ్యారు.

**రూపాయికే..** అల్ట్రా ఫిల్ట్రేషన్ రివర్స్ ఒస్మోసిస్ టెక్నాలజీతో శుద్ధి చేసిన నీటిని వాటర్ ఎటిఎంల ద్వారా పంపిణీ చేస్తారు.



గ్రామీణ ప్రాంతాల్లో లీటర్ 75 పైసలకు, పట్టణ ప్రాంతాల్లో రూపాయికి అందిస్తున్నారు. క్యూఆర్ కోడ్, స్మార్ట్ కార్డ్స్ సదుపాయాలు కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని సుమారు 500 గ్రామాల్లో ఈ వాటర్ ఎటిఎమ్‌లను ఏర్పాటు చేసింది సంస్థ. హైదరాబాద్, ముల్తాహెరా, గుడ్‌గావ్‌లోని రైల్వే స్టేషన్‌లతో పాటూ వివిధ పాఠశాలల్లో ఈ ఎటిఎంలున్నాయి. దీన్ని వ్యాపార మార్గంగానూ మలచుకున్నారు విభ. సింగపూర్ ప్రధాన కేంద్రంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ హోటళ్లు, ఆసుపత్రులు, ఎంఎన్‌సిలకు సేవలందిస్తున్నారు. గతేడాది సంస్థ పేరును 'బూన్'గా మార్చారు. స్వచ్ఛమైన నీళ్ల ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. ఏ సాంకేతిక ఫలమైనా.. సామాన్యులకు చేరువైనప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకమే నన్ను ముందుకు నడిపించింది అంటారు విభ. ❑

# ఈ కాలంలో అలసిపోకుండా..



మామూలుగానే ఈ కాలంలో త్వరగా అలసిపోతుంటాం. అందనంగా డైటింగ్ కూడా చేస్తోంటే నీరసం ఆవరిం చేయదూ? మరెలా గంటారా! ఈ చిట్కాలు పాటిం చేయండి. అలసి పోరు.. బరువుపై బెంగా ఉండదంటున్నారు నిపుణులు.

- మూడు పూటలా భోజనం తినే విధానాన్ని అనుసరించొద్దు. చాలా తక్కువ మొత్తంలో 5-6 సార్లు ఆహారం తీసుకునేలా ప్లాన్ చేసుకోండి. రక్తంలో చక్కెర స్థాయులు పడిపోవు. నీరసమూ దరిచేరదు.
- ప్రొటీన్ ఎక్కువగా అందే నట్స్, పాలు, పెరుగు, పనీర్ వంటివి స్నాక్స్‌లో భాగం చేసుకోండి. శక్తి తరిగిపోతుందన్న బెంగ ఉండదు. పైగా రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయివి. నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు.. ఏదో రూపంలో తగినంత నీరు శరీరానికి అందేలా చూసుకోవడమూ తప్పనిసరే! తగినన్ని నీరు తీసుకోకపోయినా కళ్లు తిరగడం, నీరసం వంటివి కనిపిస్తాయి.
- వేయించిన, నూనెతో చేసిన పదార్థాలకు దూరంగా ఉండండి. ఇవి అరగడానికి ఎక్కువ సమయం తీసుకొంటాయి. శరీరానికి బద్ధకపు భావన తెచ్చి పెడతాయి. తీపి తినాలనిపిస్తే బెల్లం తేనెతో చేసినవాటిని ఎంచుకుంటే మేలు.
- మిగతా కాలాలతో పోలిస్తే వేసవిలో ఎక్కువ పోషకాలూ అవసరమవుతాయి. తాజా కూరగాయలు, పండ్లు భర్తీ చేయగలవు. కాబట్టి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. ❑

# రక్తపోటుకు స్ట్రాబెర్రీ !

పుల్లపుల్లగా, కాస్త వగరుగా ఉండే ఎర్రటి స్ట్రాబెర్రీ పండ్లను ఇష్టపడని వారుండరు. కేవలం రంగు, రుచే కాదు ఆరోగ్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలనిస్తాయివి. కప్పు స్ట్రాబెర్రీ పండ్ల నుంచి 11 గ్రాముల పిండిపదార్థాలు, 3 గ్రా. ప్రొటీన్ అందుతాయి. కొవ్వులు చాలా తక్కువ వీటి నుంచి 49 కెలోరీలు లభి స్తాయి.




ఇందులోని విటమిన్-సి ఇమ్యూనిటీని పెంచడమే కాకుండా యాంటి ఆక్సిడెంట్‌లా పనిచేసి వృద్ధాప్య ఛాయలను రాకుండా చూస్తుంది. అలాగే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి వీటిని తరచూ తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే, జలుబు, ఫ్లూ లాంటి సమస్యలు కూడా తగ్గు ముఖం పడతాయి. గుండెకు మేలు చేస్తాయి. కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి. వీటిలోని విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. స్ట్రాబెర్రీలను సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. వీటిలోని పీచు జీర్ణక్రియ చక్కగా సాగేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉండదు. పిల్లలు, పెద్దలు, గర్భిణులు అందరూ తినొచ్చు. నేరుగా తింటే ప్రయోజనాలన్నీ అందుతాయి. ఎర్రగా నిగనిగలాడే ఈ పండ్లు తింటే చర్మం కాంతిమతంగా మారుతుంది. ఈ పండులోని ఫ్లేవనాయిడ్స్ మెదడులో వాపులను తగ్గిస్తాయి. అలాగే వయసు రీత్యా వచ్చే మతిమరుపును తొందరగా రానీయవు. దీంట్లోని ఫోలేట్, విటమిన్-సి ఫ్లేవనాయిడ్ కేన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. ఇన్ని ప్రయోజనాలున్న దీన్ని తింటే సరి. ❑

# పరీక్షలవేళ అమ్మలకు అగ్నిపరీక్ష

**ఏడాదంతా చదవడం ఒక ఎత్తయితే. పరీక్ష రాయడం ఇంకో ఎత్తు. భయంతో చదివింది మర్చిపోవడం, సమర్థంగా రాయలేకపోవడం కద్దు. ఈ సమయం పిల్లలకే కాదు అమ్మలకీ గుబులు పెట్టించేదే! అన్నింటినీ అందరినీ దూరం పెట్టేసి ధ్యాసంతా చదివించడం మీదే. ఈ నేపథ్యంలో మానసిక నిపుణులు ఏమంటున్నారంటే..**

ఇవాళ్టి రోజున బాగా చదివితేనే స్థిరమైన జీవితం అనుకుంటున్నారంతా. దీంతో చదువూ వ్యాపార ధోరణిలోకి మారింది. ఆ పోటీలో నెగ్గుకురావాలనే ఆశతో తల్లిదండ్రులు. 'నీ కోసం మేమింత కష్టపడుతున్నాం, నువ్వు దానికి తగ్గట్టు చదివి బాగా స్థిరపడాలి అంటారు. తండ్రుల కంటే తల్లులు సున్నితం కనుక బాగా చదవ మని ఒత్తిడి చేస్తారు. ప్రోత్సహించడం మంచిదే. కానీ తమ పిల్లల సామర్థ్యం గురించి ఆలోచించడం లేదు. ఎక్కువసేపు చదివితే ఎక్కువ మార్కులొస్తాయని, బొత్తిగా సేదతీర నివ్వడంలేదు. బాగా చదవమని పోరు పెడతారు. అనుక్షణం సలహాలిస్తూ, భయపెడతారు.

చదువుకున్న అమ్మలూ ఇందుకు మినహాయింపు కాదు. పోటీ తట్టుకోవాలంటే చాలా శ్రమించాలనుకుంటారు. స్కూల్లో, ట్యూషన్లో ఎటూ చదివిస్తారు. ఇంట్లోనూ క్షణం వృథా చేయొద్దంటే అది మామూలు ఒత్తిడి కాదు. మీ పిల్లలకూ మంచి మార్కులే రావచ్చు. కానీ ముందుగానే అంచనా లొద్దు. వాళ్లకు చదువు ప్రాధాన్యత గురించి చెప్పి ఇక వదిలేయండి. వాళ్ల బాధ్యతగానే ఉంటారు. మార్కులు, ర్యాంకులు అంటూ ప్రమాణాలూ ఉద్వేగాలూ సరికాదు. వీటి వల్ల అమ్మలకూ, పిల్లలకూ కూడా ఆందోళనే. నిజానికి వాళ్లకీ బోలెడు సందేహాలు, అనుమానాలుంటాయి. అంచనాలు భయపెడుతుంటాయి. అమ్మానాన్నల ఆశలు, టీచర్లకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వీటన్నింటి మధ్య తమను నిరంతరం అమ్మ గమనిస్తూ సలహాలిస్తోంటే ఆందోళన చెందుతారు. అసలే చదవగలమా అనే



సందేహం.. అన్నింటా స్నేహితులు మెరుగ్గా ఉంటే ఆందోళన.. చదివిన ప్రశ్నలు పరీక్షల్లో వస్తాయా, భవిష్యత్తు ఏమవు తుందన్న కంగారు. పరీక్ష సరిగ్గా రాయకపోతే అంతా అవమానిస్తారన్న భయం. ఇన్ని దిగుళ్లతో పుస్తకాల ముందు కూర్చున్నా చదవలేరు. రోజులలా గడిచి పరీక్షలు వచ్చేసరికి కంగారు మరీ ఎక్కువౌతుంది. ఆ టెన్షన్‌తో చదివినవీ గుర్తురావు. ఫెయిలైపోతానని బెంబేలుపడతారు.

**పరిష్కారం ఏమిటంటే...** పిల్లల్ని మంచి విద్యాసంస్థలో చేర్పించాం. ఏడాదంతా చదివారు. నెలవారీ పరీక్షలన్నిటిలో ఉత్తీర్ణులయ్యారు. ముందే అనేక ఆందోళనలతో సతమతమౌతున్న పిల్లల్ని మనం ఇంకా ఒత్తిడిపెట్టకూడదు. ఇంత పోటీ ఉన్నందున మన పిల్లలకు ర్యాంకు వచ్చినా, రాకపోయినా అర్థంచేసుకుని అంగీకరించాలి. జీవితంలో స్థిరపడటమే ముఖ్యం కానీ ఈ లక్ష్యాలు కాదు అనుకోవాలి. వాళ్ల ఒత్తిడి తగ్గించాలేగానీ పెంచకూడదు. అందుకోసం ఆశావహంగా ఉండాలి. నువ్వు కష్టపడి చదివావు కదా! చక్కగానే రాస్తావు. ఫలితం గురించి ఆలోచించక నిశ్చింతగా ఉండు అంటూ అనునయించాలి. కొందరు పిల్లలు పరీక్షల కంగారులో అర్థంకాలేదు, మర్చిపోతున్నామంటారు. అలాంటప్పుడు విడమరిచి చెప్పండి. లేదా చెప్పించండి. విన్నది గుర్తుంచుకోమని, సుదీర్ఘమైనవి తేలిగ్గా రాయమని చెప్పి నిబ్బరం కలిగించండి. అంతేకానీ మాటిమాటికీ సలహాలివ్వొద్దు. వాళ్లంతట వాళ్లు చదువుకునేలా చేయండి. అడిగతేనే ఆసరా ఇవ్వండి. అవసరమైతేనే సాయం చేయండి. పక్కనే ఉండి డిపెండెన్సీ పెంచొద్దు. ఆందోళనకూ గురిచేయొద్దు. ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచండి. బిగ్గరగా మాట్లాడటం, టివి హోరూ వద్దు. ఇష్టమైనవారితో మాటలు, నచ్చిన వ్యాపకం.. అలా మధ్యలో సేద తీరుతుంటే ఒత్తిడి ఉండదు. కొందరు ముందంతా ఒత్తిడి చేసి చివర్లో పరీక్ష తప్పినా ఫర్లేదనేస్తారు. ఇలాంటి ధోరణి కూడదు. కంట్రోల్, కరక్షన్, కంపేరింగ్, కమిట్‌మెంట్-ఈ నాలుగూ వద్దు. పిల్లలను విచ్ఛిన్నమయ్యే స్థితికి తీసుకెళ్లక స్థిమితంగా ఉంచండి. సత్ఫలితాలు తప్పకుండా వస్తాయి. ❑

# మీల్‌మేకర్ చికెన్ బాల్స్



**కావలసినవి :** మీల్‌మేకర్-1 కప్పు (నానబెట్టి, కడిగి తురుములా చేసుకోవాలి), బోన్‌లెస్ చికెన్-పావు కప్పు (మసాలా, ఉప్పు జోడించి కుకర్‌లో మెత్తగా ఉడికించుకోవాలి), ఉల్లిపాయ ముక్కలు-1 టేబుల్ స్పూన్ (చిన్నగా తరిగినవి). కొత్తిమీర తురుము - కొద్దిగా, శనగపిండి- ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, బియ్య పిండి, మొక్క జొన్నపిండి, గరం మసాలా, కారం-1 టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు తగినంత . ఉల్లికాడ ముక్కలు-కొన్ని, జీలకర్ర- 1 టీ స్పూన్, పిచ్చిమిర్చి-2, అల్లంముక్క-చిన్నది, పాలు - 2 టేబుల్ స్పూన్లు, నీళ్లు-తగినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా మీల్ మేకర్ తురుము, ఉడికిన చికెన్, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము, ఉల్లికాడ ముక్కలు, అల్లం ముక్క అన్నీ మిక్సీలో వేసి కచ్చాబిచ్చా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ఒక బౌల్లోకి తీసుకోవాలి. ఇందులో ఉల్లిపాయ ముక్కలు, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్నపిండి, గరం మసాలా, కారం, తగినంత ఉప్పు, జీలకర్ర వేసుకుని బాగా కలుగుకోవాలి. అందులో పాలు.. అవసరం అయితే నీళ్లు పోసుకుని ముద్దలా చేసుకోవాలి. అనంతరం చిన్న చిన్న బాల్స్‌లా తయారుచేసుకుని.. నూనెలో దోరగా వేయించుకోవాలి. వేడి వేడిగా ఉన్నప్పుడే కొత్తిమీర తురుముతో గార్నిష్ చేసుకుని.. టిఒమాటో సాస్‌లో ముంచుకుని తింటే భలే రుచిగా ఉంటాయి. ❑

# ల్యాప్‌టాప్‌కు రక్షణ కేసులు !

ఫోను కిందపడినా పగిలిపోకుండా ఉండేందుకు తెరమీద స్క్రీన్‌గార్డ్‌తోపాటు వెనకాల పౌచో, ఫోన్ కేసో పెట్టుకుంటాం. ఫోన్ మొత్తాన్ని కిప్పి ఉంచే ఆ కేస్ మామూలుగా ఉండటం ఎందుకని.. అందులోనే మనకు నచ్చిన ప్రింట్ల ఫొటోలవీ వాడేస్తుంటాం. అయితే ఫోన్లకే కాదు, ల్యాప్‌టాప్‌లకూ ఇలాంటి కేసులు



దొరుకుతున్నాయి. పూలూ, గీతలూ, ఆకులూ, మార్బుల్‌లాంటి ప్రింట్లతో చాలా రకాల్లోనే అందుబాటులో ఉన్నాయివి. ఇదివరకు అందంగా కనిపించడానికి వచ్చిన ల్యాప్‌టాప్ స్టిక్కర్లకు భిన్నంగా కనిపిస్తాయి. ఫోన్ కేసుల్లాగే వీటినీ ల్యాపీలకి తగిలించుకున్నామంటే చూడ్డానికీ వెరైటీగా ఉండటంతో పాటూ వాటికి రక్షణగానూ ఉంటాయి. ఏమంటారు. ❑

# కొత్తరకం ఫ్యాషన్స్

**పండుగకైనా, వెళ్లబోయే పార్టీకైనా ప్రత్యేకంగా రెడీ అవ్వాలా.. అయితే మార్కెట్లోకి వచ్చిన ఈ కొత్తరకం ఫ్యాషన్లపైన ఆ లుక్కేయండి. లెహంగా.. కోట్‌తో వచ్చింది బ్లౌజు. . లాంగ్ స్లీవ్స్ ఎంబ్రాయిడరీతో మెరిసిపోతోంది, డ్రెస్సు.. చీరగా మారింది.**



**కోట్ లెహంగా బాగుందా!....** ఏ ఫ్యాషన్ అయినా సరే, కాలానికి తగ్గట్టు మారితేనే కదా.. అది మార్కెట్లో నిలబడుతుంది. ప్రతి ఒక్కరికీ చేరువవుతుంది. అది తెలిసిన డిజైనర్లు కూడ ఆఎప్పటికప్పుడు ఎన్నెన్నె ట్రెండ్స్ తీసుకొస్తుంటారు. ఆ ఆలోచనల్లో భాగంగానే సంప్రదాయ దుస్తుల్లో అమ్మాయిల్ని ఎంతగానో మెప్పించిన లంగాఓణీకి.. కాస్త నయా లుక్కు తెప్పిస్తూ ఇదివరకు క్రాప్ టాప్‌ను తెచ్చారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేస్తూ దాన్నే కోట్ లెహంగాలా రూపొందించేశారు. బ్లౌజూ, లెహంగా ఉంటూనే వాటి మీద.. పై నుంచి కింద వరకూ పొడవైన కోట్ కూడా వస్తుంది. క్రేప్, జార్జెట్, నెట్ టస్సర్. ఇలా అన్ని రకాల రెడీమేడ్‌గానూ కొనుక్కోవచ్చు. లేదంటే ఎవరికివారు మెచ్చిన రంగుల కాంబినేషన్లతో సొంతంగానూ డిజైన్ చేయించుకోవచ్చు.

ట్రెడిషనల్‌గా కనిపిస్తూనే అటు ఈ తరం ఫ్యాషన్లు ఫాలో అయి పోవాలను కునేవారి మనసును కచ్చితంగా దోచయేస్తాయివి.

**డ్రెస్సు.. చీరగా మారితే...** ఆ చీర ముస్తాబు అంత సులువేం కాదుగా, దానికి నేర్పుతో పాటు కాస్త సమయమూ కావాల్సిందే. మరైతే దీనికి పరిష్కారమే లేదా అని అడిగితే.. కచ్చితంగా ఉంది అంటూ బదులిస్తున్నారు నేటి ఫ్యాషన్ డిజైనర్లు. చిటికెలో చీరకట్టు తెచ్చే రెడీమేడ్ చీరలే కాదు, ఇప్పుడు డ్రెస్సులాంటి ఈరలూ మీకోసం.. అంటూ కొత్త డిజైన్లు తీసుకొచ్చారు. ఇన్‌స్టా శారీ పేరుతో వచ్చిన ఈ శారీడ్రెస్సు.. లాంగ్ ఫ్రాక్‌లానే ఉంటుంది. కానీ దానికి అదనంగా పైటకొంగూ, కుచ్చిళ్లూ కుట్టేసి ఉంటాయి. ఆ రెండింటినీ అందంగా కలిపి ఉంచుతూ బెల్టూ వస్తుంది. లాంగ్‌ఫ్రాక్‌లోనే చీర అందాల్ని కలుపుతూ తయారు చేసిన ఈ ఫ్యూజన్ డ్రెస్సు ఇప్పుడు మార్కెట్లో హల్‌చల్ చేస్తోంది.



**ఎంబ్రాయిడరీ చేతులదే హవా !** బ్లౌజుల్లో ఎన్ని రకాల డిజైన్లు వచ్చినా ఆడవాళ్లకు అస్సలు సంతృప్తి ఉండదు. వేడుకకో చీర కొన్నట్లే.. దానికి మ్యాచింగ్‌గా వేసుకునే జాకెట్టూ కొత్తగానే ఉండాలను కుంటారు. అందుకే బ్లౌజు మీద చేసే ఎంబ్రాయిడరీ వర్కు దగ్గర్నుంచి దానికి కుట్టే స్లీవ్స్ వరకూ మార్పులు చేసుకుంటుం టారు. ఒకప్పుడు కుందన్లూ, అద్దాలూ జాకెట్లపైన చేరితే.. ఆ తర్వాత కాసుల బిళ్లలూ, నగల నగిషీలూ మెరిసిపోయాయి. వీటితోపాటే బుగ్గల చేతులూ, రఫుల్ స్లీవ్సూ లాంటివెన్నో హడావుడి చేశాయి. కొత్తగా ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన లాంగ్ స్లీవ్స్ ఆకట్టుకుంటున్నాయి.






చేయి పొడవునా ఎంబ్రాయిడరీ ఉండి మధ్యలో మాత్రం సింపుల్ వర్కుతో వస్తున్న ఈ జాకెట్లు.. ప్రతి ఒక్కరినీ మెప్పిస్తున్నాయి. పట్టు చీరలతో పాటు నెట్, జార్జెట్‌లాంటి ఫ్యాన్సీ శారీలపైకీ ఇవి చక్కగా నప్పుతున్నాయి. సాదా చీర మీదకు ఇష్టమైన ఎంబ్రాయిడరీ చేయించుకున్న ఈ పొడవైన హ్యాండ్స్ బ్లౌజు వేశారంటే.. హుందాతనం వచ్చి తీరుతుందంతే ! ❑

ఇటు

## ఆధ్యాత్మికం

# ప్రతిశాపం

నారద మహర్షి తన మేనల్లుడు పర్వతుడితో కలిసి భూలోకంలో పర్యటించాలనుకున్నాడు. అరమరికలు లేకుండా మనోభావాలు పంచుకోవాలని, ఎవరు మాట తప్పినా శిక్ష అనుభవించాలని.. ఒప్పందం చేసుకున్నారు. మహారాజు సృంజయ నరపతి వారికి రాజ భవనంలో ఆతిథ్యం ఇచ్చాడు. పైగా సపర్యలు చేసేందుకు ఏకంగా తన కుమార్తె సుకుమారిని నియమించాడు. ఆమె సౌందర్యం నారదుణ్ణి కలకలపరిచినా బయటకు వ్యక్తం చేయలేదు. విషయం గ్రహించిన పర్వతుడు నారదుడు సుకుమారిని చేసుకోవడం తనకూ ఇష్టమేనని, కానీ తనకు చెప్పని కారణంగా పెళ్లయిన మరు క్షణం అతడి ముఖం కోతిలా మారుతుందని శపించాడు. పర్వతుడికి స్వర్గప్రవేశం ఉండదని ప్రతిశాపం ఇచ్చాడు నారదుడు. పర్వతుడు తపస్సు చేసి అందరికీ పూజనీయుడయ్యాడు. నారదుడు సృంజయుణ్ణి అర్థించి సుకుమారిని పెళ్లి చేసుకున్నాడు. ఆ వెంటనే వానర ముఖం వచ్చేసింది. అయినా సుకుమారి నారద మహర్షిని ఈసడించలేదు. ఒకసారి నారదుడు అరణ్యానికి వెళ్లగా తనకు శాప విమోచనం కలిగించమన్నాడు పర్వతుడు. అలా ఇద్దరూ తమ శాపాలను ఉపసంహరించుకుని నగరానికి వచ్చారు.



కథ సుఖాంత మైంది. ముఖ్యంగా సుకుమారి ఓర్పు గొప్పదంటూ అంతా ప్రశంసించారు. ❑




# వన్డే ప్రపంచకప్‌కోసం 5 స్టేడియాలు ఆధునీకరణ

## బిసిసిఐ రూ.500 కోట్లు కేటాయింపు

## హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంకోసం 117.17 కోట్లు

**హైదరాబాద్:** భారత్‌వేదికగా ఈ ఏడాదిచివరిలో వన్డే ప్రప్రపంచకప్ జరుగుతోంది. ఈ టోర్నీ ముంగిట భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశంలోని ఒక ఐదు క్రికెట్‌స్టేడియాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందుకోసం బిసిసిఐ 500 కోట్లు కేటాయించింది. ఈ ఐదు స్టేడియాల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం కూడా ఉంది. బెంగళూరు, ధర్మశాల, గౌహతి, హైదరాబాద్, కోల్‌కత్తా, లక్నో, ఇండోర్, రాజ్‌కోడ్, చెన్నై, ఢిల్లీ,ముంబయి అహ్మదాబాద్‌లు ఆతిథ్యం ఇస్తున్నాయి.

ఇటీవలికాలంలోస్టేడియంలోని కనీసవసతులపై ఫ్యాన్స్ నుంచి ఫిర్యాదులు పెరిగిపోయాయి. భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన టెస్ట్‌మ్యాచ్‌లోకనీస వసతులు లేవని ఫ్యాన్స్ ఫిర్యాదుచేసారు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలోపారిశుధ్యం కరువయిందన్నారు. అరుణ్‌జైట్లీ స్టేడియంకోసం రూ.100 కోట్లు, ఉప్పల్‌స్టేడియంకోసం 117.17 కోట్లు, కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌కోసం 127.47 కోట్లు, మొహాలిలోని పిసిఎ స్టేడియంకోసం 79.46 కోట్లు, ముంబయి వాంఖడే కోసం 78.82 కోట్లు బిసిసిఐ కేటాయించింది.

ఈనెల 28తో ఐపిఎల్ మ్యాచ్‌లుముగుస్తాయి. ఆ తర్వాత స్టేడియాల్లో రినోవేషన్‌పనులు ఊపందుకుంటాయి. వన్డే ప్రనపంచకప్ టోర్నీ 46 రోజులు జరగనుండగా మొత్తం 48 మ్యాచ్‌లునిర్వహిస్తారు. భారత గడ్డపై చివరిగా 2011లో మాత్రమే వన్డే ప్రపంచకప్ జరిగింది. ఆ టోర్నీలో మహేంద్రసింగ్‌దోనీ కెప్టెన్సీలో భారత్‌జట్టు విజేతగా నిలిచింది.

# డుప్లెసిస్‌కు రూ.12 లక్షల జరిమానా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధించారు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో చిన్నస్వామి స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో పేలవ బౌలింగ్‌కారణంగా బెంగళూరు టీమ్ ఒక వికెట్ తేడాతో ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ 212 పరుగులుచేసినా చివరి బంతికి లక్నోటీమ్ లక్ష్యం ఛేదించింది. సొంతగడ్డపై మ్యాచ్‌కావడం 212 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేని పరిస్థితి రావడంతో మ్యాచ్‌కెప్టెన్ డుప్లెసిస్ ఒత్తిడికిలోనయ్యాడు.

ఆర్సీబీ బౌలర్లు హర్షల్‌పటేల్, కర్ణ్‌శర్మ, పార్నెల్‌లు బౌలింగ్‌లో లక్నో హిట్టర్లు నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్ వరుససిక్సర్లు కొట్టడంతోపదేపదే ఫీల్డింగ్‌మార్పులతోపాటు బౌలర్లతోనూ చర్చలుజరుపుతూ కనిపించాడు. ఈ క్రమంలోమ్యాచ్ టైమ్ వృధా అయింది. దాంతో స్లో ఓవర్‌రేట్ తప్పిందంకింద డుప్లెసిస్‌కి రూ.12 లక్షలజరిమానా విధించారు. మ్యాచ్‌లోకేటాయించిన సమయంలోపు వేయాల్సిన ఓవర్లకంటే బెంగళూరు టీమ్ ఒక ఓవర్‌తక్కువగా వేసింది.

దాంతో లాస్ట్ ఓవర్‌కి వచ్చే సమయానికే ఆ అంశం గుర్తించిన ఫీల్డ్ అంపైర్లు ఆర్సీబీకి పనిష్మెంట్‌రూపంలో 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు ఫీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఉంచాలని ఆదేశించారు. ఆ పనిష్మెంట్‌తోపాటు మ్యాచ్‌రిఫరీసూచనమేరకు డుప్లెసిస్‌కి 12 లక్షల జరిమానా విధిస్తూ ఇదే తప్పిదాన్ని రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అవుతుందని రిఫరీలు హెచ్చరించారు.




# ఐపిఎల్‌లో అమిత్‌మిశ్రా కొత్త వివాదం

**ముంబయి:** ఐపిఎల్‌లో భారత వెటరన్ స్పిన్నర్ అమిత్‌మిశ్రా కొత్త వివాదాన్ని లేవదీశాడు. ఆర్సీబీజట్టుతోజరిగిన మ్యాచ్‌లో అమిత్‌మిశ్రాతో చాలా ఆలస్యంగా లక్నోజట్టు కెప్టెన్ కెఎల్‌రాహుల్ బౌలింగ్‌చేయించాడు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ, డుప్లెసిస్‌లు దూకుడుగా ఆడుతుండటంతో లెగ్‌స్పిన్నర్ అమిత్‌మిశ్రాని ప్రనయోగించే సాహసంచేయలేదు. కోహ్లీ, డుప్లెసిస్‌లు ఇద్దరూ కుడిచేతివాటం బ్యాటర్లుకాడంకూడా మరోకారణం. మ్యాచ్‌లో 12వ ఓవర్‌లో బౌలింగ్‌కి వచ్చిన అమిత్‌మిశ్రా మొదటి బంతిని విసరకముందే రూల్‌బ్రేక్‌చేసాడు. కొవిడ్‌ప్రభావం వల్ల బంతికి ఉమ్మిరాయడాన్ని అంతర్జాతీయ క్రికెట్‌మండలి నిషేధించింది. కానీ 40 ఏళ్ల మిశ్రా అది విస్మరించి ఆలవాటులోభాగంగా బంతికి ఉమ్మిరాసి మరీ ఫస్ట్‌బాల్‌వేసాడు. అయినా అంపైర్లు పసిగట్టలేకపోయారు. దాంతో నెటిజన్లు ఓరేంజ్‌లోమిశ్రా మ్యాచ్ అధికారులపై గుస్సా అయ్యారు. కేవలం రెండే ఓవర్లు బౌలింగ్‌చేసిన అమిత్‌మిశ్రా 18 పరుగులు ఇచ్చేసాడు. కోహ్లీని తాను వేసిన మొదటి ఓవర్‌మూడో బంతికే మిశ్రా ఔట్‌చేసాడు. కానీ తర్వాత ఓవర్‌లో గ్లెన్ మాక్స్‌వెల్‌కి బలైపోయాడు. దాంతో మాక్స్‌వెల్‌క్రీజులో ఉన్నంతసేపు మళ్లీ మిశ్రాచేతికి రాహుల్ బంతి ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో లాస్ట్ బాల్‌కి లక్నోటీమ్ ఒక్క వికెట్‌తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

# పాయింట్ల పట్టికలో లక్నోజెయింట్ టాప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 పాయింట్లపట్టికలో ఇపుడు లక్నోసూపర్‌జెయింట్స్ టాప్‌లోకి దూసుకెళ్లింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సోమవారం రాత్రిజరిగిన మ్యాచ్‌లో ఒక వికెట్‌తేడాతో గెలిచిన లకోన టీమ్ మూడో విజయంతో పట్టికలో ఒకటో నంబరుకు చేరింది. ఈ సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడినమొదటి జట్టుకూడా ఎల్ఎస్జీయే కావడం విశేషం. పట్టికలో రాజస్థాన్ రాయల్స్ నాలుగు పాయింట్లు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ నాలుగు, గుజరాత్ టైటాన్స్ నాలుగు టీమ్స్ టాప్ నాలుగుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఈనెల 20వ తేదీ ఐపిఎల్ సీజన్ లీగ్‌దశ మ్యాచ్‌ముగుస్తుండగా అప్పటికి పట్టికలో టాప్ నాలుగో నిలిచినజట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించనున్నాయి.పట్టికలో ఐదో స్థానంలో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు, ఆ తర్వాత పంజాబ్‌కింగ్స నాలుగు, ఆర్సీబీ బెంగళూరు రెండు,సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండు పాయింట్లతోఉన్నాయి. ఈ టీమ్స్ అన్నీ మూడేసి మ్యాచ్‌లు ఇప్పటికే ఆడాయి. పట్టికలో చివరి రెండుస్థానాల్లో ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్ ఉండగా ఈరరెండు టీమ్స్ ఇంకా గెలుపు బోణీ అందుకోలేదు. ఢిల్లలోనిఅరుణ్‌జైట్లీ స్టేడియంలో ఈజట్లమధ్య మ్యాచ్‌ఉంది. ఐపిఎల్‌లో ఐదుసార్లు ముంబయి విజేతగా నిలిస్తే ఢిల్లీకేపిటల్స్ కొన్ని సీజన్లనుంచి మంచి ప్రదర్శనతో వస్తోంది. కానీ ఈ రెండు టీమ్స్ ఈసీజన్‌లో పేలవంగా ప్రారంభం చేసాయి.



# రింకూ ది కింగ్.. పోర్న్‌స్టార్ ట్వీట్

**కోల్‌కత్తా:** ఐపిఎల్‌లో జరిగిన థ్రిల్లింగ్‌మ్యాచ్‌లో గుజరాత్, కోల్‌కత్తాజట్లమధ్య జరిగిన మ్యాచ్ అని చెప్పాలి. చివరి ఓవర్‌లో 28పరుగులు అవసరమైన దశలో కెకెఆర్ యంగ్‌స్టార్ రింకూసింగ్ ఆకాశమే హద్దుగాచెలరేగి ఐదు సిక్సర్లతో కోల్‌కత్తాకు విజయం తెచ్చాడు. అందరూరింకూను ఆకాశానికి ఎత్తేసారు. ఇదేజాబితాలో ఇపుడు ప్రపంచ సెలబ్రిటి మాజీ పోర్న్‌స్టార్ కెంద్రా లస్ట్‌కూడా చేరింది. ఇన్నింగ్స్ చూసిన ఆమెరింకూను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. రింకూ దికింగ్ అని పోస్టుపెట్టింది. దాంతోపాటు ముద్దుపెడుతున్నట్లు ఉన్న ఎమోజీని షేర్‌చేసింది. అలాగే కెకెఆర్‌లోగో బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న ఫోటోకు తన ఫోటోను కూడాచేర్చి ట్వీట్‌చేసింది. ఈఫోటో ఇపుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. కోల్‌కత్తా కేవలం కనిష్టధరకే వచ్చిన రింకూసింగ్ తన ఆటతో ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిలోపడ్డాడు. వరుసగా 5సిక్సర్లుచేసిన కింగ్‌గాసెలబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సారొచ్చారొచ్చారు!

## ఇద్దరు కెప్టెన్లు కలిసిన వేళ..!



**చెన్నై:** ఐపిఎల్ సీజన్‌లో మరో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌కు రెండుజట్లు సిద్ధం అవుతున్నాయి. ఈనేపథ్యంలోనే రెండు జట్ల కెప్టెన్లు కలిసి మరీ ఫోటోలకు ఫోజులిచ్చి అందరినీ సంతోషపెట్టారు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఈ రెండుజట్లు చేపాక్‌లో తలపడుతున్నాయి. ఇప్పటికే రాజస్థాన్ జట్టు చెన్నైకు చేరింది. ఈరెండుజట్లు మూడు మ్యాచ్‌లు ఆడాయి. రెండింటా చెరో విజయం సాధించాయి. నెట్‌రన్‌రేట్ ఆధారంగా పాయింట్లపట్టికలోరాజస్థాన్‌మూడు, చెన్నై ఐదోప్లేస్‌కు వెళ్లింది. చెన్నై తన తొలిమ్యాచ్‌లో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. తర్వాత లక్నో,ముంబయి జట్లపై విరుసవిజయాలుసాధించింది. ఢిల్లీని తొలిమ్యాచ్‌లో ఓడించిన రాజస్థాన్ తర్వాత మ్యాచ్ పంజాబ్‌చేతుల్లో ఓడింది. చివరిగా సన్‌రైజర్స్‌పై విజయం సాధించింది. మ్యాచ్‌సందర్భంగా సంజూ శాంసన్‌బృందం చెన్నై ఆటగాళ్లను కలిసింది. అలాగే కెప్టెన్‌ధోనీని సంజుశాంసన్‌కలిసాడు. ఇద్దరూ కలిసిన ఫోటోను ఇన్‌స్టాగ్రామంలో సంజు షేర్‌చేసాడు. సారొచ్చారు అని క్యాప్షన్ తగిలించాడు. ఈ ఫోటో ఇపుడునెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారత్‌లో ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్లలో చాలామంది ధోనీని తమ ఐడల్‌గా చెప్పుకుంటారు. సంజూకూడా వారిలో ఒకడు. అందుకే ఇపుడు ఈ ఫోటోకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

# గ్లోబల్ ఇన్వెస్టర్లు గమనించాలి: ఆర్థిక మంత్రి

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** భారతదేశంలో ఏమి జరుగుతుందో చూడాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టుబడిదారులను కోరారు. దేశంలోకి ఒక్కసారి కూడా అడుగుపెట్టని వ్యక్తుల అభిప్రాయాలను పక్కన పెట్టాలని నిర్మలా సీతారామన్ గ్లోబల్ ఇన్వెస్టర్లకు సూచించారు. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్‌లో జరిగిన ఫైర్‌సైడ్ చాట్‌లో ఆమె భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల మాదిరిగా భారాన్ని మోస్తోందని అన్నారు. కరోనా తర్వాత ఎకానమీ తిరిగి గాడినపడడానికి భారత ప్రజలు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారని ఆర్థిక మంత్రి వెల్లడించారు. దేశీయ డిమాండ్‌తో పాటు విదేశాలకు ఎగుమతి కోసం వస్తువులను ఉత్పత్తి చేసే కంపెనీలకు పిఎల్ఐ స్కీమ్ కింద ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు నిర్మలమ్మ స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యసంస్థ రింత ప్రగతిశీలంగా ఉండాలని, అన్ని దేశాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, సభ్యులందరికీ న్యాయంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు నిర్మలా అన్నారు. భారత్ ప్రపంచీకరణ ప్రయోజనాలను తిప్పికొట్టాలని కోరుకోవడం లేదన్న నిర్మలమ్మ గ్లోబలైజేషన్ మరింత పారదర్శకంగా మార్చాలని అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో ముస్లిం జనాభా గురించి అడిగిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారు. 2014లో డాలర్‌పరంగా 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన విషయాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. దేశీయ సవాళ్ల మధ్య స్థిరమైన వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిర్మాణాత్మక సంస్కరణల విధానం భారతదేశం పెట్టుబడులకు ప్రపంచవ్యాప్తంగా ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని ఆమె తెలిపారు. భారత్ తన ఆర్థిక వ్యవస్థను ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక ప్రవాహాలతో ఏకీకృతం చేసిందని, అదే సమయంలో భారతీయ కుటుంబాలకు ఉన్నత, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తోందని అన్నారు.



# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, ఏప్రిల్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఏడో రోజూ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. మరో వైపు దిగ్గజ షేర్లు రాణించడం, ప్రభుత్వ బ్యాంకుల లాభాలు పెరుగుతాయనే అంచనాలు, గత యేడాది నాలుగో త్రైమాసిక ఫలితాలపై సానుకూల సంకేతాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 311.21 పాయింట్లు పుంజుకొని 60,157.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 98.25 పాయింట్లు పెరిగి 17,722.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి రూ.81.12 వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. భారత్‌లో ఎలక్ట్రోలైట్ సొల్యూషన్స్‌ను అందించేందుకు జపాన్‌కు చెందిన ఎంయూ ఐయానిక్‌తో నియోజెన్ కెమికల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నియోజెన్ షేరు మంగళవారం 13.54శాతం పెరిగి 1,605.25 రూపాయల వద్ద నిలిచింది. అదేవిధంగా వరుణ్ బెవరేజెస్ షేర్లు బుధవారంతో ఎక్స్ డివిడెండ్‌గా మారనున్న నేపథ్యంలో ఈ షేరు 1.27శాతం పెరిగి రూ.1,431.50 వద్ద నిలిచింది.




# భారత్ ఇంధన మార్కెట్‌పై క్రూడ్ ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఒపెక్ దేశాలు తమ చమురు ఉత్పత్తిని తగ్గించాలని అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కొత్త సంక్షోభానికి దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మొండిగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణానికి ఇది ఆజ్యంపోస్తుందని వారంటున్నారు. ఇదివరకే రోజుకు 1.16 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్, రష్యాతో సహా దాని మిత్రదేశాలు నిర్ణయించడంతో బ్యారెల్ చమురు ధర 85 డాలర్లకు చేరుకుంది. ఇది అక్టోబర్ 2022లో ప్రకటించిన రోజుకు రెండు మిలియన్ బ్యారెల్స్ ఉత్పత్తి కోతకు అదనం. ప్రస్తుతం భారత్ తన ఇంధన అవసరాలకోసం 85శాతం ముడి చమురును దిగుమతి చేసుకోవడంపైనే ఆధారపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద వినియోగదారు, చమురు దిగుమతిదారుగా భారత్ కొనసాగుతోంది. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచడంతో పాటు రూపాయి విలువను తగ్గిస్తుంది. పైగా కరెంట్ ఖాతాలోటును పెంచుతుంది. క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కుకు చేరిన నెలల్లో సెన్సెక్స్ రాబడులు బలహీనంగా నమోదయ్యాయని గత గణాంకాలు చెబుతున్నాయి. ధరల పెరుగుదల ఈక్విటీ మార్కెట్లను, వృద్ధి దృక్పథాన్ని దెబ్బతీస్తుందని అవి రుజువు చేస్తున్నాయి. జనవరి 2000 సంవత్సరం నుంచి క్రూడా యిల్ ధరలు 100 డాలర్ల కంటే ఎక్కువ స్థాయిలో కొనసాగినపుడు 60 నెలల్లో 35 నెలలు సెన్సెక్స ప్రతికూల రాబడులను అందించింది. ప్రస్తుత వాతావరణాన్ని చూస్తుంటే యేడాది చివరి నాటికి మళ్లీ క్రూడాయిల్ ధర బ్యారెల్ 100 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ సరఫరా తగ్గితే చమురు ధర 20-25 డాలర్ల మేర ప్రభావితం అవుతుందని వారు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ప్రస్తుతం నెమ్మదించిన తరుణంలో ఉత్పత్తి కోతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరింత హానికరమని హెచ్చరిస్తున్నారు.




# అదానీ గ్రూప్ మరో ఘనత

**ముంబై, ఏప్రిల్ 11:** గౌతమ్ అదానీ, అదానీ గ్రూప్‌కు గుడ్‌న్యూస్ వచ్చింది. అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్ దేశంలోని 70 విద్యుత్ కంపెనీలను వెనక్కి నెట్టి విద్యుత్ పంపిణీలో నంబర్-1 కంపెనీగా అవతరించింది. కంపెనీ మెరుగైన పాలన, ఆర్థిక స్థిరత్వం కోసం అదానీ ఎలక్ట్రిసిటీ ఈ గౌరవాన్ని అందుకుంది. సమాచారం ప్రకారం దేశంలోని పవర్ డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీకి సంబంధించిన పవర్ మినిస్ట్రీ 'వార్షిక ఇంటిగ్రేటెడ్ రేటింగ్, ర్యాంకింగ్ 11వ ఎడిషన్‌లో, అదానీ ఎలక్ట్రిసిటీ గ్రేడ్ ఎప్లస్‌తో మొదటి ర్యాంకును, 100కి 99.6 అత్యధిక ఇంటిగ్రేటెడ్ స్కోర్‌ను సాధించింది. అదానీ ఎలక్ట్రిసిటీ బిల్లింగ్ సామర్థ్యం, తక్కువ పంపిణీ నష్టం, సేకరణ సామర్థ్యం, కార్పొరేట్ గవర్నెన్స్‌ను కలిగి ఉన్న పని తీరు అత్యుత్తమంగా 13కి 12.8 స్కోర్ చేసింది. అన్ని ఇతర పారామితులలో కంపెనీ 12కి 11.9 సోర్‌చేసింది. అదే సమయంలో కంపెనీ ఆర్థిక స్థిరత్వం 75 పాయింట్లను పొందింది. డిజిటలైజ్డ్ బిల్ జనరేషన్, పేమెంట్ కస్టమర్‌లకు చెల్లింపులను సులభతరం చేయడానికి యుపిఐ, పేమెంట్ గేట్‌వేలతో భాగస్వామ్యం కలిగి ఉంది. అధునాతన మీటర్ రీడింగ్ టెక్నాలజీ అమలు కారణంగా బిల్లింగ్ లోపాలు తగ్గాయి. విశ్లేషణలు, నిర్వహణ సమాచార వ్యవస్థల ఉపయోగం విద్యుత్ వాడకాన్ని నిరోధించడంలో సహాయపడింది. దీనివల్ల గత రెండేళ్లలో పంపిణీ నష్టం 9.1శాతం నుంచి 6.7శాతానికి తగ్గింది.



# వాణిజ్యం

# అంబానీకి ఆపిల్ కండిషన్స్..

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత మార్కెట్లపై మొబైల్ దిగ్గజం ఆపిల్ ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా తన ఉత్పత్తుల తయారీని ముందుగా ఇండియాలో మార్చిన ఆపిల్, ఇప్పుడు సొంతంగా స్టోర్లను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావాలని చూస్తోంది. ఈ క్రమంలో ముంబైలో తన మొదటి రిటైల్ స్టోర్ ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో దీనిని ఆపిల్ ఏర్పాటు చేస్తోంది. దీని కోంస ఏకంగా 20,806 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ఐదేళ్ల పాటు ఇక్కడే స్టోర్ కొనసాగనుంది. దీనికి ముందు సేల్స్ పెంచుకునేందుకు కంపెనీ నేరుగా తన వెబ్‌సైట్ ద్వారా ఆర్డర్లను స్వీకరించడం ప్రారంభించింది. జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ప్రత్యేకమైన ప్రాంతంలో ఆపిల్ తన స్టోర్‌ను ఏర్పాటు చేస్తోంది. అయితే ఈ ప్రాంతంలో ఇతర పోటీ కంపెనీలైన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్, ఎల్‌జి, మైక్రోసాఫ్ట్, సోనీ వంటి 22 పోటీ బ్రాండ్‌లకు చెందిన ప్రకటనలు ప్రదర్శించకూడదని ఆంక్షలు పెట్టింది. దీనికోసం నెలకు ఏకంగా రూ.42 లక్షలను అద్దె రూపంలో ఆపిల్ అంబానీ సంస్థకు చెల్లించనుంది. ఈ లెక్కన యేడాదికి అద్దె రూపంలోనే రూ.5 కోట్లను ఆపిల్ చెల్లిస్తుందని వెల్లడైంది. అయితే ప్రతి 3 యేళ్లకు ఒకసారి అద్దె 15 శాతం మేర పెంపు ఉంటుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో రెండవ స్టోర్‌ను ఆపిల్ బెంగళూరులో ఏర్పాటు చేస్తోంది. దీని కోసం ఏకంగా 1.16 లక్షల చదరపు అడుగుల ప్రాంతాన్ని కమర్షియల్ బిల్డింగ్‌లో లీజుకు తీసుకుంది. 10 సంవత్సరాలకు కుదుర్చుకున్న ఈ లీజులో నెలకు అద్దె రూ.2.43కోట్లుగా ఉంది. కబ్బన్‌రోడ్‌లోని ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ నిర్మించిన వాణిజ్య భవనంలో ఆపిల్ తన స్టోరును ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.



# 10 నెలల గరిష్టానికి బిట్‌కాయిన్

**ముంబై, ఏప్రిల్ 11:** క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ మరోసారి భారీగా పెరిగింది. ఇటీవల కాలంలో చాలా రోజుల పాటు 20వేల డాలర్లలోపే ట్రేడయిన ఈ కాయిన్, గత కొన్నిరోజులుగా పుంజుకుంటోంది. తాజాగా ఒక్కరోజులోనే 6.3శాతం పెరిగి 30వేల మార్కును దాటింది. 2022 జూన్ తర్వాత ఈ మార్కును బిట్‌కాయిన్ దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం. బిట్‌కాయిన్ సహా మిగిలిన ఇతర క్రిప్టోల విలువలు సైతం పెరిగాయి. అమెరికాలో వరుసగా బ్యాంకులు దివాలా తీయడం, అధిక వడ్డీరేట్లకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ చరమగీతం పాడే అవకాశం ఉండడం వంటి అంశాలు బిట్‌కాయిన్‌లో పెట్టుబడులకు సానుకూలంగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో గడచిన వారం రోజులుగా బిట్‌కాయిన్‌కు వరుసగా కొనుగోళ్ల మద్దతు లభిస్తోంది. మంగళవారం మరో 6.3 శాతం మేర పెరిగింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 583.4 బిలియన్ డాలర్లకు చేరింది. మరో క్రిప్టో సంస్థ అయిన ఎథిరియం విలువ కూడా 3.7శాతం పెరిగి 1924.3 డాలర్లకు పెరిగింది. మార్కెట్ విలువ కూడా 231.8 బిలియన్ డాలర్లకు చేరింది. డాజీ కాయిన్ కూడా 2.4శాతం మేర వృద్ధి చెంది 0.1 డాలర్లకు, సొలానా ఐదు శాతం పెరిగి 21.3డాలర్ల కు, షిబా ఇను విలువ 2.4శాతం వృద్ధి చెందింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.